అనుబంధము

Registered No. 1118

విడివత్రిక అణా.

ఆంధ్రపత్రిక

బాహ్యసంచారి-
తమాషా ఖులాసా

బ్రిటనుకు
సర్ నప్రూ విజ్ఞప్తి

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 27-7-41 ఆదివారము MADRAS, SUNDAY JULY 27, 1941 ★ No. 117

పూనా కాన్ఫరెన్సు అధినివేశ స్వాతంత్ర్య ప్రదాన, కాలనియమముల గోరుట

వైస్రాయి కౌన్సిలు పునర్నిర్మాణ విమర్శ

డిఫెన్సు, ఫైనాన్సుశాఖలు భారతీయుల పరము జేయవలెను

పూనా కాన్ఫరెన్సు కోర్కెలు

ప్రధాన తీర్మానముపై డా॥ యం. ఆర్. జయకరు ప్రసంగము

సర్ సి. వై. చింతామణిగారి మరణమునకు సంతాపమును వెల్లడించుట

బొంబాయి, జులయి 27:—

ఈవారాళ వుదయం 10 గంటలకు సమ్రూపార్టీవారిసభ మళ్లీ జరిగింది. సర్ సి. వై. చింతామణిగారి మరణమునకు సంతాపమును వెల్లడిస్తూ వక తీర్మానమును అధ్యక్షుడు సమ్రూగారు వుపపాదించారు. ఆతీర్మానం ఆమోదించబడెను.

ప్రధానతీర్మానమును జయకరుగా రుపపాదించుట

"రాజప్రతినిధి కార్యసంఘములో పూర్తిగా పునర్నిర్మాణం జరగవలెను. బ్రిటను దేశముతోను అధినివేశములతోను యిండియాకు సమానప్రతిపత్తి కలిగేలాను యిండియాలో స్వపరిపాలనం యుద్ధం ముగిసినతరువాత యింతకాలంలోగా యేర్పరచబడును" అని నిర్ధారణగా వెంటనే దొరతనంవారు ప్రకటించవలెను- అనే ప్రధానతీర్మానమును సభలో ఎం. ఆర్. జయకరుగా రుపపాదించారు.

డా॥ యం. ఆర్. జయకరు

మొదటి తీర్మానము నుపపాదిస్తూ ఎం. ఆర్. జయకరుగా రీలాగు చెప్పారు.-

"బొంబాయిలో జరిగినసభలో రాజకీయ అవస్థంభనమును తొలగించడమునకు మీరు ప్రయత్నించినందుకు నేను మిమ్ముల నభినందిస్తున్నాను. వక్క యిటికనయినా మీరు వూడతీయగలగడం ఘనకార్యమే. తక్కిన యిటికలన్నీకూడా క్రమక్రమంగా యీలాగే వూడిపోతాయి. మీరీలాగే తరుచుగా సభలనుచేసి యీగోడతో యుద్ధంచేస్తూ వుంటే క్రమంగా యీగోడంతాకూడా నిరిగి పడిపోతుంది. స్వతంత్ర రాజకీయనాయకులు సభకు వచ్చినవారందరూ నేనలేని నేనానులే. ఇది వకడల్చినేనవంటింది అని వక పెద్ద ముస్లింపార్టీకిచేరిన వకగొప్ప ముస్లింనాయకుడన్నాడు. ఒకడు మొదట సైనికుడుగావుండి ప్రశస్తసనీయంగా యుద్ధంచేస్తేనేగాని నేనాని కాజాలడు. శత్రువేనకనబడగానే పారిపోయే సైనికులతోకూడిన సేనకు సేనానిగా వుండడం కంటే సైనికులులేని సేనానులుగా వుండడమే మంచిది. (నవ్వు) ఈసభవారు కొన్ని ప్రయత్నాలు చేశారు. అని కొంతవరకు సఫలమైనాయి. ముఖ్యమైనమరకు లింకా సెరవేరలేదు.

భారత ప్రభుత్వశాఖలన్నిటిని భారతీయ సభ్యులకే వశపరచవలెనని బొంబాయి తీర్మానంలో వుంది. దేశరక్షణ, హోం, ఆర్థికశాఖలనిప్పుడు భారతీయులకు వశపరచలేదు. వీటిని వశపరిస్తే భారతీయులలో అత్యధికమైనవుత్సాహం విధిగా కలుగుతుంది. భారతదేశరక్షణ విషయంలో ఇండియా దొరతనంవారు మిక్కిలి అధికమైన శ్రద్ధను చూపడంలేదు. ఇంగ్లాండులో ఈడెనుగారు నాలుగునెలలలో వేలకొద్దిమందిని స్థానికరక్షణ వలంటీరుదళంలో చేర్చగలిగారు.

"భారతీయుల సామర్థ్యం, దేశాభిమానం యిచి రెండును రెండుసరస్సులు. వీటినెవరూ వుపయోగించలేదు" అని అమెరికాగారన్నారు. దేశరక్షణశాఖను భారతీయసభ్యులకు వశపరిస్తేగాని భారతీయులు మనఃపూర్వకంగా పనిచెయ్యరు. భారతప్రజల మధ్యను పనిచేయగలవాడు దేశరక్షణశాఖ్యుడుగా వుండవలెను ఆంగ్లేయుడు లేదూ యీలాగు చెయ్యలేరు.

డాక్టరు యీడుపుగంటి రాఘవేంద్రరావుగారివంటి మేధావిని నిచలు డిఫెన్సుశాఖా సభ్యునిగా నియమించడం మిక్కిలి అనుచితం. ఇది వక అస్పష్టమైన పదం. వీరువలైన శత్రువిమాన నిరోధక దళాలవారిని పరిశీలించడం కేవలం హాస్యాస్పదం. ఇదివరకు భారత ప్రభుత్వసంఘంలో ముగ్గురు భారతీయులుండేవారు ఇప్పుడు ఆరుగురున్నారు. ఇదివరకు వక భారతీయుడు పరిశీలించే శాఖను యిప్పుడు ముగ్గురు పరిశీలిస్తారు. అంటే గాని ఆంగ్లేయుల పరిశీలన కింద వున్న శాఖల నిప్పుడు భారతీయులకు వశపరచలేదు. వీరికి జీతాల కింద 5 మొదలు 8 లక్షల రూపాయల దాకా వ్యయమవుతుంది. ఇందు నిమిత్తము రెండు కోట్ల రూపాయలను వసూలు చేయవలెను. అందుకు క్రొత్త బడ్జెట్లో కొత్త పన్నులను వేయడానికి అధికారములను కోరుతారు.

ఇప్పుడు నియమించబడిన భారతసభ్యులందరు సామర్థ్యంలో ఇండియాలోగాని యితరదేశాలలోగాని మనవెరికీ తీసిపోరు అని అమెరికాగారన్నారు. ఇది నిజమేఅయితే ముఖ్యమైనశాఖలను వీరికెందుకు వశపరచలేదు? బ్రిటను దొరతనంవారికి భారతీయుల మీద అవిశ్వాసం యిప్పుడుకూడా యేమీ తగ్గలేదు. తనకు విశ్వసనీయులైనవారిని రాజప్రతినిధి వదలలేదని కొందరన్నారు. సర్ జాఫరుల్లాగారిని సర్ వాజపేయిగారిని రాజప్రతినిధి యిప్పుడు వదలలేదా? త్వరలోనే సర్ రెజినాల్డుమాక్సువెలుగారినికూడా రాజప్రతినిధి వదలవలసివస్తుంది. రాజప్రతినిధి కార్యసంఘ సభ్యులు సూర్యుని అనుసరించే గ్రహాలలాగా కీలరంగావుండరు. తరుచుగా మారిపోతూనే వుంటారు.

విదేశాలలోని భారతీయుల శాఖను ఆనీగారికి వశపరచడం కేవలం అసంగతం. ఈశాఖలనువీరికి రాజప్రతినిధి యిచ్చాడు, వీరు తీసుకొన్నారు. పని జరిగిపోయింది గనక ఇప్పుడు చేసేదేమీలేదు.

"మన మందరం పెళ్లికూతురవాలికి ఆహ్వానించబడిన అతిథులం. ఈపెళ్లికొడుకుకు యీపెళ్లికూతురుకు యీమధ్య సరిగాలేదని మనమందరం అభిప్రాయ పడుతున్నాం గాని పెళ్లి పెద్దలతో ఆలాగు స్పష్టంగా చెప్పడానికి మన కధికారంలేదు.

"దొరికిన దానిని పుచ్చుకోండి కావలసినదానికోసం జగడంవేస్తూ ఉండండి" అని లోకమాన్య తిలకుగారున్నూ గోపాలకృష్ణ గోఖలేగారున్నూ మనకు బోధించారు. ఈపద్ధతిని నిరసించడం ఇప్పుడు రాజకీయపార్టీల వారికందరికీ వక పద్ధతిగా యేర్పడ్డది. కాంతిలకుగారు చెప్పినదే సరియైనపద్ధతి. కలిగిన అవకాశమును యెన్నడూ వదులుకోగూడదు. నేటికి భారతప్రభుత్వసంఘంలో అనధికారులైన భారతీయులకు మెజారిటీ యేర్పడ్డది. ఇదివర కీసంఘ నిరసంకుశంకు ముఖ్యస్థానంగా వుండేది. ఈ సంఘంలో సభ్యులుగా వున్న భారతీయులు పరుసుగా రాజప్రతినిధితో మాట్లాడవలసివుంటుంది గనక వీరు తమ పలుకుబడిని వుపయోగిస్తూ వుండవలెను.

భారతప్రభుత్వ సంఘంలో సభ్యులందరు భారతీయులుగానే వుండడానికి సంస్థానాధిపతులు అంగీకరించరు అని కొందరన్నారు. సమీపాద రాజకీయశాఖావాధికారమును వెలాయించగూడదని మాత్రమే సంస్థానాధిపతులు చెబుతున్నారు. బ్రిటనుదొరతనంవారు భారతీయులను విశ్వసించరని నిర్ధారణగా తెలిసిపోయింది. హిట్లరును జయించడానికి బ్రిటను దొరతనమువారు తెన్నిటినో వదులుకొన్నారు. ప్రభుత్వంలో భాగంయిస్తామని ఫ్రాన్సుదొరతనంవారికి బ్రిటను దొరతనమువారు వాగ్దానంచేశారు. అనేక సంవత్సరాలనుంచి బ్రిటషువారు యెవరిని పూర్తిగా నిరసిస్తున్నారో అటువంటి రష్యావారితో బ్రిటషువారిప్పుడు ఒడంబడిక చేసుకున్నారు. అలాగే భారతీయులను సంతృప్తిపరచడానికికూడా బ్రిటషు దొరతనపరవారు ఏమి పట్టుదలను వదులుకొంటారు. జర్మనీతో బ్రిటిషువారు యుద్ధం చేయబోయేటప్పుడు భారతీయులతో ఆలోచించకపోవడం మిక్కిలి గొప్ప పొరబాటు దొరతనంవారు భారతశాసనసభవారిని కోరినట్లయితే ఆసభలో కాంగ్రెసువారి అంగీకారంతోనే దొరతనంవారి కనుకూలంగా ఒక తీర్మానం చేయబడివుండునని కూడా నేను చెప్పగలను."

డా॥ యస్. రాధాకృష్ణన్

డా॥ యస్. రాధాకృష్ణనుగారు తీర్మానమును బలపరచుచు అందు వివరించబడిన వాంఛితములు ఆత్యల్పము లనియు వానిని సఫలముచేసినయెడల భారతదేశములో ఆత్యంతమితవాదము నుపరించుచు యేమాత్రము పెరుగుతిరగనివారు సంతృప్తిగాంచెదరనియు జెప్పిరి. కిందటిసారి బొంబాయిలో సమావేశము జరిగినతరువాత త్వరితముగ నెన్నో జరిగినవి. రష్యా యుద్ధమున దిగినది. రష్యాతో మిత్రత్వ మేర్పడుటతో ప్రజాస్వామ్యపక్షము నిజస్వరూపమును జాలెను. చర్చిలుగారు ఇండియాసందర్శించియు, వైస్రాయుపరించియు మాట్లాడుచు హిట్లరు గెల్చినయెడల యీరెండు దేశములును అగ్రపాతాళమునకు బోవునని చెప్పిరే భారతదేశము తన్నుదాను రక్షించుకొనుటకు సిద్ధముగా నున్నదాయని వారడిగిరి. 150 ఏండ్లనుండియు బ్రిటిషువారంకుశాధికారముతో నేటికి భారతదేశమునిరాధారముగా రక్షణలేని స్థితిలో నిరవచ్చినది. బ్రిటను అహింసలోను ప్రపంచనిరాయుధ సమస్యలోను నమ్మకము గట్టి మనలను నిరాయుధుల జేసెనని నమ్మవద్దు. అయినప్పటికిని మనదేశీయులు యీ యుద్ధములో బ్రిటిషువారితో గలసి పోరాడవలెనని కోరుచున్నారు. భారత జాతీయమహాసభ యేదో విధముగ యెక్కడికక్కడకే సంతృప్తి పడుమార్గ మిప్పుడులేదు యుద్ధమునకు పూర్వము పండిత నెహ్రూ యీ యుద్ధములో భారతదేశము సహాయము జేయునని ప్రకటించెను. గాంధిమహాత్ముడును అట్లే ప్రకటించుచు గ్రేటుబ్రిటను ఫ్రాంసు ఓడిపోయినయెడల మహావిపత్తు సంభవించునని నెను. ఈపట్నములో కాంగ్రెసు బైటినుంచి వచ్చేదాడి విషయములో అహింసను విడనాడుటకు గాంధిమహాత్ముని నాయకత్వమును వదలుకొనుటకు సిద్ధపడెను.

డా॥ రాధాకృష్ణనుగారింకను యిట్లు చెప్పిరి: —

కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతగావలెనని కోరితిని. అటువంటి జేమియు జరుగలేదు. భారతదేశమొక్కటే యింకను పరాధీనంగా నున్న పెద్దదేశము. భారతదేశమునకు ప్రత్యేక సంస్కృతి నాగరకత గలవు. భారతదేశము నిన్న మొన్న పుట్టినదికాదు. అదో యిదో యిచ్చెదమని మాటలుమాత్రము భారతదేశమునకు జెప్పుచుండిరి. ఇప్పుడు మాత్రము మీ పదాచ్ఛమును నమ్ముజాలము. ఏదో అవసరము వచ్చినపుడు ఉత్సాహముతో కొన్ని ప్రకటనలు జేయుచు మమ్ముల నానందపరచుచుండిరి. ఇప్పుడు యింతకాలములో స్వాతంత్ర్యము నిచ్చెద మని చెప్ప గోరుచున్నారు. భారతదేశ వాంఛితములను నెమ్మదిగా యేవో మంచిమాటలతో దాట వేయుచుండిరి.

కాలనిర్ణయముగా పలెవని కోరగా 'నిశ్చలముగా' అభివృద్ధి జరుగునని. ఇతరస్వపరిపాలన రాజ్యములతో సమానమగు హోదాను కోరగా స్వపరిపాలనమునందు 'యెక్కువభాగము' నిచ్చెద మనిరి.

సర్ రాధాకృష్ణన్‌గారు ముగించుచు నూత్నసభ్యులు యథాశక్తి పనిజేసి యితర శాఖలుగూడ భారతీయులకు మారినటుల జేయునటుల ఒత్తిడితేవలెనని కోరిరి. వారు సత్యాగ్రహఖైదీలువిడుదలకును, రాష్ట్రములలో ప్రజాస్వామ్యప్రభుత్వ స్థాపనకును ప్రయత్నింపవలెను

ఈదేశమునందు బ్రిటనుసైనికుల సెంతో సద్భావము గలదు. దేశమంతయు అహింసయే గావలెనని కోరుటలేదు. అధికసంఖ్యాకులు బలప్రయోగమునకు సంసిద్ధులుగ నున్నారు. అయితే దానిని సరియైనమార్గమున నుపయోగించవలెననియు, సద్భావము గలుగునటుల జేయవలెననియు గోరెదరు.

డా॥ సచ్చిదానందసిన్హాగారు తీర్మానమును బలపరచుచు వారు దాదాభాయి నౌరోజీగారి మాటలను జ్ఞాపక ముంచుకొని, వారికోర్కెలు సఫలమువరకును ఆందోళనము జేయుచుండవలెనని చెప్పిరి.

సర్ మీర్జా ఇస్మేలు

ఈతీర్మానమును సర్ మీర్జాఇస్మేలుగారు బలపరచుచు భారతదేశమునకు దగిన నూతన రాజ్యాంగవిధానమును సిద్ధముజేయుటకు ఒక ఉపసంఘమును సంపూర్ణప్రాతినిధ్యము గలదానిని నియమించవలెనని సూచించిరి.

సర్ మీర్జా యిస్మాయిలుగారి సూచన

భారత రాజ్యాంగ విధానమును సిద్ధపరుచుట కొక స్థాయిసంఘము నేర్పరుపగోరుట

పూనా, జులై 26:—

"భారత దేశానికి తగిన రాజ్యాంగ విధానమును సిద్ధపరుచుటకు ఇండియాలో అన్ని పక్షాల ప్రతినిధులతోను అన్ని వర్గాల ప్రతినిధులతోను కూడిన వక స్థాయిసంఘమును యేర్పరచవలెను. వీరు సిద్ధపరిచిన రాజ్యాంగవిధానములను బ్రిటిను దొరతనము వారికి పంపవలెను" అని మాజీ మైసూరుదివాను సర్ మీర్జాయిస్మాయులుగారు సర్ సమ్రూగారి కిన్నీ తక్కిన స్థాయిసంఘ సభ్యులకున్నూ తెలియజేశారు. వారిలో చాలా మంది యీ సూచనను ఆమోదించారు. రేపు సభలో సర్ మీర్జాగారిసూచనను గురించి మాట్లాడుదురని తెలిసింది.

"బ్రిటను దొరతనమువారిదివరకు చేసిన లోపాలను గురించి వారిని నిందించడంవల్ల లాభంలేదు. భారతీయులు యుద్ధములో పూర్తిగా సహాయం చెయ్యవలెనుగాని యుద్ధము లో జయం యేలాగున కలుగుతుందని భారతీయులు పూరుకొనగూడదు. దొరతనంవారు భారతీయులను విశ్వసించవలెను. భారతీయుల విషయంలో లేనిపోని అవనమ్మకాలను పెట్టుకోగూడదు - అని దొరతనంవారికి తెలియజేయవలెను. యుద్ధం ముగిసేలోగా ఇండియాలో అన్ని పార్టీలవారున్నూ, బ్రిటిషువారున్నూ కూడా అంగీకరించదగిన సమాధానమును కలిగించవలెను. ఇందుకు పైని తెలుపబడిన రీతిగా వక స్థాయిసంఘమును యేర్పరచవలెను. ఈ సంఘంవారికి ఇండియా దొరతనంవారు సర్వ విధములా సహాయం చెయ్యవలెను. ఈ సంఘమువారు దేశమందంతటా సంచారముచేసి చాలామంది నాయకుల అభిప్రాయముల నడిగి స్వయముగా తెలుసుకోవలెను. తరువాత దేశానికి తగిన రాజ్యాంగ విధానములను సిద్ధపరచవలెను. సెంట్రలు గవర్నమెంటు బలిష్ఠంగా వుండకపోతే దేశములో అయికమత్యం కలగదు. రాష్ట్రాలలో సంపూర్ణ స్వాతంత్ర్యము వుండవలెను. దేశరక్షణం, విదేశ విషయాలు, సుంకాలు యివి ముఖ్యములైనశాఖలు" అని సర్ మీర్జాగారు చెప్పారు. (అ. ప్రె.)

పెరు-ఈక్విడారు

క్విటో, జులై 27:—

పెరు-ఈక్విడారు సరిహద్దులలో యుద్ధచర్యలు శనివారం సాయంత్రం 6 గంటల నుండియు విరమింపబడెను.

నావికుడగు ప్రధాని



ప్రధాని చర్చిలు సైనికుడుగను, నావికుడుగను, వైమానికుడుగను శిక్షణ పొందియున్నాడు, నావికుని ఉడుపులలో నున్న ప్రధాని ఈ చిత్రమునం దున్నాడు.

స్మాలెంస్కు ఇంకా రష్యనువశమై యున్నది

స్మాలెంస్కు-దాటి జాస్మాకు పడమర జర్మను విజయప్రకటన

మాస్కోలోని పెద్ద శిశువైద్యశాలపై జర్మను బాంబులు

లడోగాసరస్సుకు ఈశాన్యంగా ఫిన్లండునేనలు సాల్మి చేరుట

రెండు జర్మను డివిజనులసేన స్మాలెంస్సువద్ద నాశనము చేయబడెను

లండను, జూలై 27:—

జర్మను ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—

స్మాలెంస్కు నగరము జాటి చాలా దూరంలో ఉన్న జాస్మాకు పడమరగా, మాస్కోనగరానికి 135 మైళ్లదూరంలో ఉన్న ప్రదేశమువద్ద క్రొత్తగా యుద్ధరంగానికి పంపబడిన కొన్నిరష్యనుసేనలు జర్మనులచే వెనుకకు తరిమివేయబడినవి.

స్మాలెంస్కు నగర మింకను రష్యనులవశమందే యున్నదని మాస్కోలోనిరూటరు విలేఖరి తెలియజేయుచున్నాడు.

ఫిన్లండు సేనలపురోగమనము:—

స్టాకుహోం, జూలై 27:—

రెండురోజులు తీవ్రపోరాటం జరిగిన పిమ్మట లడోగాసరస్సుకు యీశాన్యతీరమునకద్దమున్న సాల్మీఅనుపట్టణములోనికి ఫిన్లండునేనలు ప్రవేశించినవి.

స్మాలెంస్కువద్ద రెండు జర్మను డివిజనులకాల్బలము నాశనముచేయబడెను.

మాస్కోపై విమానదాడి: పిల్లల ఆస్పత్రిపై బాంబులు

మాస్కో, జూలై 27:—

రష్యను ప్రకటన:— శనివారం రాత్రి సుమారు 100 జర్మనువిమానాలు మాస్కోనగరంమీదకు దాడి వెడలుటకై వచ్చెను. క్రిందనుండి రష్యను విమానఘ్న ఫిరంగులు కాల్చబడెను. రష్యనువిమానాలు ఎదించి జర్మనువిమానాలను తరిమివేసెను. 5 లేక 7 విమానాలు మాత్రము మాస్కోమీదను రాగల్గెను. సైనికప్రదేశములమీదను ఫ్యాక్టరీ జున్నచోట్లలోను బాంబులుపడలేదు. కొన్ని యిండ్లమీదను ఒక పాఠశాలమీదను బాంబులుపడి అవి తునలబడెను. మంటలను ఆర్పే ఇంజనులు వచ్చి మంటలను ఆర్పివేసెను. కొంతజనహాని కలిగెను. 6 జర్మనువిమానాలు పడగొట్టబడెను. రష్యను విమానాలకు నష్టం కలుగలేదు.

బిడ్డలఆస్పత్రిమీద బాంబులు

లండను, జూలై 27:—

650 మంది బిడ్డలు ఉండుటకు అవకాశం గల ఒక పెద్దఆస్పత్రి ఆవరణలో 24 భవనములు కలవు. యీ ఆస్పత్రిమీదకు జర్మను విమానాలువచ్చి బాంబులువేసెను. ఆస్పత్రిలో ఉన్నసిబ్బందీజనం ముఖ్యంగా ఆవాళ్లు మంటలను ఆర్పుటకు చాలాధైర్యంగా పని చేసిరి. రెండుశాలలలోఉన్నశిశువులనుపూర్తిగా రక్షించారు. ఏవరికీ హానికలుగలేదు. మాస్కోనగరంలో ఉన్న బిడ్డల ఆస్పత్రులలో కెల్ల ఇది చాలాపెద్దఆస్పత్రి. గతరాత్రి మాస్కోనగరం చుట్టుప్రక్కప్రాంతములలో మాత్రం బాంబులు వేయబడెను.

జర్మనులు బ్రహ్మాండమైన పెద్ద విమానదాడి సాగించవలెనిమాత్రం ప్రయత్నం చేసారు అని-మాస్కో రేడియోలో చెప్పబడెను.

ఒకపెద్ద జర్మను మోటారుసైన్యం నాశనంచేయబడెను

లండను, జులయి 26:—

3 రోజులు తీవ్రయుద్ధం జరిగిన పిమ్మట ఒకజర్మను సాయుధమోటారు డివిజను పూర్తిగా నాశనము చేయబడెను. అని మాస్కో రేడియోలో చెప్పబడెను.

స్మాలెంస్కువద్ద 2 జర్మను డివిజనులు నాశనమగుట

మాస్కో, జులయి 27:—

స్మాలంస్కు ప్రాంతంలో రెండు జర్మను కాల్బలముల డివిజనులు నాశనము చేయబడెను. అని రష్యనుప్రభుత్వం ప్రకటించుచున్నది.

పోర్కోవు - నెవెలువద్దను, స్మాలెంస్కు వద్దను, దక్షిణమున చుట్టో మీరువద్దను యుద్ధము జరుగుచునే యున్నది.

జర్మనుసేనగల రైలుబండి గూడ్సుబండితో డీకొనుట

మాస్కో, జులయి 27:—

రష్యాప్రకటన:—

ఆదివారం ప్రాతఃకాలం పోలెండు ముఖ్య నగరమైన వార్సావద్ద జర్మనుసేనతో నిండిన ఒకరైలుబండి ఒకగూడ్సుబండితో డీకొనెను. 200 మంది జనులకు పైగా హాని కలిగెను. ఆరైలుమార్గంమీద రహదారి సాగుటం లేదు. ఈరైలుప్రమాదసందర్భములో రైల్వేఉద్యోగులలో చాలమందిని జర్మను పోలీసుఅధికారులు అరెస్టుచేసిరి.

ఉత్తరాఫ్రికాలోని జర్మను సైనికాధికారి

లండను, జూలై 26:—

ఉత్తరాఫ్రికాలోని లిబియాలో నున్న జర్మను సేనలకు సైనికాధికారియగు జనరలు రామెలుగారు ఇకను లిబియాలోనే ఉన్నారనియు రష్యను యుద్ధరంగమునకు పోలేదనియు ఇటలీ రేడియోలో చెప్పబడెను.

అమెరికాకు వచ్చిన రష్యను రాయబారవర్గం

న్యూయార్కు, జూలై 26:—

రష్యానుండి వచ్చిన సైనికశాఖా రాయబారవర్గము నేడు శనివారం ఉదయమున అమెరికాలోని న్యూయార్కు నగరానికి వచ్చిరి. వాషింగటను నగరానికి [illegible] మీద వెళ్లిరి. అమెరికా ప్రభుత్వ కార్యదర్శులను సమ్నరు వెల్సుగారితోను, జనరలు మార్షలుగారితోను నేటి సాయంకాలం మాట్లాడెదరు.

మాస్కో, జూలై 26:—

ఇవాళ (శనివారం) ఉదయం ప్రచారసంఘంవారు ప్రకటించిన పోనియటు యుద్ధ వార్తాప్రకటనలో ఇట్లు తెలిపిరి:—

"జూలై 24 రాత్రి పోలోస్కు-నెవెలు, స్మాలెంస్కు, జిటోమీరువైపుల మొండి యుద్ధము జరిగినది. అనేకమంది శత్రుదళపతులు పట్టుకొనబడిరన్న వార్తలుబట్టి, శత్రువుకు చాలానష్టములు కలిగినవని రుజు

(2-వ పేజి చూడుడు)

భారతీయులలో నెందు కింత అవిశ్వాసము

వైస్రాయి కౌన్సిలు శాఖావిభజనవిమర్శ

బొంబాయి కాన్ఫరెన్సు తీర్మానముల ధృవవరుచుట

సర్ తేజబహదూర్ సప్రూ అధ్యక్షోపన్యాసము

పూనా కాన్ఫరెన్సు ప్రారంభం

పూనా, జూలై 26:—

ఈవారాళ మధ్యాహ్నం యిక్కడ యేరాజకీయపక్షాలతోను సంబంధంలేక స్వతంత్ర భారతరాజకీయ నాయకుల సభ సర్ తేజబహదరు సప్రూగారి అధ్యక్షతక్రింద ప్రారంభమయింది. సర్ తేజబహదరుగారు వక్రగంటసేపు వుపన్యాసం చేశారు. భారతస్వపరిపాలనమును గురించిన్నీ రాజప్రతినిధికార్యసంఘంలోకొత్తసభ్యులను నియమించడమును గురించిన్నీ సప్రూగారుమాట్లాడుతూ ఇండియామంత్రిప్రకటనలలో బ్రిటను దొరతనం వారి పద్ధతిని పూర్తిగా సరసించారు. సప్రూగారు కీలాసుచెప్పారు.

భారత ప్రభుత్వసంఘంలో శాఖలవిభజనం

భారత ప్రభుత్వసంఘంలో భారతీయ సభ్యులకు ముఖ్యమైనశాఖలను వశపరచలేదు. ఆర్థికం, దేశరక్షణ, హోం, యీమూడు శాఖలను ప్రభుత్వోద్యోగులైన యూరోపియనుల పరిశీలనక్రిందనే వుంచారు. వీటికి అధికారం చాలా హెచ్చుగా వుంది. కార్యాలయభావకాశం కూడా హెచ్చుగా వుంది. శాఖలవిభజనం విషయంలో భారతీయులకు యీలాగు గొప్పఅన్యాయం చేసినందుకు ఆగ్రహమును చెందని భారతీయుడొక్కడుకూడా వుండడు. దేశరక్షణ శాఖను ముఖ్యంగా భారతీయసభ్యునకు వశపరచవలెనని దేశీయులందరు ముఖ్యంగా కోరుతున్నారు. ఇప్పుడు భారతప్రభుత్వ సంఘంలో సభ్యులుగా నియమించబడిన 8 మంది భారతనాయకులలోను యీయూడు పదవులను వహించడానికి అసమర్థులైన వారొక్కరూలేరు.

భారతీయ సభ్యులకర్తవ్యం

ఎనిమిదిమంది భారతనాయకులను ఇండియా ప్రభుత్వసంఘంలో సభ్యులనుగా యిప్పుడు నియమించడం సంతృప్తికరమే. వీరిపదవులను స్వీకరించగూడదని కొందరన్నారుగాని నేను వారితో యేకీభవించను. వీరిపదవులను తిరస్కరించగూడదు. వీరు లభించినంత అధికారమును స్వీకరించవలెను. ఇంకా యెక్కువఅధికారముల నియ్యవలెనని కోరుకూవుండవలెను. దేశంలోని పరిస్థితులను మరచిపోకుండా వీరు యుద్ధంలో దొరతనంవారికి సర్వవిధములా సహాయం చేస్తూవుండడమే యీ 8 మందికి ముఖ్యకర్తవ్యమైవుంది. పాశ్చాత్యులవశంలోవున్న శాఖల పరిపాలనంకూడ సరిగా జరిగేలాగు భారతసభ్యులు తమ పలుకుబడిని పూర్తిగా వుపయోగిస్తూ వుండవలెను.

దేశంలో శాంతి

దేశంలో శాంతిని నెలకొల్పవలసిన ఆవశ్యకత యిప్పుడు ముఖ్యంగా కలిగింది. ఇప్పుడు అనవసరంగా మతసాంఘిక దురభిమానాలతో కాలమును వ్యర్థపరుస్తున్నవారందరు దీక్షతో నిర్మాణకార్యక్రమమును నెరవేరుస్తూ వుండవలెను. వివిధ మతాలవారికి సామరస్యమును కలిగించే పద్ధతిని దొరతనంవారవలంబించవలెనని వీరు నొక్కి చెబుతూ వుండవలెను.

సత్యాగ్రహము

కాంగ్రెసువారు సత్యాగ్రహమును జరుపుతూ వున్నందున వెక్కువేలమంది భారతీయులు బుద్ధిపూర్వకంగా సత్యాగ్రహం చేసి కారాగృహాలకు వెళ్లారు. ఇది మిక్కిలి విచారకరము. సత్యాగ్రహం చెయ్యడం నా కెంతమాత్రం యిష్టంలేదు. ఇది సరియైన పద్ధతి కాదని నేను మొదటినుంచీ చెబుతున్నాను. ఈ విషయంలో నేను నా అభిప్రాయమును మార్చుకోవలెను గాని వెక్కువేలమంది దేశీయులు కారాగృహాలలో బంధించబడి వున్నంతకాలము దేశీయులు మనఃపూర్వకంగా నిర్మాణకార్యముల నెరవేర్చడం అసంభవం. వారి మనస్సులు నిష్ఫల ప్రయత్నాల వంకకు పోతూనే వుంటాయి. ఏ దొరతనంవారైన అతిదీర్ఘకాలం ప్రజాభిప్రాయమును తృణీకరించజాలరు. భారతప్రభుత్వ సంఘంలో యిప్పుడు సభ్యులనుగా నియమించబడిన భారతీయులు ఆ సంఘంలోని యితర సభ్యులతో దీనిని గురించి ఆలోచించి దేశంలో శాంతిని నెలకొల్పడానికిగట్టి ప్రయత్నములను చెయ్యవలెను. వీరు వీనిని చెయ్యగలరనే ధైర్యం నాకువుంది. భారతప్రభుత్వ సంఘంవారు ఇది యీలాగు జరుగుతుందని ఆశిస్తాము"అనేసి పూరుకుంటే లాభంలేదు. ఇది యీలాగు జరిగేదాకా చెవినిల్లు కట్టుకొని పోరుతూనే వుండవలెను.

యుద్ధానంతర పునర్నిర్మాణము

యుద్ధానంతరం సాంఘిక పునర్నిర్మాణం నిమిత్తం బ్రిటనులో ఒకకొత్తమంత్రి నిప్పుడు నియమించారు. ఇండియాలో కూడా యుద్ధానంతరం ముఖ్యంగా ఆర్థికంగానురాజకీయంగాను పునర్నిర్మాణం జరగవలెను.

దీనిని గురించి 1941 ఏప్రిలులో లండను పార్లమెంటుప్రజల సభలో చర్చ జరిగింది. పార్లమెంటుసభలో సర్ జార్జిషుస్టరు సర్ స్టేన్లీరీడుగారు మొదలైనవారు చాలామంది బొంబాయి తీర్మానమును బలపరచారు. బ్రిటిషుపత్రికలుకూడా సానుభూతిని వెల్లడించాయి. బ్రిటను దొరతనంవారు ధైర్యంతోను రాజనీతిజ్ఞతతోను వెంటనే భారతీయులకు సంతృప్తికరంగా భారతరాజకీయసమస్యను పరిష్కరించవలెనని బ్రిటనుపత్రికలు వ్రాశాయి. బ్రిటనురాజకీయ నాయకులుకూడా చెప్పారు.

మనం యితర పార్టీలవారి చేతులలో కీలుబొమ్మలమట

కాంగ్రెసువారో లేక హిందూసభవారో తెరచాటున నుండి మితవాదనాయకులచేత యీకపటనాటకమును ఆడిస్తున్నారని కొందరన్నారు. ఇది సర్వాబద్ధం. మన మేపార్టీవారిచేతిలోను కీలుబొమ్మలుగా వుండలేదు. ఏపార్టీతోను సంబంధంలేని స్వతంత్రనాయకులే బొంబాయిసభలో సదరు తీర్మానమును చేశారు. ఇది ముఖ్యకర్తవ్యమని తెలుసుకొని యీ నాయకులు యీరీతిగా దేశీయులకు హెచ్చరికను పంపారు. "ప్రజలగౌరవమునకు పాత్రులైన వృద్ధులందరూ బొంబాయిలో యీతీర్మానం చేశారు. వీరికి దేశంలో పలుకుబడి లేదు" అని మరికొందరన్నారు. మనము ప్రజలప్రతినిధులమని యెన్నడూ చెప్పకొనివుండలేదు. మనలనెవరూ యెన్నుకొనవుండలేదు.

నన్ను నడిపించగలనాయకుడు యిటుపైని పుట్టవలెను

ఇండియాలో మనమందరమూ పన్నులను చెల్లిస్తున్నాము, మనమందరము భారతదేశ పౌరులము గాన దొరతనంవారు చేయవలసిన పనులను చేయరానిపనులను వారికి తెలియజేయడానికి మనకందరికి అధికారంవుంది. నేను నాకుతప్ప మరెవరికికూడా ప్రతినిధిని కాను. నాజుట్టుపిలక పట్టుకొని నన్ను నడిపించగల నాయకుడిటుపైని పుట్టవలెనుగాని యిప్పటి వరకూ పుట్టి వుండలేదు. ఇతరులు తమ విషయంలో చెప్పుకునే ప్రజ్ఞ కంటె నా విషయంలో నేనీలాగు చెప్పకోవడం చాలా అధికమైనదే.

పార్టీలు సమాధానపడవలెననే వాదం

దేశంలో అన్ని రాజకీయ పార్టీలవారున్నూ సమాధానపడితే తప్ప యుద్ధసమయంలో రాజకీయములైన గొప్ప మార్పులను చేయడానికి వీల్లేదని ఉన్నత ప్రభుత్వాధికారులు కొందరున్నారు. మొదట వివిధపార్టీలకు సమాధానం కలుగవలెను. తరువాత వివిధ పార్టీలవారికి, బ్రిటిషుదొరతనంవారికి సమాధానం కుదురవలెను. అని యేమేమందరము కోరుతున్నాము. ఇది నెరవేరితే మా కత్యధికమైన సంతోషం కలుగుతుంది. ఇప్పుడు వెంటనే యిటువంటి సమాధానం కుదిరినట్లయితే మేము వారికి స్వాగతమిచ్చి యెడదొలుస్తాము. మా కెవరితోను పోటీలేదు కాని పార్టీలకు సమాధానం కుదిరితేగాని రాజకీయ సంస్కరణలు జరగగూడదనేవారితో మే మెంతమాత్రమూ యేకీభవించను. ఏదో ఒక పార్టీవారుగాని ఒక నాయకుడుగాని-అతడు మహాసాయంకుడైనాసరే - అంగీకరించలేదన్న కారణంకల్ల దేశంలోవున్న కోట్లకొలది ప్రజలకు నష్టమును కలిగించడం కేవలం అన్యాయం అనే అభిప్రాయంతోనే బొంబాయితీర్మానం చేయబడెను.

ఇండియామంత్రి అమెరిగారి వుపన్యాసం

1941 ఏప్రిలులో లండను పార్లమెంటు ప్రజలసభలో ఇండియామంత్రి అమెరిగారు చేసిన వుపన్యాసమును మొదట నేను చదివినప్పుడు నాకు ఆశాభంగం కలిగింది. దానిని నేనుమళ్లీ చదివాను. "హిందువులకు ముస్లిములకు సమాధానంకుదిరితే గానిభారతస్వపరిపాలనంమాట తలపెట్టడానికికూడా వీల్లేదు" అని అమెరీగారు నిర్ధారణగా చెప్పారు. నేను మళ్లీ దానిని చదివాను. ఈరెండు పార్టీలకు చేరని నాయకులు వీటికి రెండింటికి పోటీగా పక్షప్పాతు సెంట్రలుపార్టీ అనే పేరుతో మరియొక పార్టీని యేర్పరచవలెను" అని అమెరీగారు మనకు సలహా చెప్పారు. అమెరిగారు లాంగుకున్నట్లు నాకు కనబడింది కాని అతడు లాంగలేదు. బ్రిటను రాజకీయనాయకులు ముఖ్యంగా కన్సర్వేటివులు సుఖంగా లాంగరు. అమెరిగారు కన్సర్వేటివుపార్టీ ప్రముఖులలో నకడు. ఎంతటి గొప్ప కన్సర్వేటివునాయకుడైనా ఎప్పటికో నకప్పటికి ఇంగ్లాండులోను ఇండియాలోనుకూడా ప్రజాభిప్రాయానికిలొంగ కతప్పదు. గనుక మనము అభిప్రాయమును పట్టుదలతో మళ్లీమళ్లీ తెలుపుతూనే ఉండవలెను. అలాచేస్తే అనతికాలంలోనే బ్రిటను దొరతనంవారు కొంచెం కొంచెముమీదనుంచి కిందకు దిగుతారు. ఈ అమెరిగారే అప్పుడింకోలాగ చెప్పవలసి వస్తుంది.

అధికమైన నిరాశలో స్వల్పమైన ఆశాసూచన

బొంబాయిలో 1941మార్చి నెలలో మన సభ మొదటిసారి జరిగింది. అప్పుడు దేశంలో ప్రజలందరిలోను నిరాశ అత్యధికంగా యేర్పడ్డది. ప్రజలకు యితికర్తవ్యతామూఢత్వం చాలా అధికమయింది. 1941 జూలైలో ఇండియా దొరతనం వారిలోను బ్రిటను దొరతనంవారిలోను కొంత అనుకూలమైన మార్పు కనబడింది.

భారతప్రభుత్వ సంఘసభ్యుల నియామకం

భారతప్రభుత్వ సంఘంలో యింతమంది భారతీయులున్నూ యింతమంది యూరోపియనులున్నూ సభ్యులుగా వుండవలెనని 1935 రాజకీయ చట్టంలో యే నెక్కనులోను లేదు. ఇండియాలో పదేళ్లకు తక్కువ కాకుండా ప్రభుత్వోద్యోగులుగా పనిచేసినవారు ముస్సరు యీ సంఘంలో సభ్యులుగా వుండవలెననిమాత్రం చట్టంలో వుంది. వారు యూరోపియనులుగానే వుండవలెనని చట్టంలో లేదు. కనుక యీ మూడుస్థానాలకు కూడా రాజప్రతినిధి భారతీయులనే నిరభ్యంతరంగా నియమించవచ్చును. కొంతమంది యూరోపియనులు యీసంఘంలో వుండకతప్పదని బ్రిటిషు దొరతనంవారిప్పుడు నిశ్చయించారు. వారికి మనమీద నమ్మకంలేకపోవడమే దానికి ముఖ్యకారణం ఇదే భారతీయుల ఆగ్రహానికికూడా కారణం బ్రిటను దొరతనంవారికి అనేకసంవత్సరాలకు పూర్వమే వివేకం కలిగివుండవలసింది. కాని అదికలగలేదు. ఈయుద్ధసమయంలో సైనావారు వివేకంతో పనిచేయ్యవలెనని మనం కోరుతున్నాము.

భారతజాతీయప్రభుత్వవర్గమును ఏర్పాటుచేయడంలో రాజ్యాంగవిధానవిలక్షణమైన దేమియు లేదు. అంతేగాక, యీయుద్ధం జరిగే కాలములో యీ ప్రభుత్వవర్గము ఇంగ్లాండులోనున్న రాజుగారికే బాధ్యత వహింపవలసినదైయున్న సందర్భములో జాతీయప్రభుత్వమును ఏర్పాటుచేయుటలో అక్రమమేమియు లేదు.

భారతదేశప్రతినిధులకు అంతర్జాతీయసభలలోను, సామ్రాజ్యసమావేశములలోను ఇతర దేశాలప్రతినిధులతోబాటు సమానగౌరవ ప్రతిపత్తియుండవలెనని వాదించుచున్నారు. నానాజాతిసమితిసభలో భారతదేశానికి ప్రాతినిధ్యం కలదు. అనేకదేశాలలో భారతదేశపు హైకమీషనర్లు ఉన్నారు. అమెరికాసంయుక్తరాష్ట్రములలో కూడా ఇండియాతరఫున ఏజెంటుజనరలను నియమించుటకు ఇండియా గవర్నమెంటు నిశ్చయించెను. కాబట్టి సామ్రాజ్యసభలలో భారతదేశప్రతినిధికి ఇతరదేశాలప్రతినిధితో సమానప్రతిపత్తి ఉండవలెననటలో అపసవ్యమైన దేదియు లేదు. కాబట్టి అంతర్జాతీయసభలలోను సామ్రాజ్యప్రతినిధిసమావేశములలోను భారతదేశానికి ఇతర అధినివేశాలతో సమానగౌరవం ఇస్తున్నారు గనుక భారతదేశానికి అధినివేశప్రతిపత్తి యిదివరకే ఏర్పడినదని 1929 సం॥లో ఇండియాకార్యదర్శిగానుండిన వెడ్జిషుడ్డుగారు చెప్పియుండిరి. ఇండియాగవర్నమెంటు బ్రిటిషుప్రభుత్వ కార్యకర్తసభ్యులను నియమించే విషయములో కాంగ్రెసు కోరికలప్రకారంగాని ముస్లింలీగు కోరికలప్రకారంగాని, హిందూ మహాసభవారి కోరికల ప్రకారంగాని పార్టీరహిత నాయకసభవారి కోరికప్రకారంగాని చేయనక్కరలేదు. ఇండియాగవర్నమెంటువారే తమ యిష్టానుసారం చేయవచ్చు.

అటువంటి రాజ్యాంగ నిబద్ధుడైన ప్రతినిధి తనకుయివ్వబడిన ఉత్తరువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తాడని తలంచడం అసంభవం. అటువంటి భారతదేశప్రభుత్వ ప్రతినిధి ఇండియాకార్యదర్శి ఎటు త్రిప్పితే అటుతిరిగేకీలుబొమ్మగాఉండకూడదు. కనుక యీప్రతినిధుల నియామకములో అక్రమంగాని, సైపరీత్యంగాని ఏమీలేదు:

ఇంగ్లాండుకున్ను బ్రిటిషువారి ఆధినివేశరాజ్యాలకున్ను ఉన్నటువంటి ప్రతిపత్తి భారతదేశానికి యుద్ధానంతరం కలుగజేయబడుననియు, కొన్ని సంవత్సరముల గడువులో కలుగజేయబడుననియు బ్రిటిషువారు తెలియజేయవలెను.

మనసంకల్పం నెరవేరేవరకు మనపార్టీ సభ్యులు తగుచుగా కూడుతూనేవుండవలెను. అని సప్రూగారు చెప్పిన వుపన్యాసమును పూర్తిచేశారు అంతటితో సభ పూర్తిఅయింది. సభ జయప్రదంగా జరగవలెనని కోరుతూ చాలామంది పంపిన తంతినార్తలు సభలో చదువబడెను. (అ. ప్రె.)

కెనడాలో జపానుపడలకు నిషేధము

ఆటావా, జూలై 27:—

కెనడాలో జపానుపడలు కనబడుటకు పోగూడదను నిషేధమును ఆ ప్రభుత్వము చేసిన ఉత్తరువు విధించుటలేదు. కెనడా రేవులో ఒక్కజపానునావమాత్రము ఉన్నది.

అమెరికా సం॥ రా॥ దూరప్రాచ్య సైన్యము

(88)

బలపరుచుటకు చర్యలు

ప్రత్యేక సర్వసేనాధిపతి నియామకము

ఫిలిప్పైను దేశీయసైన్యమును అమెరికా సం॥ రా॥ సైన్యభాగముగా సంగీకరించుట

వాషింగ్టను, జూలై 27:—

అమెరికా సంయుక్త రాష్ట్రి దూరప్రాచ్య సైన్యమునకు ప్రత్యేక సేనాధిపతి ఉండునట్లు రూజ్వెల్టుగారు ఏర్పాటు చేశారు. దూరప్రాచ్యములో ఫిలిపైను దీవులలోనున్న సైన్యమంతయు ఇకనుండి డగ్లస్ మాక్ ఆర్తరుగారి సేనానాయకత్వమున నుండును. వీరిదివరకు అమెరికా సంయుక్త రాష్ట్రి సర్వసైనికాధికారిగా నుండిరి.

ఫిలిప్పైయిను దేశీయుల సైన్యము అమెరికా సంయుక్త రాష్ట్రి సైన్యములోని భాగముగా నుండుట కనుమతించుచు రూజ్వెల్టుగారు ప్రకటించిన కొద్దినేపటికే డగ్లస్ గారి నియామకమునుగురించి గూడ ప్రకటన జరిగినది. స్వాతంత్ర్యమును సంరక్షించుకొనుటకు ఫిలిపైయిను దేశీయులను సంసిద్ధులుగా నొనరించినది డగ్లసుగారే. వీరు ఫీల్డుమార్షలుగా నుండి సైనికసర్వీసు నుండి విరమించిరి. వీరిని అంతకన్న కొంచెము తక్కువహోదాయగు లెఫ్టినెంటు జనరలుగా ఇప్పుడు సైన్యములోనికి తీసికొనిరి. 75 వేల అమెరికను సైనికులకును ఫిలిప్పయిను దేశీయులను సైనికులకును వీరుసర్వసేనానిగానుందురు.

ఆస్ట్రేలియా జాగ్రత్త

సిడ్నీ, జూలై 27:—

"జపాను విజృంభణమువల్ల తనకు నష్టము కలుగకుండ ఎట్టి చర్యావిధాన మవసరమని ఆస్ట్రేలియా ప్రభుత్వము బ్రిటిషు ప్రభుత్వముతో సంప్రతింపులు జరుపుచున్నది." అని ఆస్ట్రేలియా మంత్రి స్టూవర్టుగారు ప్రకటించిరి.

బ్రిటనుపైఖరి-తాయిలాండు సంతృప్తి

బ్రిటెనుతాయిలాండుల మధ్యసంబంధము ఆదేశములు కుదుర్చుకొనిన నిరాక్రమణపు

12 శత్రు జలాంతర్గాములు ముంచబడినవి

వాలెట్టాపై దాడి తిరుగగొట్టబడెను

లండను, జూలై 26:—

ఇవాళఉదయం మాల్టాలోని వాలెట్టాపై ఈ-బోట్లు దాడి జరుప యత్నము భగ్నమొనర్చబడెను. వాలెట్టా హార్బరుపై దాడిలో 12 ఈ-బోట్లు ముంచివేయబడినవి.

టూడంబడిక ననుసరించియుండునని బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెనుగారు పార్లమెంటులో చేసిన ప్రకటనపట్ల తాయిలాండు పత్రికలు సంతసము వెల్లడించుచున్నవి. తాయిలాండు తటస్థముగానుండుననియు తనస్వాతంత్ర్యమునకు భంగము కలిగింప యత్నించు దేశముతో యుద్ధముచేయుననియు ఇండో-చైనా తాయిలాండుకన్న బలకరమైన దరియు, జపాను డచ్ ఈస్టిండీసుమీదకు పోవునుగాని తాయిలాండుమీదకురాదనియు తాయిలాండుపత్రికలు వ్రాయుచున్నవి.

బటేవియా, జూలై 27:—

డచ్ ఈస్టిండీసునుండి ఇండో - చైనాలోని సైగాంకు పోవు విమానసర్వీసును డచ్ ఈస్టిండీసు ప్రభుత్వము ఆపుచేసినది. అచ్చటి యుద్ధపరిస్థితులే యిందుకు కారణము.

అమెరికా సం॥ రా॥ నౌకాదళము బయలుదేరుట

వాషింగ్టను, జూలై 27:—

అమెరికా సంయుక్తరాష్ట్రి నౌకాదళము హవాయిద్వీపములోని పెర్లరేవునుండి ఎచ్చటికో పయనమైనదనిపదంతులు పుట్టినవి. ఫలానిస్థలమునకు పోవుచున్నదని ఎవ్వరు చెప్పగలుగుటలేదు.

పర్ల్‌రేవును పరిశీలించుటకు అమెరికా సంయుక్తరాష్ట్రి నౌకాశాఖ సహాయమాత్యులను జేమ్సు ఫోర్‌స్టార్‌గారు పోయిరి.

వాషింగ్టను, జూలై 27:—

అమెరికా సం॥ రా॥ పసిఫికునౌకాదళము హవాయినుండి బయలుదేరినవార్త యింకను గ్రువపడలేదు.

భారత సర్వసేనాని

స్టేటుకౌన్సిలుకు నామినేటు చేయబడుట

సిమ్లా, జూలై 26:—

ఘనతవహించిన సర్. అర్చిబాల్డు వావెల్‌గారు స్టేటుకౌన్సిలు సభ్యుడుగా నామినేటు చేయబడిరి. అ. ప్రె.

రష్యా – జర్మనీ యుద్ధం

(1-వ పేజి తరువాయి)

వనుచున్నది. శత్రుయంత్ర, పదాతిదళముల పై యుద్ధం కొనసాగించుటలో మన విమాన బలము మెట్టపైన్యాలకు తోడ్పడుచునే యుండినది. పూర్తిగా వచ్చిన లెక్కలబట్టి, జూలై 24 న 47 జర్మనువిమానములు కూల్చబడినవి."

జర్మను ప్రకటన

బర్లిను, జూలై 26:—

హిట్లరు ప్రధానస్థానమునుండి ఇవాళ (శనివారం) వెలువడిన జర్మను హైకమాండు ప్రకటన ఇట్లు తెలుపుచున్నది:—

"యుక్రేనులో శత్రు పృష్ఠరక్షకుల స్థానిక ప్రతిఘటన భగ్నమొనర్చబడినది. వాతావరణస్థితి అననుకూలంగా ఉన్నా, మాసీసు దుర్గమంగా నున్నా, మన మిత్రసేనలు పరాజితశత్రువును వెంటాడుచున్నవి. లెన్సరాజ్యంలో శత్రువు నిశ్శేషమొనర్చు కార్యమును రువేనియనుదళములు పూర్తిచేయనున్నది. వ్యాస్మాను పడమట, సైన్యవైపులకొత్తగా యుద్ధానికి పంపబడిన బలిష్ఠమైన సోవియటుసేనలు జరిపినదాడులు విఫలమైపోయినవి. శత్రువుకు చాలానష్టములు కలిగినవి. పగలు బాంబరువిమానములు మాస్కో నగరముమీదికి వెళ్లి, రైల్వేస్థావరములపై నూటిగా బాంబులు తగిలించినవి."

రుమేనియను ప్రకటన

రోము, జూలై 26:—

రష్యాగారి అధీనమునుండి బెస్సరాబియా మరుపత్తున్నూ మళ్లీ పట్టుకొన్నట్లు రుమేనియను సైన్యాధికారప్రకటనచెప్పినదరి బుకారెస్టునుండి వచ్చినవార్త తెలుపుచున్నది. ఆ ప్రకటన ఇట్లు తెలిపినది:—

"రుమేనియాభూమి విముక్తికిగాను జరిపిన యుద్ధం ముగిసినది. కార్పేథియనుపర్వతముల మొదలు నల్లసముద్రమువరకు మాపూర్వికులనాటి సరిహద్దులకు మేము మళ్లీ యజమానులైనాము. మా అభివృద్ధి నిరాటంకంగా ఉండుటకును, నాగరికత, క్రమముల రక్షించుటకును యుద్ధం సాగింపబడుచున్నది. జర్మను రువేనియనుసైన్యములు నీస్టరునది ఆవల చాలాలోపలికి సాగినవి."

మాస్కోలో 2 రాత్రులు దాడిలేదు

మాస్కో, జూలై 26:—

మాస్కోలో రెండురాత్రులు ప్రశాంతంగా గడచిపోయినవి. ఇది హిట్లరు అజ్ఞలవల్ల జరిగినది కాదు. సోవియటు రాత్రిపోరాట విమానములు, విమానఘ్న శతఘ్నులని పుణతిళ్లనే ఇట్లు జరిగినది. ఈ ద్వివిధరక్షణం జర్మనుదాడివిమానములు చొచ్చుకొని రాలేకున్నవి. అయినా, అనేకవేలమంది స్త్రీలు, పిల్లలు తలగడలు, చిన్నపరుపులు తీసుకొని భూగర్భరక్షణలో తల దాచుకొనడానికి బారులు తీరుచున్నారు.

ఈ గురువారం సాయంత్రం ఎక్కువేలాలు సైపై తర్వాత ఒక హెచ్చరిక మోగింది. ఒక్కటే శత్రువిమానము రక్షణలను తప్పించుకొని వచ్చింది. కాని ఇంతకు ముందు తెలిపినట్లు, అవిమానము గురిలేక కొన్ని బాంబులు వేసిన మీదట కూల్చబడినది. రాత్రి తొలిజామున రెండోహెచ్చరిక మోగినది అప్పుడుకూడా ఇంచుమించు అదేసంగతి జరిగింది. అందువల్ల అంతకుముందు కొన్ని రాత్రులలో భగ్నమైన నిద్రను మాస్కోవాసులు భర్తీచేసుకొనగలిగిరి. శత్రువిమానదాడుల నెదుర్కొనటలో ధైర్యము, నిపుణత చూపిన కొంతమంది శతఘ్ని అధికారులు సైనికులు బహూకరింపబడిరి.

ఫిన్లండుసేనల పురోగమనము

లండనునుండి ఈకింది తంతి వచ్చినది:—స్టాక్‌హోంలోని సైన్సు పత్రిక ప్రత్యేక విలేఖరి జూలై 23 న ఇట్లు తంతిపంపినాడు:

యుద్ధచర్యల గురించిన అధికార రవ్వవార్తలలో పెట్రోజావోస్కు పేరు మొదటి పర్యాయము కనపించినది. ఫిన్నిషు-జర్మను సేనలు ఈ పట్టణమును ఇప్పటికే సమీపించునని ఈవార్తకు అర్థమైతే, వారు అద్భుతంగా ముందుకు సాగినారన్నమాట. కాని ఫిన్లండునుండి వచ్చిన భోగట్టాబట్టి ఫీల్డుమార్షలు మాన్నర్‌హీంగారిసేనలు ఇంకా పెట్రోజావోస్కుకు నూరుమైళ్లదూరమునకు కూడ రాలేదు. ఇంకా 1939 సం॥పు ఫిన్నిషు సరిహద్దులోనే ఉన్నవి.

లెనిన్‌గ్రాడు - మర్మాంస్కులైల్వేను ఎక్కడగాని శత్రువు చేరినట్లు నమ్మదగిన రుజువేమీ లేదు. "కొత్తస్థావరములకు పద్ధతిగా ఉపసంహరించుటకు రమ్యనులు యత్నిస్తున్నార"ని ఒక జర్మనువార్త.

ఏమైనాసరే, ఈవైపునుండి చాలాకాలమువరకు ఫీల్డుమార్షలు మాన్నర్‌హీంగారిసేనలు లెనిన్‌గ్రాడుకు ఉపద్రవం కలిగింపజాలవు లడోగాస్సు దక్షిణమునుండిగాని, కరేలియను ఇస్త్మసుద్వారాగాని పట్టుదలగా దాడి జరుపుయత్నం ఇంతవరకు జరగలేదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

పతకములు బహుమతులు పొందిన విద్యార్థులు

1941 సం॥నందు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో యీ దిగువ విద్యార్థులు ఆయా పతకములను బహుమతులను బడసిరి:—

ఇంటరు:

పి. రత్నావతిగారు (కాకినాడ)—శోంతి అన్నపూర్ణ పతకం.

పి. సూర్యరావుగారు (గుంటూరు) ఆంధ్ర నాటకపితామహ ధర్మవరం కృష్ణమాచారి గారి పతకం.

వి. చంద్రశేఖరంగారు (విజయనగరం) ఎస్. కృష్ణస్వామి అయ్యరు పతకం.

పి. రత్నావతిగారు (కాకినాడ) బాల సరస్వతి ఇంటూరి పద్మావతిదేవి పతకం.

బి. ఎ. తరగతి:—

వి. హనుమంతరావుగారు (కాకినాడ) ఎర్ ఆర్, వెంకటరత్నం బి. ఎ. పతకం.

వి. హనుమంతరావుగారు (కాకినాడ)-ఫస్టుప్రో ఛాన్సలరు పతకము.

ఎ. దేవిడుగారు - (గుంటూరు) - మంత్రిప్రగడ నాగేంద్రసాయి పతకము.

వి. వి. రామకృష్ణరావుగారు (కాకినాడ) - ప్రబల సుందరరామయ్యపంతులు పతకము.

చెరుకుపల్లి జమదగ్ని శర్మగారు (రాజమండ్రి) కళాప్రపూర్ణ జయంతి రామయ్యపంతులు పతకం.

ఎ. పీ. భద్రరావుగారు (కాకినాడ)కొమ్మరాజు వెంకటలక్ష్మణరావు పతకం.

ఎస్. కామేశ్వరరావుగారు (కాకినాడ) ఏకామడయ్యపంతులుగారి బహుమతి.

బి. ఎస్. సి:—

ఎ. వి. మోహనరావుగారు (గుంటూరు)-తమ్మ సాంబయ్యపతకం.

బి. ఎ. (ఆనర్సు):—

పి. సాంబశివరావుగారు (వాల్తేరు)-చేవూరు సన్యాసిరాజు పతకం.

కె. సాంబశివరావుగారు (వాల్తేరు)-సర్ జార్జిస్టాన్లీ బహుమతి.

వి. లింగమూర్తిగారు (వాల్తేరు) వంగల వనలతాదేవి స్మారక బహుమతి.

ఎ. జ్ఞానాభరణంగారు (వాల్తేరు) ఓరుగంటి సోమసుందరరావు బహుమతి.

బి. ఎస్. సి. (ఆనర్సు):—

కె. నరహరిరావుగారు (వాల్తేరు) శ్రీపతి పతకం.

వి. సుబ్బరావుగారు (వాల్తేరు) జనరలు సర్. ఆర్థరుకొటాను పతకం.

ఎం. బి. బి. ఎస్:—

కె. కోదండరామయ్యగారు (విశాఖపట్నం) అండర్సను అనాటమీ పతకం.

పి. రామారావుగారు (విశాఖపట్నం) డా. ఎస్. రంగాచారి పతకం.

పి. రామారావుగారు (విశాఖపట్నం) డా. ఎస్. రంగాచారి పర్జరీ పతకం.

కె. జానకిబాయిగారు (విశాఖ) జయంతి సుభద్రదేవిపతకం, శ్రీమతిరఘుపతి శేషమ్మ పతకం.

విద్యాప్రవీణ

జి. కృష్ణమాచార్యులుగారు (ప్రైవేటు ప్రైడీ, కామేశ్వరి విశ్వనాథం పతకం.

జనరలు మార్కెనాల్డు మెడలు- శ్రీమతి ఈశ్వరి దేవిమహాని మెమోరియలు ప్రైజ్ ఈ సంవత్సరం యివ్వలేదు. సర్ ఆర్. వెంకటరత్నం ఇంటరుమీడియటు పతకం ఎవరికిచ్చింది త్వరలో ప్రకటించబడును.

ఆగ్రా డిటెన్యూలు నిరాహారదీక్ష మానుట

ఆగ్రా, జూలై 26:—

ఆగ్రాజైలులో నిరాహారదీక్ష పూనియుండిన మొత్తం 17 మంది డిటెన్యూలు మరతులేకయే నిరాహారదీక్ష మానివేశారు. సమ్మెమానినగాని ప్రభుత్వం డిటెన్యూల మొరవినజాలదనియు, ఉపవాసము మానితే వారి కోర్కెలను ప్రభుత్వం ఆలోచించగలదని శ్రీ హెచ్. ఆర్. శివదాసాని ఐ. సి. యస్. బి. డే. హాలోజేస్ గార్లు డిటెన్యూలకు చూచి చెప్పారు. తరువాత పండితేశ్. మాళవ్యా గారు కూడా వారిని చూచి ఉపవాసం మానాలని మహాత్మాగాంధి యొక్కయు, యితర ప్రముఖ నాయకుల యొక్కయు సందేశాలను దెలిపారు. అందుపైని డిటెన్యూలు యేమరతు లేక ఉపవాస దీక్ష మానిరి. (అ. ప్రె.)

అస్సాం క్రొత్తగవర్నరు

అస్సాం గవర్నరు సర్ రాబర్టు రీడుగారు 1942 మార్చిలో విరమింతురు. వారిస్థానే సర్ ఆండ్రు క్లోవుగారు, వైస్రాయి కౌన్సిలు సభ్యులు నియమింపబడుదురనియు, అందుచే ఏర్పడు ఖాళీలో పి. జె. గ్రిఫిత్సు ఐ. సి. ఎస్. (రిటైర్డు) గాని, సర్ ఎఫ్. ఇ. జేమ్సుగారుగాని వైస్రాయి కౌన్సిలు సభ్యులుగ నియమింపబడుదురని, అనుకొనుచున్నట్లు అమృతబజారు పత్రిక సిమ్లావిలేఖరి తెల్పుచున్నాడు.

తమాషా—ఖులాసా!

❋ భావసంచారి ❋

సృష్టిచేసేవాణ్ణి బ్రహ్మన్నారు. రక్షించేవాడు పాలించేవాడు విష్ణువన్నారు. నశింపజేసేవానిని, అనగా లయకారకుణ్ణి శివుడన్నారు. ఇంత విభజనగా ఎవరి డిపార్టుమెంటు వారికి నిర్ణయించినదెవరు? ఎవరూ నిర్ణయించలేదనిన్ని, వారిలో వారే సంప్రతించుకొని నిర్ణయించుకొన్నారనిన్ని అనుకుందాం. అట్లా అనుకొన్నప్పటికీ ఒకపెద్ద చిక్కుసమస్య రావచ్చు. మాటవరుసకి చూడండి. విష్ణుభక్తుడైన గజేంద్రుణ్ణి అక్రమంగా మొసలి హింసిస్తే, మొసలిని సంహరించడం బాగానేఉంది. కాని ఆ సంహారం డ్యూటీ శివుడు చెయ్యవలసిందేగాని విష్ణుమూర్తి పనికాదు. విష్ణుమూర్తి శిక్షవిధించి తీర్పుచెప్పాలి. శిరచ్ఛేదనం గాని ఉరితియ్యడం గాని శివుని డ్యూటీ. ఒకరిడ్యూటీకి ఇంకొకరు భంగం కలుగజేస్తే ఎట్లాగు? ఇద్దరిమధ్య తగాదా వచ్చినప్పుడు, ఆ తగాదా పరిష్కారం చేసేవారెవరు? మద్రాసు ప్రభుత్వానికి బొంబాయి ప్రభుత్వానికి తగాదా వచ్చిందనుకోండి. పైన ఢిల్లీలో ఉన్న ఫెడరలుకోర్టు న్యాయమూర్తులు తీర్పు చెప్పడానికి సిద్ధంగా కూర్చున్నారు. కాని యీత్రిమూర్తులలో పరస్పర వివాదాలు పరిష్కరించేవారు ఎవరూలేరు. అటువంటి లోపం యీజగద్రాజ్యాంగవిధానంలో ఉన్నదని అప్పుడప్పుడు నాకు కన్పిస్తోంది. ఒకవేళ ప్రతిరాజ్యాంగ విధానంలోను ఒకలోపం ఉండకతప్పదేమో. రాజ్యం పెద్దదైనకొలదీ, రాజ్యాంగవిధానం కూడా చాలా బాహుళ్యంగా ఉండాలి. రాజ్యాంగవిధానం పెద్దదైన కొలదీ దానిలో ఉండేలోపాలు కూడా చాలా పెద్దవిగా ఉంటాయి. లేదా, చాలా పెద్దవిగా, దుర్భిణీ అద్దంలో కనిపించినట్లుగా, కన్పిస్తాయి. నానా జాతి సమితి సంగతి చూడండి. నానాగోత్రాలవారు ఉందులో చేరి, ఆఖరుకు, నానా వివాదాలు పడి, నా అధికారం సాగాలిఅంటే, నాఅధికారం సాగాలి అని తగవులాడి, "నా" అంటే "నా" అనుకొని, "చీ" అంటే "చీ" అనుకున్నారు. ఆసభలోంచి ఇటలీ లేచిపోయింది. అబిసీనియాతో ఇటలీ యుద్ధం చేసినప్పుడు నానాజాతివారే ఇటలీకి అంతు వేస్తామన్నారు. ఆ సభలోనుంచి జపానుకూడా లేచిపోయింది. ఆ ఖరుకు నానాజాతిరాబోలు ఆయింది, యీ నానాజాతి సమితి. బ్రిటిషుప్రధానిగా చేంబర్లేనుగారు అన్నిదేశాలకు సమాధానపద్ధతిగా గొడుగుపట్టినంతవరకు, దానిపేరైనా అప్పుడప్పుడు స్మరిస్తూఉండేవారు. కాని ఆయనతోనే దాని పేరు ప్రఖ్యాతి అంతరించింది. కనుక ఇంతకూ చెప్పవచ్చిందేమిటంటే, "నా"మాట ప్రకారం సాగవలెనంటే, "నా"మాటప్రకారం సాగవలెననే "నా"? "నా" జాతిసమితి ఎప్పటికైనా, ఎక్కడైనా, అట్లాగే పరిణమిస్తుంది. ఇప్పుడు హిట్లరే ఉన్నాడనుకోండి. హిట్లరు ఏకాకిగా పని చేయలేక మనులోనీనికూడా తైనాతీగా, తోడిపెళ్లికొడుకులాగు, ఆంతరంగికశిష్యుడులాగు, అంతేవాసిలాగు, ఆపాషభూతిలాగు, వెంట ఉంచుకొని తంత్రం సాగిస్తున్నాడు. ఇతడొక్కడే చాలడన్నట్లుగా జపానును కూడా వెంట చేర్చుకొన్నాడు. ఈ త్రిబలాదిచూర్ణంలో ఇంకాకొన్ని దినములు చేరితేనేగాని బాగా గుణమివ్వదని ఎంచి హంగరీ రాజ్యాన్ని, రుమేనియారాజ్యాన్ని కూడా సమాలంగాచేర్చి పంతకాలుచేయించి సావకాశంగా మర్దనచేసాడు. ఈ త్రిబల కూటంలోకి రష్యానుకూడా ఆహ్వానిస్తే రాలేదు. అందుకనిస్వాహా చేస్తానంటున్నాడు. జయించడంపని అంతా తనవంతుట. జయించిన దానిని ఆక్రమించి హద్దుమేరలలో తన ఆజ్ఞానుబద్ధంగా ఉంచడంపని మనులోనీవంతుట - రష్యాను జయించినంతవరకు ఆక్రమించి అణగద్రొక్కి ఉంచడానికి, 10 డివిజనులఇటాలియనుసేనను పంపించవలసినదిగా హిట్లరు అప్పుడే ఆర్డరు చేసాడుట. అనగా సుమారు లక్షసైన్యం పంపించవలెననిమనులో నీకి చీటీ వ్రాశాడు. రుమేనియా సైన్యాలు, ఫిన్లండు సైన్యాలు, హంగరీసైన్యాలు, జెకోస్లోవేకియాసైన్యాలు, స్పెయిను వాలంటీర్లు వగైరా నానాజాతి సంకరసైన్యంతో సమరంసాగిస్తున్నాడు. బల్గేరియా సేనలు ఇంకా బయలుదేరినట్లుగా వార్తలుబోవు. బల్గేరియాలోనివాళ్లకు రష్యా అంటే చాలా అభిమానం ఉండడంచేత వాళ్లు గాలేదుట. బల్గేరియా సేనలను "టర్కీ మీదకుపోదాం వస్తారా?" అంటున్నాడు హిట్లరు. ఈనిసంగా బ్రహ్మాండమైన రష్యాను ఈశిష్యాళితో వ్వాటుతో శిథిలంచేసి, ప్రపంచానికి పునఃప్రతిష్ఠచేస్తానంటున్నాడు. కాని, శిథిలంచేసేవాడు పునఃప్రతిష్ఠ ఎన్నటికీ చెయ్యలేడు. బ్రహ్మ చెయ్యవలసినపని రౌద్రుడైన దరిద్రుడు గాని రుద్రుడు గాని చెయ్యలేడు. రాజ్యాలు జయించేవాడికి విజయకాంక్ష ఎప్పుడూ లోపలమదుతూ ఉంటుంది. "హర! హర! మహాదేవ్" అని పడకొట్టడమేగాని, కొట్టినదానిని కట్టలేడు మల్లీ. ఎప్పుడూ, ప్రళయతాండవంలో మిగిలేది భస్మం, శ్మశానం, కపాలమాల, విభూతి. అంతే. కాబట్టి అది విలయమేగాని, విజయం కాదు. విజయమనేది లక్ష్మీప్రదమైనది. విజయలక్ష్మి అనేది ఉంటుందిగాని, విలయలక్ష్మి అనేది ఉండదు. ఆరంభంలో రెండింటికీ తేడా కన్పించదు. అంత్యంలో వ్యత్యాసం కన్పిస్తుంది. బ్రిటిషువారుచేసేదీ యుద్ధమే-హిట్లరుచేసేదీ యుద్ధమే. కాని బ్రిటిషువారు చేసేయుద్ధం ఆత్మరక్షణకోసం. ప్రజాస్వాతంత్ర్యరక్షణకోసం. హిట్లరు చేసేది రాజ్యరక్షణకోసం. స్వపక్ష నాజీ ప్రభావ విజృంభణకోసం. ఇదంతా కేవలం హిట్లరుయొక్క అహంకార వికారం. బ్రిటిషువారిది విశ్వశ్రేయ సంధాయకమైన సత్సంకల్ప వికారం. హిట్లరు సాధించేది "విలయం". బ్రిటిషువారు సాధించేది "విజయం". విజయం అంటేనే విజయలక్ష్మి. విలయంలో ఉన్నది అహంకార వికారం. విజయంలో ఉన్నది సత్సంకల్పవికారం. "విలయం"లోను "విజయం"లోను, "వి" కారం ఉన్నదిగదా అంటే చాలదు. ఎటువంటి "వి" మనకు కావాలి అనేసంగతి ఆలోచించండి. లక్ష్మీప్రదమైన "వి" కావాలి. లోకకల్యాణప్రదమైన "వి" కావాలి. ఎవరిరాజ్యాలు వారికి ఉండాలి. ఎవరి హక్కులు వారికి ఉండాలి - ఎవరి ఆత్మస్వాతంత్ర్యం వారికి ఉండాలి. ఎవరిది వారు అనుభవిస్తూ, అందరూ అభివృద్ధిలోకిరావాలి "లోకాస్సమస్తా స్సుఖినోభవంతు". అటువంటి కల్యాణప్రదమైన విజయలక్ష్మి కావాలి. ఇటువంటి విజయం సాధించవలెననేసంకల్పం కలవారందరూ, అటువంటి మౌఢ్యమార్గంనమ్మనవారందరూ, "వి" అనే అక్షరంసంకేతంగా సర్వదా స్మరిస్తూ ఉండాలి. యిదే బ్రిటిషుప్రధానియైన చర్చిల్లుగారు బోధించిన మహామంత్రబీజం.

విన్స్టను చర్చిల్లుగారు రూపదేశించిన విజయలక్ష్మిమంత్రం మనకు కొత్తదికాదు. పాశ్చాత్యులకానికి, "V"అనేఇంగ్లీషుఅక్షరం నేటికి పరమపవిత్రమైన మంత్రాక్షరంగా కన్పిస్తోంది. మంత్రశాస్త్రంలో పరిశోధనలుచేసి, ఒక్కొక్కఅక్షరానికి ఎటువంటి ప్రభావం ఉన్నదో గ్రహించగల్గిన మనకు, పాశ్చాత్యులు నేడు మంత్రశాస్త్రం బోధించడం హాస్యాస్పదంగా ఉంది. తాతకు దగ్గు నేర్పినట్లుగాఉంది. "ఓం" అనే ఒక్కఅక్షరంలో బ్రహ్మను బంగీచేసి బిగించినట్లుగా యిమిడ్చిన మనవాళ్లకి, యీ బీజాక్షరవిషయాలు బ్రిటిష్ వారువచ్చి బోధించవలెనా? "ఓం ఇత్యేకాక్షరం బ్రహ్మ" అనేమంత్ర సూత్రంలో ఉన్న "ఓం"కారం జపిస్తే చాలు; హిట్లరుయొక్క అహంకారానికి ప్రతీకారంచెయ్యవచ్చు. హిట్లరు మదమీద ఎన్ని బాంబులు వేసినా సరే, మనం యోగసమాధిలోనే ఉండగలం. యోగసమాధి అంటే, విమానదాడి శరణ్యభూగర్భంలో దాగిఉండడంకాదు. "ఓం"కారజపం చేస్తూ ఆ మంత్రాక్షరబలంచేతి వాల్మీకి మహర్షి తన పుట్టలోనే ఉండి రామనామ స్మరణ చేసినట్లుగా, నిర్వికార నిర్వికల్ప సమాధిలో మనం ఉండగలం. మన మంత్రాక్షరములబలం బ్రిటిషువారికి సర్రిగా తెలియనే తెలియదు. దివ్యజ్ఞానసమాజంలో ఉన్నవాళ్లు క్రమపడి ఈ మంత్రప్రభావాలు ఇంగ్లీషులోకి తర్జుమాచేసారుగనుక, ఇంగ్లీషువాళ్లకు ఆ ఇంగ్లీషు గ్రంథాలవల్ల కొంతవరకయినా బోధపడవచ్చు. వేములవాడ భీమకవి తన పద్యంలో పదకొండోఅక్షరంగా "హ"కారం పెట్టి పద్యంచెప్పి, రామగిరిదుర్గం కుట్టడిచేసిన మారన్నకు మారణప్రయోగం చేసాడు. వెల్లూరి తిరుమలయ్య ఒకపద్యంలో ఆరోఅక్షరంగా "త"కారం నిలిపి తన గురాన్ని దొంగిలించిన శ్రీపతిరాజు పోతరాజును 7 దినములలో చావదిట్టెను. ఎడవల్లి పర్వతన్న పంచమస్థానంలో "హ"కారం పెట్టి పద్యంచెప్పి తేశత్రువు భస్మమైనాడు.

క॥ అంగజసం"హ"రుం డన
సంగరభీముండు ప్రళయ-సమరోగ్రుండై!
యింగలపుగంట జూచిన |
బంగరు కామయ్య మేను- భస్మంబయ్యెన్.

తెనాలిరామకృష్ణయ్య పంచమస్థానంలో "క" కారం, సప్తమస్థానంలో "ట" కారం పెట్టి పద్యంచెప్పి, పసరం గోవిందరాజును సంహరించాడు.

కా॥ బసవనకు బుట్టినప్పుడె
పసరము గోవిందరాజు;- పసరంబైతే
కస వేటికి దినడంటే
గసవుందిను శత్రు లాశి గవిసినవేళన్.

ఇటువంటి మంత్రాక్షరాలు ప్రయోగిస్తే యీపరికి హిట్లరు! భస్మంకాకపోయినాడా? యడవల్లి పర్వతన్న "హ"కారం పంచమస్థానంలోపెట్టి పద్యం చెప్పితే కామయ్య భస్మమైపోయినాడంటే మీరు నమ్ముతారా లేదా? అట్లాగే, "హిట్లరు" అనే పేరు

(5 వ పేజి చూడుడు)

అంజలి

—(88)—

బ్రహ్మజోస్యుల శ్రీరామమూర్తి

చీకటిరాత్రులందు నటు చెట్టున గుట్టన నక్కుచున్ వినో
దాకరమైన యాకసము నంజలి సేసెడు ప్రేమకాండ్రకుం
జీకును చింతలం దరికి జేరగ నీయవదేమొ తారకా
సీకము విశ్వకేళిగృహనిర్మిత మైన కృతాభిరామముల్.

ఆతపస్నానము

మంగుడువారె నెమ్మొగము; మాటికిమాటికి లేవనున్న సా
రంగమదాంగధూళి మకరందముతో బెనగూడునో యనం
బొంగిపొరల్చు స్వేదజలముల్ దినరాజకరాంగ వారసం
సంగములైన అబ్జసరసమ్ముల మాడ్కిని బొలువొందగన్.

కవితా!

గ్రాసము లేల మానసవికాసిత మైన త్వదీయ కామకో
ల్లాసము కావ్యకల్పక విలాసము గాదొ? రసాలసాసవో
ద్భాసిత మైన నీతనువు పల్లవకోమల వాఙ్మయప్రసూ
నాసవమైన పుష్పఫలితార్థము నీకవనమ్ముటమ్ములన్.

హాసకంకణము

సొమ్మసిలంగ వాలుగనుసోనలతేనెల దెప్పిరిల్లి నె
త్తమ్ముల తావులం జిదిమి తక్కెడపాలొనరించుచున్న చం
దమ్మును దోచు చెక్కునునుదమ్ముల రాలిన హాసకంకణా
న్యమ్ములు వెన్నెలల్ బొదవు నట్లగుచుండగ దమ్మిరేకలన్.

తేటిమూకలు తమ్మి పోరాటములకు
గడగికొన్న విశ్వహాసకంకణములైన
చంద్రజారత్వసర్వసూచకములందు
తమ్మితేనెలనె ముఖపద్మగతు లాని.

మధురగానము

మమ్ము విలపించు దుఃఖాబ్ధిమయము లెల్ల
మమ్ము వలపించు మధురగానమ్ము లగును
గానరవభోక్త మైన హృత్కమలమునకు
ప్రణయగాథలు భావాళిగణము గావొ?

సాహిత్యము - మనము - వికాసపద్ధతి

శ్రీ జమ్ములమడక మాధవరామశర్మగారు

ప్రణవముచే ప్రతిపాదింపబడు పరమాత్మ సాహిత్యపదముచే తెలియదగినది. ప్రణవము నుండి పెలువడిన వేదములు, శాస్త్రములు, పురాణములు, ఇతిహాసములు సకలమగు వాఙ్మయమును సాహిత్యమే. కాలక్రమమున సాహిత్యపదముయొక్క అర్థము సంకుచితమైనది. వర్ణనలు అధికముగాఉన్న కథానిబంధనము సాహిత్య మయినది. ఇప్పటివిధానములో ప్రకృతిని అనుసరించుట, పంచభూతముల తత్త్వకథనము, అష్టాదశవర్ణనలు, రాజకీయ సంబంధము, దైశికప్రజ్ఞను కలిపికొనుట మొదలయినవి సాహిత్యములో చేరినవి. సకల తత్త్వములు సముల్లాసము పొందినవి. మహాకావ్యమే సాహిత్యమని కొందరు తలచినను కాలక్రమమున వర్ణన తగ్గినా, లేకపోయినా, చిన్నకావ్యాలుకూడా సాహిత్యమైనవి. తుదకు పిట్టకథకూడా సాహిత్యమే.

ఆత్మస్వరూపమును ఉపదేశించు సాహిత్యమే శాస్త్రము. ఇతరములు ఇట్టివికావు. హృదయధర్మాలను వికసింపజేసి ఆత్మతత్త్వమును జెప్పుట సాహిత్యముయొక్క అవగతధర్మము. ఇది జేనియందున్న అది సాహిత్యము. దీనిలో వేదశాస్త్రములు, పురాణేతిహాసములు, కళలు, సర్వమును కూడి యున్నవి. క్రాంతా సమ్మిత మగుటవలన గొప్ప ఉపాసన ఉన్నదని భావము. అసలుసాహిత్య మాత్మసమ్మితము. సాహిత్యమొక దర్శనము. ఇందలి శబ్దార్థములు శివశక్తులు. "వాగర్థా" అని స్తవముచేయు కాళిదాసు శివశక్తి సమరసాకారత్వము సూచించుచున్నాడు. ప్రవృత్తినివృత్తులు దీనిలో ఐక్యము పొందినవి. ప్రత్యభిజ్ఞాసంప్రదాయము సాహిత్య దర్శనమునకు మూలము. కావ్యములో క్రాంతోత్త్వసమారోపము విప్లవరూపమయినప్పటికి స్వరూపసంపాదనము చేసినది. కావ్యాలాపములను విడువవలెనను వాదము కావ్యదూషకము కాదు. వేదాదిరక్షణ పరము. కావ్యములేకపోతే జగత్తు అంధకూపాన పడిపోయేది. సుకుమారదర్శనము నశించెడిది. రసానుభూతి ఉండెడిదికాదు. నిషేధరూపముగా వేదము తత్త్వమును బోధించునట్లు సాహిత్యము నానారూపముగా తత్త్వబోధ చేయును. అవినీతి సహృదయునకు భాసింపదు. సాహిత్యములో అవినీతి లేదు. అవినీతి ఉన్న, సాహిత్యము కాదు.

సహృదయుడు సాహితీనాథుడు. ప్రజ్ఞాయోగిరసానుభూతిలో ఆతనికి సవికల్ప సమాధి ఉన్నది. ఆఅఖండప్రమాత అన్నిటినీ సాధారణీకరించుకొనగలడు. ఆ విశిష్టభోక్త సర్వసంస్కారపరిపూతుడు. పాండిత్యైదగ్ధ్యతోభిక్షుడు. అతడు రసభావమధురమూర్తి.

ఇప్పటిజగము మారినది. సామాన్యులు అధికులయినారు. ఉత్తములు పతితులయినారు. మంచిసాహిత్యమునకు అపహాసన మధికమయినది. ఇపుడు భారతీయ సాహిత్యమును తెగడుట యుక్తముకాదు. ఈ మహాప్రగతిలో దరిలేదు, దారిలేదు. యువకులకు దినదిన వ్యాపారములలో సాహితీసేవకు తీరికలేదు. స్టాండర్డు తగ్గుట దేశపతన హేతువు. మంచిసాహిత్యము దేశప్రభావమును బోధించగలదు. ఇదియే దేశకళ్యాణము. ఇప్పటి కాలములో వ్రాయువారికి వ్రాయించువారికి గౌరవింపబడువారికి గౌరవించువారికి సరియగు సాహిత్యము చక్కగా తెలియదు. ప్రజ్ఞతగ్గినది. సహృదయులు విరళమైనారు.

సాహిత్యము లోకమును అనుసరించరాదు సాహిత్యమును లోకమే అనుసరించవలయును. పెయింటింగ్ పోటుమాటలు మనకు రాకూడదు.

ఇప్పటి ఈ కాలములో సాహిత్యమందు భాషా సంఘ విషయములు విశేషావకాశమును పొందుచున్నవి. సంస్కృత సాహిత్యముతో ఆంధ్ర సాహిత్యమును అలంకరించాలి ఇంకను ప్రాంతీయభావములతో, జాతీయ భావములతో, విజాతీయ భావములతో. విదేశీయ భావములతో భూషింపజేయుట అవసరమేకాని తెలుగు నుడికారము తెలుగు జాతీయత పోరాదు. భావబంధురత భగ్నము కారాదు. సంస్కృత సంబంధము తెలుగులో బాగా అవసరము. అనువాదమని భయపడితేహాని. తమతమ సంఘాభ్యుదయ సంపత్తికి దూషణ తిరస్కారములు లేకుండునట్లుగా బ్రాహ్మణులు మొదలగు వారు సంఘసాహిత్యమును నిర్మాణించుట ఆవశ్యకము. పొట్టకూటిసాహిత్యము అనుచితముకాదు కాని అదియే పరమార్థము కాదు. స్త్రీలకు తగిన సాహిత్యములేదు.

(5 పేజీ చూడుడు)

బౌద్ధయుగమునాటి భారత దేశపు ప్రజల ఆర్థిక వ్యవస్థ-

శ్రీ చావరాల సత్యనారాయణరావు—బి. ఏ., బి. ఇ. డి.

2

భారతీయునకు సైతికస్థితిమీద వున్నంత మోజు మానవుని ఆర్థిక స్థితిమీద వుండదు. కనుక గుణము ప్రధానముగాని కులము ప్రధానముకాదు అను సామెత కలిగింది. మనము స్థూలముగా ప్రాచీన గ్రంథాల్ని పరిశీలించిన తను విషయసముచ్చయము ప్రజల ఆర్థిక స్థితిని తెలుపునది దొరకదు. సైతిక సంబంధమును, మతసంబంధమను విషయాలు చాలా దొరుకుతవి. ప్రాచీన భారతదేశ పాళీగ్రంథాల్ని, ఇతర గ్రంథాల్ని సూక్ష్మంగా పరిశోధిస్తే ప్రజల ఆర్థికస్థితికి సంబంధించిన విశేషాలు విరివిగా ప్రస్ఫుటమౌతాయి.

ఒకటి విచారిస్తే ప్రాచీన భారతసీమయొక్క ఆర్థిక వివరణను గూర్చి ఇంతవరకు ఏచరిత్రకారుడు తలపెట్టివుండలేదు. భారతదేశముయొక్క ఆర్థికచరిత్ర రాసిన ఆర్.సి. దత్తు మొదలగు ప్రముఖులుకూడా యీ విషయాన్ని విస్తరణ మొనర్చి సాకల్యమైన తీరులు చూపలేదు. విదేశరాయసగాండ్రు ఈ విషయాన్ని గూర్చి చాలా వరకు తలపెట్టలేదు. ప్రొఫెసర్ జిమ్మర్, డాక్టరు ఫిక్కి, ప్రొఫెసర్ హాప్కిన్సు ప్రభృతులు వేదాల్ని, జాతకగ్రంథాల్ని, పురాణగ్రంథాల్ని ఆధారపర్చుకొని ఆర్థిక చరిత్రను క్రోడీకరించ ప్రయత్నాలు సలిపారు. వారికితగు అవకాశాలు దొరకినవికావు. ఇప్పటికికూడా చరిత్రకారుడు ప్రయత్నిస్తే ప్రాచీన భారతదేశ ఆర్థిక చరిత్రను చక్కగా రాయడానికి పూనుకొనవచ్చును. అయితే ఒక్క విషయం. ఎక్కువగా భారతీయ గ్రంథాల్ని పరిశోధించుచూస్తే, మహత్తమవిషయాలు బయటపడుతై. వాటిమీద ఆతడు ఆధారపడివుంటానికిసమ్మతించాలి. ప్రస్తుతము మేము రాసే విషయాలు కూడా చాలావరకు భారతీయగ్రంథాల్ని ఆధారపర్చుకొనే రాస్తున్నాము. అకటచట మాత్రము ఆంగ్లగ్రంథాల్ని కొన్నిటిని ఆధారముగా తీసికొనవలసి వచ్చింది.

మగధరాజైన అజాతశత్రువు బుద్ధదేవుని జూడవచ్చి, యీకింది విధముగా ప్రశ్నించెను. "ప్రపంచాన్ని విసర్జించి, మీతో కలిస్తే మాకు వచ్చే లాభ మేమిటి? మావటివాడు, రౌతు, రథచోదకుడు. విలుకాడు, భాగిసలు పాకనిపుణులు, మంగలివాళ్లు, నాకరులు, సుగంధవస్తువులు, తయారుచేసేవారు. పుష్పలావికలు, రజకులు, నేతగాండ్రు, బుట్టలు అల్లువాండ్రు, పన్నీరువాండ్రు, గుమాస్తాలు, కాతాలు రాయువారు, తనిఖీచేయువారు మొదలగువారు వారివారి వృత్తులవల్ల జీవనోపాధిని సంపాదించుకొనిరి. సుఖముగా కాలక్షేపము చేస్తున్నారు. నీమతములోకలిసి, నిన్ను అనుకరించుటవల్ల అట్టిసుఖ మేదైనా లభించునా?" రాజుయొక్క ప్రశ్నలో ఒక్క విషయం మనకు బాగా విశదమౌతూంది. ఆరోజుల్లో ప్రజలు ఏయేవృత్తులు అవలంబించేవారో తెలుస్తూవున్నది. పైనరాసిన వృత్తులుకాక సైన్యంలో తొమ్మిది వివిధములైన వృత్తులు అవలంబించినవారుండేవారు. ఆవృత్తులగూర్చి తెలిసికొనుటకు కొంతకాలము మనకు పడుతుంది. ఆవృత్తులు సైన్యానికి సంబంధించిన వృత్తులు.

ఈ 25 వృత్తులుకాక ఇంకా అనేక వృత్తులవల్ల జీవించేవారుండేవారు.

(1) అడవులలోని కర్రల కొట్టి, దూలములుగాను పలకల కర్రలగాను కోసి గృహములు నిర్మించువారుండేవారు. వారు వడ్రంగి పనిమాత్రమేకాక అనేకములను కర్రపనులు చేసేవారు. నావలు నిర్మించేవారు. బండ్లు నగైరాలు చేసేవారు.

(2) లోహపు పనివాండ్రుండేవారు. ఇనుముతో అన్నిపనిముట్లు చేసేవారు. కత్తులు, నాగలికర్రులు, గొడ్డళ్లు, చాకులు, యుద్ధపరికరాలు, రంపాలు మొదలుపనిముట్లు తయారుచేసేవారు. నేటినూడులకన్న మిసల స్వల్పమగు నూడులు మొదలుసవానిని ఇనుముతో, బంగారముతో ఇతర లోహములతో బహుచక్కగా ఏర్పాటుచేయబడేవి.

(3) రాతితో కొందరు పనులు చేస్తూవుండేవారు. పెద్దపెద్ద వసతులకు మెట్లుగా రాళ్లనుకొట్టి సరిచేసి ఏర్పాటు చేసేవారు. ఇండ్లకు రాతిస్తంభాలే ఎక్కువగా వాడేవారు. పెద్దపెద్ద కోనేళ్లు తవ్వించి, వానిలోనికి సోపానములుగా రాతిపెట్లు నిర్మించేవారు. అతిపైపుణ్యంతో తళతళలాడే రాతివస్తువులు చాలా తయారులోవుండేవి. ఇట్టివి శాక్యతోపులో కొన్ని బయటపడ్డాయి.

(4) ఇప్పటి సాలివాళ్లవలె నుండ్లు మాత్రమేనేసి మిన్నకుండేవారుకారు ఆనాటి నేతగాండ్రు. విదేశాలకు వ్యాపార కీత్యా రవాణాకు పనికివచ్చు అతిసుందరములైన వస్త్రాల్ని, తివాసీల్ని, దుప్పటిల్ని, తెరల్ని నేసేవారు.

ఆధారములు

(1) మనుస్మృతి 8-401.
(2) దమ్మపదము 3-84.
(3) మహాబోధివంశం 98.
(4) బుద్ధ జాతక కథలు 6-427, 3-365, 5-188, 2-127, 3-189.
(5) బుద్ధ అభిధామణగ్రంథం 1-283.
(6) వినయగ్రంథం 2-151, (4)-47, 61, 298, (1)-81.
(7) ఎకనమిక్ జర్నల్ 1901.
(8) రాయల్ ఏషియాటిక్ జర్నల్ 1901.
(9) అంగుత్తర 3-368, 4-127.
(10) సంహిత (బుద్ధ) 3-155, 5-51.
(11) సుద్దనిపాళి 1011-1013.
(12) డీఘ 1-222.
(13) మిలింద 127, 327, 369.
(14) శాసన వంశం 12 డా॥ మాచెల్

(5)తోలుతో చెప్పులు కుట్టేవారు. ఆనాటి ప్రజలు చెప్పులను మంచుకాలములోను, వర్షాకాలములోను వాడేవారు ఎస్కిమోలు అద్ది తోలుతో అనేకములను వస్తువులు నిర్మింపబడేవి.

(6) ప్రశస్తమైన మృణ్మయ పాత్రలు తయారుచేసి, అమ్మకానికి దొంతర్లు పేర్చి అమ్మేవారు.

(7) దంతపు వస్తువుల్ని తయారు చేయుటలో వాటినుండి నేటివరకు భారతదేశం ఘనతవహించింది.

(8) కలంకారీ వ్యాపారముచక్కనివుచ్చస్థితిలో వుండేది.

(9) లోహముతో చేసిన కొన్నినగలు ఇంకా భారతదేశంలోవున్నాయి. ఆనాటి చేత బహు ప్రశస్తమైనపని. ఆనాటి జువకాలు మొదలగు వస్తువులు నేటికింకా సజీవాలు.

(10) పల్లెకారివృత్తి భారత సీమలో బహు ప్రాముఖ్యమైంది. ఆంగ్ల చరిత్రకారులు భారతదేశవాసులుసంద్రములలోచేపలు పట్టుట యెరుగరు అని రాసిరి.

నదులలో మాత్రము వారు చేపలుపట్టగలరని రాసిరి. ప్రాచీన భారత గ్రంథాలు చదువుకూవుంటే భారతీయులు సముద్రములో కూడా బహుదూరం పోయి చేపలు పట్టినట్లు తెలుస్తూవున్నది.

(11) కసాయి దుకాణాలు చాలా వుండేవి. అది ఒక వ్యాపారం. బౌద్ధమతము విజృంభించిన పిదప కొంతవరకు కసాయి వ్యాపారం తగ్గింది.

(12) వేటకాండ్రు తరచుగా అడవుల్లోకి పోయి లేడి మొదలగు మృగాల్ని చంపి, ఆ మాంసమును అమ్మడానికి బజ్జలపై వైచుకొని గ్రామాలకు, బస్తీలకు వచ్చేవారు.

ఇచట ఒక్కవిషయం. భారతీయులకు అడవులుపెంచి, మేకలు, గొర్రెల్ని పెంచి మాంస వ్యాపారము చేయుట తెలియదని కొందరు విదేశ రాయసగాండ్రు రాసిరి. ప్రాచీనభారత గ్రంథాలుచూస్తే, ప్రత్యేకంగా అడవులపెంచి, మేకల గొర్రెల పెంచి. మాంసవ్యాపారం, వున్ని వ్యాపారము, దంతవ్యాపారం, తోలువ్యాపారం భారతీయులు విరివిగా చేసినట్లు నిదర్శనాలు కనబడుతున్నాయి. ఈ వ్యాపారాలు కులముతో సంబంధము లేకుండా అన్ని కులములవారు చేసేవారు. లాభముకొరకు వ్యాపారవృత్తికొరకు బ్రాహ్మణులు యీ వ్యాపారాలు చేసినట్లు దృష్టాంతములున్నాయి.

13. వంటసేవకులు, మిఠాయి మొదలగు తిను బండారాలు తయారుచేసేవారు కూడా. తమ నిపుణతను చూపేవారు.

14. మంగలిపనివాళ్లు తూరకర్మయేకాక, సుగంధ భోగవస్తువుల తయారుచేసేవారు. ధనవంతులు ధరించే రేలగుడ్డలు నిర్మించి అమ్మేవారు.

15. పువ్వులావికలు పూలదండల వ్యాపారం విరివిగా చేసేవారు.

16. నావికులు ఓడలపై సముద్ర వ్యాపారం సాగించేవారు. ఆరుసెలలవరకు సంద్రము పైనుండి విదేశవ్యాపారంచేసి, వర్షాకాలములోవచ్చేవారు. పైనరాసిన వ్యాపారాలన్నీ క్రీస్తుకు పెనుక 6వశతాబ్దాలనాటిమాట. క్రీస్తు పెనుక 3 వ శతాబ్దాలో హిందూమహాసముద్రములో భారతీయులు గొప్ప వ్యాపారం సాగించేవారని ప్రాచీనభారతీయ గ్రంథాలు నుడువుతున్నాయి.

17. బుట్టలు అల్లేవాళ్లు, చాపలుసేసేవాళ్లు. దాన్ని ఒకవ్యాపారంగా ఒకతీరునను సరించి నడిచేవారు.

18. శిల్పకారులు వారి చాకచక్యాన్ని విద్యయొక్క నైపుణ్యాన్ని వారిచేతలద్వారా

(4వ పేజి చూడుడు)

ఆంధ్ర సాహిత్యమున శతకకవుల స్థానము

శ్రీ జనమంచి సీతారామశాస్త్రిగారు

ఏలూరునందు జరిగిన ఆంధ్రసాహిత్యసభల సందర్భములో అనకాపల్లి మ్యునిసిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ జనమంచి సీతారామశాస్త్రిగారు ఆంధ్ర సారస్వతము-శతకకవుల స్థానమునుగురించి కావించిన ఉపన్యాససారాంశము.

సారస్వతమున శతకకవులకు స్థానము

ఆదేలనో గాని, ఆంధ్రసారస్వతమున శతకములకు శతకకవులకూ యున్న యుత్కృష్ట స్థాన మింతవరకూ సరిగ గమనింపబడలేదు. అది మనయాంధ్రుల దురదృష్ట మని చెప్పక తప్పదు. శ్రీ వీరేశలింగం పంతులు గారు కూడ తమ కవులచరిత్రయందు శతకకవుల నుదాహరింపనేలేదు. ఆంధ్ర వాఙ్మయమున కావ్యము లెంత ప్రధానస్థానము వహించినవో శతకమ్ములు గూడ అంత ప్రధానస్థాన మలంకరింప నర్హములై యున్నవి. నిజమైన ఆంధ్ర సారస్వతము శతకములే యన్నగూడ అతిశయోక్తి దోషము కల్గదని నాయభిప్రాయము. ఏలనగ, ప్రస్తుతము ప్రచారమునం దున్న ప్రాచీన, ఆధునికకావ్యసంచయములం దున్న కవిత్వమునకు, శతకములయందలి కవిత్వము, ఏవిధమున జూచినను, కవిసమయములం దేమి, చిత్రవిచిత్రరీతులం దేమి, అర్థ, భావగాంభీర్యములం దేమి, ఎందునను దీసిపోవు. ఒక్కొక శతకమును దక్షరులకు లీయదగినపద్యములు కుప్పలు తెప్పలుగ యున్నవి.

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారి అప్రతిమానసేవ

ఇట్టి శతక వాఙ్మయమును పునరుద్ధరించిన మహామహుడు, ఆంధ్ర సారస్వతమునకు అప్రతిమానసేవ జేసిన శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి నీ సమయమున దలంపకుండ నుండజాలను. ఆ మహనీయుడు తాను ప్రాచీన గ్రంథములచ్చువేయించియు, కవుల పండితుల నాదరించియు, తమ ఆంధ్రపత్రిక, భారతీ పత్రికల ముఖంబున వారి వ్రాతలు లోకము నెదుట బెట్టియూ, ఆంధ్ర సరస్వతీదేవి కొనర్చిన అత్యుత్తమ సేవ నాంధ్రులెన్నడూ మరవజాలరు. శ్రీ పంతులుగారికి శతకములయం దున్న అభిమానము ప్రేమ యపారము. వారి శతకములన్నిటినీ సంగ్రహించి, సంపుటములుగా అచ్చువేయుతలంపుతో ప్రారంభించి 3 భాగములు ఒక్కొక్కటి 20 శతకముల చొప్పున అచ్చువేయించి, ఆంధ్ర సారస్వతమునకు మరపురానిసేవ జేసిరి గాని వారు దలపెట్టిన కార్యము పూర్తి గాకుండగనే, వారు పరమేశ్వరసాన్నిధ్యము జేరుట ఆంధ్రులయూ, ఆంధ్ర సారస్వతముయొక్కయూ దురదృష్టముగాక మరేమి?

ఇటీవల ఆంధ్రపత్రిక 'వ్యాఖ్యలు-విమర్శలు' అనుశీర్షికయందు ఆంధ్రవాఙ్మయమునం దుత్తమతమములైన పద్యము లని రెండుపద్యములు నుదాహరించిరి. ఆరెండునూ ఆంధ్రశతకములలోనివే యగుట శతకముల యుత్కృష్టతను జెప్పకయే జెప్పుచున్నది.

అన్నింటికన్న శతకముల యుత్కృష్టతే వాటియందలిభక్తిరసమే. భాషకొర కితర కావ్యముల జదివినను, భక్తికొరకు శతకములే చదువవలెను. కవిత్వముయొక్క పరమగమ్యమేది? భగవత్సాన్నిధ్యము చేరునట్లు మనుజునికి సాయపడుటయేగదా? ఈ విషయములో శతకములే యితర సాహిత్యము కన్న మిన్నయని నిస్సంశయముగ దెలుపవచ్చును.

ముద్దు లొలుకు సరసపదజాలముతో నిండినకవిత్వమునకు శతకములు గనివంటివి.

అలుకా? పిల్వగ బల్కవేమిది
పరాకై యుంటివా లేక బీ
దలమాటల్ జెవినాటవా
సెనరులేదా కాక కార్పణ్యమా
బలుహా ప్రోచుట కెవ్వరున్
మనవిదెల్పంజాలరా తీరదా
తెలియంజెప్పు బిరాన సెందుకిక సం
దేహంబు సీతాపతీ!

ఇట్టి పద్యము లాంధ్రసాహిత్యమునం దెన్నియున్నవి. ఒక్కొక్క శతకమునందున్న చిత్రవిచిత్ర కవిత్వమును, అర్థగాంభీర్యమును భావగాంభీర్యము మన తన్మయుల జేయును. అట్టి శతకములలో ధూర్జటి కవికృతమైన శ్రీ కాళహస్తీశ్వర శతకము వెంకటి. "నీలకలిగె నీఅతులితమహిమ" అని శ్రీ కృష్ణదేవరాయలచే ప్రశంసింపబడిన కవిత యిదిగాని, మహాకవిధూర్జటియూ, తన కవిత్వమంతయూ, భగవంతుని దెలిపికొనుటకు వ్యర్థమని తెల్పి తన అజ్ఞాన మంగీకరించినాడు.

"ఏలీలన్ నతియింపవచ్చు నుపమోత్ప్రేక్షోత్ప్రేక్షల వ్యంగ్య శబ్దాలంకారవిశేషభావముల కలఁ-గాదైనదనీరూపమున! జాలుంజాలు, కవిత్వముల్ నిలుచునే సత్యంబు వర్ణించుచో! చిల్లంపరుగాక, మాదృశకవుల్ శ్రీ కాళహస్తీశ్వరా॥ తన అజ్ఞానము నీకితిగా నంగీకరించుటయే జ్ఞానమునకు మొదటిసోపానము.

పద్యరాజములచే నిండియున్న ఆంధ్ర శతకముల నెందరాంధ్రులు చదువుచున్నారు? పూర్వము బాల్యదశలోనైన బాలబాలికలకు కొన్నిశతకములయందలి పద్యములు కంఠస్థము జేయించెడివారు. నేడు పాఠ్యపుస్తకములలోనుండి శతకము లంతరించినవి. ఇట్టి మధురపద్యములను ఆంధ్రు లెల్లరూ, ఆ బాలగోపాలము, స్త్రీలు, పురుషులు కంఠస్థము జేసినవాడే ఆంధ్ర సరస్వతి సంతోషించును. నిజముగా ఆంధ్రభామరాని యాంధ్రుడు జీవించియుండిన నిరర్థకము.

నిన్న జరిగిన మహాసభయందు కవిత్వమునకు నేడాదరణ గల్గుటలేదని కొందరు మహాశయులు వాపోయిరి. ఆంధ్రకవులకీ దుస్థితి నేడు బుట్టినది గాదు. మహాకవి ధూర్జటియే తన శతకరాజమం దొకచోట,

"వేధన్ దిట్టగరాదు గాని, భువిలో
విద్వాంసులన్ జేయనేలా, ధీ చాతురి
జేసె, జేసినసులా మాపాట నేబోక,
క్షుద్బాధాదుల్ కలిగింపనేల, ఆదికృత్యంబైన, దుర్మార్గులన్! ఛీ, ధాత్రీతల
శేయనేటి కకటా, శ్రీ కాళహస్తీశ్వరా"

అని దురపిల్లినాడు. తాసెట్టి దరిద్రావస్థలో నుండి ఈ పద్యమును వ్రాసెనో అట్టి అవస్థలో వ్రాసినను, పద్యమెంత రసభరితముగ యున్నది.

ఆంధ్రనాయక శతకము

నేడితర శతకములంత ప్రచారములోలేని, అత్యుత్తమశతక మొకదాని నిట జెప్పకుండ నుండజాలను. అది కౌసుల పురుషోత్తమ కవియను భట్రాజువంశమునకు జెందిన కవి వ్రాసిన 'ఆంధ్రనాయక శతకము'. ఈకవి శ్రీ కాకుళల నివాసి (కృష్ణాజిల్లాలో). బమ్మెరపోతన జన్మించి యుండనిచో భాగవతమును దెలిగింపగల మహాకవి యితరు డెవడైన ప్రభవించి యుండెనాయని యొకరు ప్రశ్నింపగా కౌసులపురుషోత్తమకవియే యిందులకుసమర్థుడనదగునని, శ్రీ తిరుపతి వేంకటేశ్వరకవుల చే నుడువబడిన ఈ మహాకవి రచించిన ఆంధ్రనాయక శతకము ప్రతి ఆంధ్రుని జిహ్వాగ్రమం దూయండి తీరవలసినదే. కవి ఏ వర్ణమునకు జెందిన నేమి. భట్రాజు కులమునకు చెందిన పురుషోత్తమ కవి, విశ్వబ్రాహ్మణుడగు రుద్రకవి, కుమ్మరి మొల్లవంటి కవు లే వర్ణమునకు జెందినన్నేమి. వారి మధురకవిత శాశ్వతము గదా.

పురుషోత్తమకవి రచించిన
"జీవిని జీవి భక్షింపఁజేసితి వింతె
కొనిపెట్టినావె చేతనుల కెల్ల
చేసినంత భుజింపజేసినా వింతెగా
కెక్కువ యెవ్వరి కిచ్చినావు
కర్మసూత్రంబున గట్టి త్రిప్పెదవుగా
కిచ్చనొక్కని బోవ నిచ్చినావె,
వెసబృథక్పృథుల వేఱుపెట్టితివిగా
కందరకై కమత్య మిడినావె.
తెలిసె నీరక్షకత్వంబు దేవదేవ
వేరె గతిలేక నిన్ను సేవింపవలసె
చిత్రచిత్రప్రభావ దాక్షిణ్యభావ
హితవిమతజీవ, శ్రీ కాకుళాంధ్రదేవ.

తరువాత ముఖ్యముగా పేర్కొనదగిన వాడు గోకులపాటి కూర్మకవి. ఈ కవి, సింహాచల దేవాలయమును తురుష్కులు ముట్టడించి, కొల్లగొట్టునపుడీకవి యాదృశ్యములవలోకించి, ఆ హృదయవిదారకదృశ్యముల దన కవితాలేఖినితో జిత్రించినాడు. ఇచట చిత్రించినాడని యతిశయోక్తిగ నుడువుటలేదు. అతనిపద్యము లన్నియూ, కవితాచిత్రములే.

"ఆభీర గృహముల ఆరగాగినపాల
మీగడల్ వడి దిగ్రమింగగలవు
తెల్లియిచ్చిన చల్లి తగబ్రహ్మనచ్చిన
వెనుకజూడగ వేగ విచరగలవు
రాధికా మధురాధురామృత ధారలు
గుటుకు గుటుక్కున గ్రోలగలవు
భక్తులందరు తిరుపణ్యారము లొసంగ
జెలగి లోలోన భక్షింపగలవు
కాని యవనుల పై వడిబూనలేవు
కబళమున నోరుదెరతువు, కళ్ళెమున్న
మోముద్రిప్పు హయగ్రీవమూర్తి వహహా!
వైరిహరరంహ, సింహాద్రినారసింహ.

ఈపద్యమందు కవి తన చాతురి నెట్లు జూపించెనో జూచిన దిగ్భ్రమ గల్గకమానదు.

ఆధునిక శతక కర్తలు

ప్రాచీనులమాట? యట్లుంచి, ఆధునికులలో గూడ యుత్తమ శతకకర్తలున్నారు. శ్రీతిరుపతి వేంకటేశ్వర కవులలో, వేంకటశాస్త్రుల వారు రచించిన కామేశ్వరీశతక మాంధ్ర వాఙ్మయమందు శాశ్వతస్థానము సంపాదించుకొనిన దనినసందియ మేమి.

తెనుగుతల్లి వ్యాసావళి

కుటీరంలో వికృత స్వరూపం

జొన్నలగడ్డ సత్యనారాయణగారు

కాననమున కార్చిచ్చు చెలరేగినదికదా! మంటలు చిమ్ముకొండెపై గల కోయకుటుంబమును చదువరులు చూచినారు. చిచ్చు ఎట్టిదైననేమి? మంట లెట్లు విజృంభించినన్నేమి? దృశ్య మెంతభయానకమై చూపట్టిన నేమి? ప్రకృతి ఖేలన మెట్టి బీభత్సమును ప్రదర్శించిన నేమి? నిశ్చింతతో నిర్భయముతో గోచరించిన కోయకుటీరమందలి ప్రాణులు మాకెంతేని ధైర్యమును చేకూర్చినవి. మూడేండ్ల బాలుడు చిదానందయోగివలె గోచరించుచుండ మా గుండెలు దడదడలాడక అద్భుతభావముల నాకర్షించుకొనుచున్నవి. అద్భుతభావమున ఆకర్షణశక్తి కలదు కదా! అబ్బురపడగల మనసు ఎన్నడును వెనుకంజవేయదు; జడమతి వలె బంధనిద్దురయందు మొండియై పడియుండదు. అది విహంగపతివలె ఊర్ధ్వలోకమున విహరింపగలదు. మహోత్కృష్టాశయమును శ్రీ విష్ణువు జేసికొని మురియును. ఈ భావమున ప్రశంస అంతర్భూతమై యుండును. దీనిని పుట్టించిన దృశ్యమందును, గుణమందును లీనము కావలె - నను ప్రత్యాశ అంతర్వాహినివలె నిండు వెలయును. ఉదాత్తాశయ సిద్ధిని చేకూర్చు శక్తి యిందు కలదు. జిజ్ఞాసువులను, యాత్రికులను, మముక్షువులను, ముక్తిదూతలను భాసుర గమ్యస్థలముల దెస పురికొలుపునది యద్భుతభావమే కదా! ఇది జిజ్ఞాసను పుట్టించుచుండ, ముందంజ నిడి పురికొలుపుచుండ హృదయమున భయసంశయములకు తావల మెట్లు లభించును? ఉజ్జ్వలమైన దృష్టాంతము కనులెదుట వెలయునప్పుడు అపూర్వధృతి సాహసములు మన హృదయములందు ప్రవేశించి మన ప్రవర్తనమున నవ్యతేజస్సును నింపి అసాధ్యములని యెన్నబడిన క్రియలను సుసాధ్యము లొనరింప వా? కోయ బిడ్డను చూచిన ప్పుడు మా హృదయములు ధైర్యోత్సాహభరితము లైనవి. కొండజేరి, దృశ్యపరిశీలనము జేయవలెనను మక్కువ మా చిత్తములలో తలయెత్తినది.

మూర్తీభవించిన ధృతియట్లు కొండసీమయందలి నిసుంగ అగపడెనంటిని. ముసలిపండు ప్రబోధముకంటె శిశువు దృష్టాంతమే ఘనతర మైనది. ఉత్కృష్టప్రబోధమునకును ఉదాత్త దృష్టాంతమునకును, ఘనతరభావశబలతకును, మహిమోపేతక్రియాసఫలతకును రంగస్థలము వనస్థలి. ప్రతికూలభావములసమన్వయమును పరస్పరముగ విరుద్ధము లనియు, విపరీతములనియు, విచిత్రములనియు నెన్నబడు బహుభాంశముల సన్నివేశమును కాంతారవాతావరణమున సన్నిహిత సంఘటనములై యొప్పును. భయదవన్యపశువులకు ఆలవాలమైనస్థానమే ముని సింహులనిలయమైనది. క్రూరమృగగర్జనలతో ప్రతిధ్వనించు ప్రదేశమే 'మునివనసామ్రాజ్య మోహనకారిణి' యైన సౌందర్యమునకును, ప్రశాంతికిని సదనమైనది. చెప్పనేల? ఉత్కృష్ట మానవసంస్కృతి ఇందే యుదయించి దిగంతముల నంటినది.

క్రమక్రమముగ వాతూల విజృంభణము ఉపశమించినది. నిప్పులు చల్లారలేదు. కాని చెలరేగుచుండిన అగ్నిహోత్రుడు శాంతి వహించినాడు. ఉత్కృష్టాశయసిద్ధికై ప్రశాంతభావమున ఆత్మాహుతి గావించుకొను వీరులవిధమున తమశాఖలు చలింపక సహనముతో నగ్నికీలలకు వశమైనవి. ఆహా! భూరుహప్రకృతి ఎంత దొడ్డదియో! మనసు నలరించు చల్లందనమును, శీతపవనమును వృక్షము ప్రసాదింపదా? పెక్కురీతుల మానవుని దనుపు ఫలపుష్పముల నది యొసగదా? కనువిందొనరించు దృశ్యమును ప్రదర్శింపదా? చెవులకు పండువుచేయు గీతకలాలపించు శకుంతములకు తన సాంద్రపర్ణములందు సదనము నొసగదా? రాళ్లుపడినను, గొడ్డలిపేటు పడినను, రంపము కడుపు తఱిగినను, చిచ్చుముట్టినను ప్రతిఘటింపక ప్రశాంతభావమున నది ఆత్మార్పణ మొనరించుకొనును. ధరాజము కావున ధరిత్రికి గల సహనశాంతుల నది యలవరుచుకొనినది. భూజమును చూచినపుడును, తరుతలమున నధివసించినపుడును ఎవ్వాని మనసు పరితోషస్పర్శ నందదు? ఎవ్వానిహృదయమున స్వర్గము తప్పటడుగు లిడదు?

కల్పకమునుతరువు నాశ్రయించియే నిలింపులు తమకోర్కుల నందుచుందురు. కవులును ముసలును కుజముల నాశ్రయించియే మనన భావన బలములను పడయుచు, ప్రాప్తలాభముదితహృదయు లగుచుందురు.

అగ్నివిజృంభణము అణగినపిదప అంబరమున వెలసిన రక్తాభ క్రమక్రమముగ నదృశ్యము కాదొడగినది. వింటిమోము నల్లబడినది. కెంపుకాంతిని కారుమబ్బు కబళించినట్లు తోచినది. కొన్నికొన్ని గడియలలో పరిసరదృశ్యము వేర్వేరువింతరూపులు దాల్చుచుండుటచే నేనెంతో యానందించితిని. ఈరీతి ప్రకృతిలీలలను విలోకించుటకు జీవితమున తరుణములెన్ని లభించును? పిసినిగాటి నావ నాటికి పోరాదనియే వాంఛించితిని. నాటి యామిని నాశ్రయించిన, శైలసాత్రామజ్యమున నెట్టి వింతల నది చూపునోయనియు, అంతరంగమున కెట్టి విజ్ఞానభిక్షను పెట్టునోయనియు, హృదయమున కెట్టి యను-భూతిని ప్రసాదించునోయనియు, జీవితము నెన్నిరీతుల ధన్యమొనరించునోయనియు తలపోసితిని.

పర్వతదృశ్యమునకు కనులప్పగించియే చలింపక పడవపై కూర్చునియుంటిని. నాయుద్దేశమెరిగి కాబోలును వాటునీటిపై జలయానము మెల్లగానే పయనించుచున్నది. ఇంచుకసేపు కడచిన పిదప బోయసోదరులు, "అయ్యా! మాయిళ్లుదగ్గరలోవున్నవి. దిగిపోతాము." అని నాతో పలికిరి. వారితో కలిసిపోయి, శేషించిన నిశీథమును కొండసీమలో వారి యింటగడపవలెనని మిక్కిలి మక్కువపడితిని. నా యుద్దేశమును నావికులకు తెలిపి, "పడవనొడ్డునకుపట్టింపు" డని వారితో చెప్పితిని. వారట్లేకావించిరి. మేము వచ్చువరకు నదీతీరమందే యుండు మని పరమయ్యమున్నగు వారనిరి. నాతో తామును వత్తుమని పువ్వదంతుడును, తుంబురుశాస్త్రియును పలికిరి. శాస్త్రి నాతోవచ్చుట నాకిష్టములేదు. కొన్నిగడియలకుమున్నే నీటిగండమునుండి బయటబడినవాడు. ఉక్కిరి బిక్కిరియై మమ్ము తలక్రిందులుచేసినాడు. ఇపుడు తెప్పిరిలినుకొండమీది కెగబ్రాకి పైరానుపడి మరలనెట్టి విపత్తునాతడు నెత్తిమీదికి తెచ్చుకొనునోయని యడలితిని. నాతో రావల దని పెక్కుమారులు వానితో నొక్కి చెప్పితిని. కాని అతడు 'పనేమిరా' యనినాడు. "ఈకొండలును, యీయడవులును మీకు క్రొత్తలుకాని నాకు కావు. వీనినిచూచి మీరు ఆడలుదురేమో! అడలుపాటు నాలోనేకాదు, మాయింటలేదు; మాయూరి పొలిమేరలో నైనాలేదు" అనుగంభీరవాక్కు లుచ్చరించి తుంబురుడు తటాలున పడవమీదినుండి యొడ్డున కురికినాడు. ఈవిజృంభణమున వానికాలు విరుగునని యడలితిని, తీరమునుండి అతడు చరచర నడువదొడగినాడు. ఇక నేనేమి వచింతును.?

బోయసోదరులు వారితీసిరి. ఇరువురు అనుచరులనుకూడి వారి ననుగమించితిని. ప్రదేశము క్లిష్టమైయున్నను, బోయలకు పరిచితమగుటం వారి కది కష్టము గలిగింపలేదు. అలవాటుపొప్పున వారడుగులు వడివడిగ వేయదొడగిరి. అందందు అగ్నిశాఖలు అంధకారమును తరుముచున్నను, దట్టమైన డొంకలును, అనలస్పర్శ నెరుగని కొన్నికొన్నిచెట్ల జొంపములును చీకటుల కాశ్రయ మొసగినవి. కావున కొన్నియడుగులు వెలుతురులోను, కొన్నియడుగులు చీకటిలోను వేయుచు మేము నడువదొడగితిమి. కొండనుట్టలనడుమ నుండియే యింతవరకు బోయలుసాగి పోసాగిరి. కొలదినిముసములు కడచినపిదప వారొకగుట్ట నెక్కజొచ్చిరి. అది అందందు గోడవలెనున్నది. చెట్లును, రుప్పలును దానిపై దట్టముగ నున్నవి!

ఒక్కొక పర్యాయము నిప్పునకు దగ్గరనుండియు, ఇంకొకమారు దూరమునుండియు నడచుచు, చెట్లలోను, డొంకలలోను దూరుచు వచ్చిరి. ఇంతదనుక ధైర్యసాహసముతో నడుచుటలు జేసితిమి, కాని యిపుడవి తడబడదొడగినవి. గుండెలును దడదడలాడినవి. ఇంచుక నిలిచి యీ పయనమందలి యుద్దేశమేమని యోచించితిమి. పోయిపోయి కార్చిచ్చులోనో, పెద్దపులి పొట్టలోనో, డొంకలందలి పాముపుట్టలలోనో ప్రవేశించి మా బ్రతుకులకందు స్వస్తి చెప్పెదమేమో యని అడలితిమి. మార్గము చూచుచుండగా మరింత క్లిష్టమైపోయినది. కొండ మీది కెక్కుట కడుంగడు కష్టమయ్యెను. ముండ్లును, గతుకులును, పల్లేరుకాయలును, గరుకైన తీగలును వెలయుచున్నవి. తుంబురు శాస్త్రికి పాదరక్షులు లేవు. ఆ చోటున పాదరక్షులు ప్రాణరక్షలే కదా! "చచ్చానురా దేవుడా?" అని తన దస్త్రముతో ఆతడు చతికిల పడినాడు. మేము వాని సమీపమున నిలువంబడి పోతిమి. ఇక బోయలవెంట పోవుట అవివేక మని తలపోసితిమి. తిరిగిపోవుట కూడ దుస్సాధ్యమే! ఎన్ని తెన్నులో ఎన్నిలోయలో ఎన్ని వంకరలో ఎన్ని డొంకలో నలవలంకులంబును అగపడుచున్నవి. పోయిపోయి డొల్లపుచ్చకాయల వలె వానిలో దొరలవలసినదే! పడవలోని గ్రుడ్డి దీపము దూరమునుండి మమ్ము వెక్కిరించుచున్నట్లు తోచినది. కోయబిడ్డ సాహసమును, మునిసింహుల ధైర్యమును తలచుచు కొన్ని గడియలకు మున్ను పడవలో నేను గంభీరోపన్యాస మొసగుట నిక్కమే! ఉపన్యాసము తాలూకుసరకు పడవలోనే జారిపోయినది. ప్రస్తుతదృశ్య మధ్యమున నన్నును నా మిత్రులను ఒడుదొడుకులనడుమ ఆడలు పాటు దొరలింపసాగినది. ధైర్యము దెచ్చుకొనుటకై పెక్కు యత్నములు సాగించితిమి. ఉద్రేకభావపూరితము లైన పద్యములను—("జలనిధులింకుగాక, కులశైలములేడును గ్రుంకుగాక" "ఖులలై నాడు లక్కయిలుగాల్చి, విపన్నముంబెట్టి" "అమితోగ్రాటవిలోన గ్రుమ్మరు మహావ్యాళశార్దూల ఖడ్గ మదేభాదుల బట్టి దెచ్చి ఘనుడై" "నిటలాక్షుండిపుడెత్తితిచ్చినను రానీ" మున్నగు వానిని కంఠమెత్తి గద్గద్యకంఠముతో జంఝూటి, భూపాల రాగముల సమ్మేళనముతో నరువసాగితిని. "గాలిదయ్యంబులన్ నీరువాలంబునన్ జుట్టి శ్రీమన్నాంజనేయం ప్రసన్నాంజనేయం!" అని పువ్వదంతుడు విజృంభించినాడు. "అతల సుతల రసాతల పాతాళలోకములం జొచ్చి, సోమకాసురుని బట్టి మత్స్యావతారా! కిటకిట తోం తధికిణతోం తథాంకిణతోం" అని దశావతారములను భామావేషధారివలె ప్రదర్శింపబూని మాతుంబురుడు నేలగూలినాడు. ఈ యల్లరి విని యడవిమృగములు ఏమూలనుండియైన దుమికి మమ్ములను త్రుటిలో "గుటకాయస్వాహా!" చేయునని యడలి కిక్కురుమనకుండ జతికిలపడితిమి. తమ్మంటివచ్చు చుంటిమని తలచి చాలదూర మరిగి, మమ్ము నెక్కగానక మాకేకలు విని మరలివచ్చి బోయలు "అయ్యలూ! భయములేదు. రండి, ఇంక ఎంతోదూరము పోనక్కరలేదు." అనిరి. "వీరి మాటలు నమ్ముదుమా? నమ్మకుందుమా? తమ గుడిసెలలోనికి గొనిపోయి మనలను వీరు మట్టుపెట్టరు కదా!" యని కొండొకవడి భయపడితిమి. కాని "ఖద్దరుధారులు. గాంధి నామము నుచ్చరించువారు వీరిని శంకింపనేల? కోరివచ్చితిమి. కాని వీరు బలవంతముగా బరబర మనల నీడ్చుకొనిరాలేదు కదా!" అని వితర్కించుకొని, వారి వెంట పోవుటకై మేము నిశ్చయించితిమి. "నా కాళ్లు విరిగినవి. నేను కదలలేను. కాళ్లలో ముళ్లు విరిగినవి. నేను లేవలేను. ఈ యడవి చిచ్చులో నన్ను దహనముచేసి నాబూడిదను ఆపవిత్రగోతములో కలపండి." అని శాస్త్రి దీనముగా పలికినాడు. బోయలు నవ్వుకొని వానిని మెల్లగ నొకని తరువాత నింకొకడు మూపున నిడికొని నడువదొడగిరి. మరల డొంకలందును, చెట్లనుంపులోను ప్రవేశించిరి. ఏమియు బలంకక పువ్వదంతుడును, నేమును వారి వెనువెంట మంటలదాపుననుండి పోతిమి. కొంతసేపటికి పర్వతపార్శ్వమున మా కొకకుటీర మగపడినది. అందుండి ఏదియో వికృతస్వరము వినవచ్చుచున్నది. ఉలికిపడి "ఏమి! దైవమా?" యనుకొంటిమి.

బౌద్ధ యుగ మనాటి ఆర్థికవ్యవస్థ

(3వ పేజీ తరువాయి)

స్పష్టీకరించేవారు, గృహాలకు అలంకారాలు దిద్దేవారు, మగధరాజులు, కోసలరాజులు పనివారిని పిలిపించి గృహాలంకరణాలు దిద్దించేవారు. ఆనాటి శిల్పియొక్క తెలివి తేటలు చాలా అత్యున్నతముగా ప్రదర్శింపబడ్డాయి. క్రీస్తుపుతరువాత 7, 8 శతాబ్దాల అజంతాచిత్రాలు, 5వ శతాబ్దానాటి సిగిరి కొండయొక్క చిత్రాలంకరణగాని వీనిని త్రోసి రాజనిపించలేవన్న అతిశయోక్తి కానేరదు. సిగిరికొండ సింహళద్వీపములో వుంది. (సశేషము)

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

జూలై 28-వ తేదీమొదలు ఆగస్టు 3-వ తేదీవరకు వారఫలితాలు

ధరణం

ప్రత్తి, పట్టు, ఉన్ని

ప్రత్తి 29, 30, 1 తేదులలో ముగింపుధర కొంచెము హెచ్చుగాను 31, 2 తేదులలో కొంచెము తక్కువగాను ఉండవచ్చును. ఇతర తేదీలలో స్థిరముగా యుండును. క్రిందటి వారముకన్న మార్కెట్టు మందముకావడానికి అందువల్ల వ్యాపారులకు నిరుత్సాహము కలుగడానికి వీలున్నది. ఈవారములో కొంత ప్రత్తి విదేశములో పాడగుటవల్ల పైవారము ధరలలో యెక్కువ మార్పు ఉండవచ్చును. ఉన్నివెల క్రిందటివారముకన్న హెచ్చవచ్చును.

బంగారు

క్రిందటివారముకన్న మందముగ నుండి 1 తులమునకు 0-2-0 మొదలు 0-4-0 వరకు తగ్గవచ్చును.

వెండి

ఈవారములో 100 తులములకు 0-8-0 హెచ్చవచ్చును.

ఇనుము

ముడిసరకు ధరకన్న పట్టాలు, చీలలు ధర క్రిందటి వారముకన్న 10% హెచ్చు వీలున్నది.

వాటాలు-ఋణపత్రములు

ప్రత్తి, రబ్బరు, యంత్రముల వాటాల చెలామణి హెచ్చును. రంగులు, రసవస్తువుల వాటాలు నిలచియుండును. ఋణపత్రముల చెలామణి మందముగను.

నూనెసరకులు

నెయ్యి నూనెలధరలు నిలచియుండును. వేరుశనగలు, ఆవిశెలు కొంచెము హెచ్చి వారాంతమున కొంచెము తగ్గును. ఆముదాల ధర తగ్గును.

ధాన్యములు

గోదుమలు, పప్పు, క్రిందటివారమువలెనే. బెల్లము, చక్కెర, చింతపండు ధర కొంచెము హెచ్చును.

వర్షము

ఆంధ్రదేశములో అచ్చట ఖండవృష్టి కలుగును.

లగ్న ఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం.)

ఈవారంలో 2, 3 తేదీలలో తప్ప ఇతర రోజులలో మీ ఆరోగ్య ఆర్థికపరిస్థితులు చాలా తృప్తికరంగానే యుంటై. వ్యాపార ఉద్యోగాలయందు శ్రద్ధ, ఉత్సాహము కలిగి మీ పైవారివద్ద మెప్పుపొంద కలుగుతారు ప్రయాణం కలిగితే సౌఖ్యంగా యుంటుంది. 2, 3 తేదుల్లో మీకు మీ బంధువులతో అభిప్రాయభేదాలు కలుగవచ్చు. అజీర్ణంవల్ల ఆనారోగ్యంగా యుండవచ్చు. 30,31 తేదీలు నూతనయత్నానికి ప్రయాణానికి మిసుల అనుకూలం.

వృషభం

(కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో మీ గ్రహపరిస్థితులు చాలా అనుకూలంగానే యుంటై. కానివాండ్లు, ఋణదాతలు మిమ్ము తొందరకలిగించినా మీరు ఓర్పుతో మీకు అనుకూలంగా కార్యసాధన చేసుకుంటారు. ఉద్యోగవ్యాపారాల్లో మీ మేధాశక్తి ఇతరులకు అబ్బురం కలిగించవచ్చు. నర్తకులు, పాటకులు, ప్రేక్షకులను రంజింపజేయ కలుగుతారు. మీమాటలు, వ్రాతలు ఇతరులను ఎక్కువగా ఆకర్షిస్తై. 31, 1 తేదుల్లో శుభవర్తమానం రావడానికి వీలున్నది.

మిథునం

మృగశిర 3-4 పాదాలు. ఆరుద్ర. 1-3 పాదాలు.)

ఈవారంలో 30 తేదీ దాకా మీ ఆరోగ్యంలో కొంతమార్పు ఉంటుంది. జలుబు, అజీర్ణంవల్ల కొంత బాధపడవచ్చు. 31 నుండి ఆరోగ్య ఆర్థికస్థితులు ప్రోత్సాహకరంగా యుంటై. మీకు మీసోదరులకు యుండే అభిప్రాయభేదాలు చాలావరకు సర్దుబాటుఅవుతై. కాని భూఋణపరిస్కారాలు మీకు అనుకూలంకాకపోవచ్చు. 2-3 తేదులు ప్రయాణానికి అనుకూలం.

కర్కాటకం

(పునర్వసు 4పాదం. పుష్యమి ఆశ్లేష)

ఈవారంలో మీప్రయత్నాలు నెమ్మదిగానైనా మీకే అనుకూలం అవుతై. త్వరపడకుండా ఓర్పుతో నడుచుకోవలసిన పరిస్థితులు, కలుగుతై. ఋణపరిస్కారంల్లో జాగ్రత్త చాలా అవసరం. 28-29 తేదుల్లో మీమాటలు చూపుట ప్రేమ పూర్వకంగా యుంటై. శృంగారం, మీ సదృశ్యాలు మిమ్ము ఆకర్షించవచ్చు. 1-2-3 తేదులు తల్లికి ఆరోగ్యకరంకాదు. 29-30 తేదుల్లో నూతన యత్నానికి మంచిది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం.)

ఈవారంలో మీవ్యాపార ఉద్యోగపరిస్థితులు చాలా తృప్తికరంగా యుంటై. కాని మాటల్లో, లెక్కల పరిస్కారాల్లో 28-29 తేదుల్లో పొరబాట్లు కలుగవచ్చు. 3 తేదీ తల్లికి ఆనారోగ్యంగా యుండడానికి, డబ్బు చెలామణి తగ్గడంచేత విసుగుదలగా యుండడానికి వీలున్నది. బిడ్డల ఆరోగ్యం, భార్య ఆరోగ్యం అంతతృప్తికరం కాకపోవచ్చు. 31-1-2 తేదీలు నూతన యత్నానికి మిసుల అనుకూలం.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు
హస్త. చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో 28, 29 తేదుల్లో మీ ఇరుగుపొరుగువారితో లేనిపోని అభిప్రాయభేదాలు కలుగడానికి అపవాదుకు లోనుకావడానికి లేక డబ్బుచెలామణి తగ్గియుండడానికి చాలావీలున్నది. 30, 31 తేదీలలో భూవ్యవహారాలను జాగ్రత్తగా పరిస్కరించుకోండి. 1. 2 తేదీలలో జరిగేప్రయాణం లాభకరంగా యుండుటుంది. ఉద్యోగులకు, వైద్యోపాయవాదులకు అంతతృప్తికరం కాదు.

తుల

(చిత్త 3, 4 పాదాలు
స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో మీరు ఎంతోజాగ్రత్తగానే నడచుకో ప్రయత్నంచేస్తుయున్నా 1 తేదీ దాకా ఏదోఒక అడ్డంతగులుతూనేయుంటుంది. మీకార్యక్రమం ఆరోగ్యంసరిలేకకాని అనవసరకార్యాల్లో ప్రవేశించడంవల్లకాని తృప్తికరంగా పూర్తిగా నెరవేరదు. 30, 31, 1 తేదుల్లో ఆనారోగ్యానికి డబ్బుకక్కుర్తికి లేక అనవసరకర్చులకు వీలుకలుగవచ్చు. తమకార్యానుకూలానికి ఎందరోస్తుతింస్తారు కాబట్టి ఆమాటలకు చెవియొగ్గవద్దు. 28, 2, 3 తేదులు నూతనయత్నానికి అనుకూలం.

వృశ్చికము

(విశాఖ 4 పాదం అనూరాధ, జ్యేష్ఠ) 31,1,2 తేదులు తప్ప ఈవారంల్లో ఉద్యోగవ్యాపారాల్లో మీదే పైచేయిగా యుంటుంది. మీసలహామీదనే మీపైఅధికార్లు నడుచుకుంటారు. పైతేదుల్లోనైనా కొంచెం డబ్బు కర్చు కావచ్చు. అంతేకాకుండా సాగా బంధుమిత్రులతో కలసి మెలసి యుంటారు 29,30 తేదుల్లో తలవ తలంపుగా రాక నిలచియున్న బాకీలు వస

నూతనోత్తేజము ఆరోగ్యము ప్రసాదించును

"మహాశక్తిదాత" ప్రభావం - కాంగ్రెస్‌శిఫార్సు

(ఈ ప్రకటనను సాంతముగా పఠింపుడు)

"మహాశక్తిదాత" ప్రకటనలోని ప్రతివదము నిజమని ప్రజలకు నిర్ధారణచేసి చెప్పగలను. బాధపడుచుండు వారలను యీ ఔషధము వాడవలసినదిగా ప్రోత్సహింపవలెనని చదువరులకు శిఫార్సు చేయుచున్నాను.

—(కాంగ్రెస్, ఢిల్లీ)

పత్రికలలో టానిక్కుల అతిశయోక్తులనునమ్మి ప్రజలు ఆ ఔషధములకు ఆర్డర్లనిచ్చుచున్నారు. అనుభవపూర్వకముగా తెల్సుకొనినతర్వాత వారు శుద్ధమైన ఔషధములను కూడ నమ్మకుండిరి. అవి అతిశయోక్తులో లేక నిజమో నిర్ధారణచేయుటకు గాను, శాకూర్ దత్ శర్మగారు వారి "దేశవుపకారక్" అను వైద్యపత్రికయందు మూడు అమోఘమైన మందుల ప్రక్రియలను తెల్పువారికి రూ 1000 లు, ఒక యోగ్యతా పత్రికను పతకమును బహుమానముగా యొసంగుదునని ప్రకటించిరి. 25 సంవత్సరములైనను ఒక్కరును ఆ బహుమతిని పొందజాలకపోయిరి. తదుపరి, క్వాలీపర్వతముమీద నివసించు శ్రీ రత్నగిరి అను యోగి పుంగవుడు, ఒక పాలవానికి యిచ్చిన "శారీరక రసాయన" ఔషధము యొక్క ప్రక్రియ ప్రకటనను ప్రారంభించిరి. ఆపాలవాడు ప్రారంభాటున ఔషధము నంతయు ఒకే పర్యాయము మ్రింగెను. అందుకు ఫలితము, అతను ముదుసలియైనను, మూడు వివాహములు చేసికొనెను. శాకూర్‌దత్ శర్మగారు యీ శుభవార్తను భవల్‌పూర్ నవాబు మామయగు ఖలిఫా హాయత్ మహమ్మద్ ఖాన్ ద్వారా తెలుసుకొని మహాత్ముని యొద్దకు పోయి యీ ఔషధ ప్రక్రియను తెలుసుకొనగల్గెను. ఆదే "మహాశక్తిదాత" యను పేర యీ క్రింద కలదు. యెవరికైనను యీ వ్యాధిసమనంబుగాని దిసువ జాబుల యందుగాని నమ్మకములేనిచో, వారు మా హెడ్ ఆఫీసుకు వచ్చి చూడవచ్చును.

ఈ "మహాశక్తి—దాత"ను నాడినవారి జాబుల ఇందు ప్రకటించితిమి. ఈ "మహాశక్తి—దాత" లెక్కకు మించిన వ్యాధులను ఆనగా అతిమూత్రము; ఇంద్రియస్ఖలనము, నపుంసకత్వము, స్వప్నస్ఖలనము, ప్రతిశారీరక, మానసిక, ధాతుపుష్టి దౌర్బల్యములను, మత్తు, మూలవ్యాధులు, ఆకలిలేకపోవుట, కంటిచూపు తగ్గుట, ఉబ్బసము, దగ్గు, శైత్యము, రొమ్ముపడిశము, అకాలమున జుట్టుసెరయుట, కడుపునొప్పి, కాలేయపు జబ్బులన్నూ, స్త్రీలకు లుక్కోరియా మొదలగు మించిన వ్యాధులను అమోఘముగా నివారించి మంచి ఆరోగ్యమును, పుష్టిని చేకూర్చునని అందరు యేకగ్రీవముగా నుడివిరి.

వి. పురాన్‌పల్లంగారు- సియోన్: "మహాశక్తిదాత పూర్తిగా గుణమిచ్చునని ఋజువైనది." ఆర్. యస్. నందన్ గారు ఆఫ్రికా "ప్రపంచములోని మందులలో నిది సాటిలేనిది." సి. జి. కే. జైజూరాంగారు, బోలు: "మహాశక్తి-దాత యెక్కువగా వుపయోగకరమైన ఔషధము" కె. కె. దత్ గారు- రంగూన్ (బర్మా): "దీనిని వాడుటవలన 8 పౌనుల బరువు హెచ్చితిని. మూలవ్యాధులను అతిబలహీనతను నిర్మూలించినది. ఇప్పుడు నేను 10 సంవత్సరములక్రితము కంటెను చాలా ఆరోగ్యముగా నుంటిని." ఖాన్ బహదూర్ చౌదరీ ఖుషిమొహమ్మద్, కాశ్మీర్ సంస్థానపు ఎక్సు-సర్వరు: "మహాశక్తిదాతను వాడుటవలన, రొమ్ముపడిశెము మనోదౌర్బల్యము అంతరించినవి." యం. యస్. గోస్వామిపాట్యాల మునిసిపల్ సెక్రెటరీ: "దీనిని వాడుటవలన నాకు అతిమూత్రవ్యాధి పూర్తిగా నివారింపబడినది" నలినీకాంత చక్రవర్తిగారు, (డక్కా) శక్తి ఔషధాలయంలో ఆయుర్వేదాచార్య వారి సాల్ బ్రాంచి: "గనేరియా, ఇంద్రియస్ఖలనము, తదితర కాలేయవ్యాధులకు ఇది పూహాతీతమైన ఔషధము" యం. కృష్ణస్వామిరావుగారు మైసూరు: "ఈ అద్భుత ఔషధమును రెండుదినములు వాడుటవలననే నేను గొప్పశక్తిని పొందితిని" పి. ఆర్. జె. యస్. ఎ. యం. బి. యస్. ఇ. సూపరింటెండెంటు, పెరియర్ డాం. జాక్‌బిల్లా, మద్రాసు: "నాకు యిండియన్ ఔషధములయందు నమ్మకములేదు. గాని యీ ఔషధము వాడినతర్వాత నాలో కల్గినమార్పుకు ఎంతో ఆశ్చర్యపడితిని." సోహగజ్ రావు. గోదావరిసుంని "ఈ ఔషధము నాకాక్రొత్తశక్తినిచ్చినది. ఇది ఔషధము మాత్రమేగాదు, దేవునిప్రసాదము." శ్రీ సుప్రాజీ డిల్లీ "దీనిని వాడుటవలన నాకు అతిమూత్రవ్యాధిపోయినది. ఇప్పుడు నామూత్రమునందు చక్కెరలేదు." మెహర్సు, రాంబక్ష బాల్ముకంద భోపాల్, "ఈమందు, ప్రాణములపైన ఆశలువీడిన ఒకనిప్రాణము రక్షించెను." శ్రీ పీతాంబరదత్; గర్హ్వాల్: "నాకు సప్తప్రాణములు ప్రసాదించి యుండినను నేను యీ ఔషధమును తగినంతగా పొగడలేను. దీనిని తులం రూ 60- లకు అమ్మినను చవకయే అని చెప్పవచ్చును." ఆర్. యస్. గారు బరిల్లీ: "ఎన్ని మందులువాడినను గుణము కన్పించకపోవుటచే నావ్యాధి కుదురదని యెంచితిని కాని మీఔషధము, అతిమూత్రమును, తదితర బాధలను పోగొట్టినది. ఇప్పుడు నేను 20 సంవత్సరముల యువకునివలె యుంటిని. నిజమునకు "మహాశక్తిదాత" బంగారముతో సమానమైనది." మాంగ్‌నీర్‌నుండి నరసింగ మెహతాగారు "70 సం॥ముల వృద్ధత్వమునందు నాకు కష్టము, అజీర్ణము, కళ్లచూపు బాగుచేసినది." బంబాయ్ మోర్ గారు నవసరి: "దీనిని 20 దినములు వాడుటవలననే నాకు ఉబ్బసము, దగ్గుపోయినది." ఇ. కె. గోపాలకృష్ణన్ జిల్లాకోర్టు గుంటూరు: "నాభార్య చాలకాలమునుంచి ఉబ్బసముచే బాధపడుచుండెను. ఎన్నిమందు లిచ్చినను నయముకాలేదు, కాని మీఔషధరాజము ఈభయంకర వ్యాధిని నిర్మూలించినది." యస్. ఆర్. నంద్యాల, కర్నూలు: "నేను సిద్ధమకరధ్వజ ఇంక తదితర కలకత్తా కంపనీల మందులను వాడితిని. కాని ఏమియు లాభము లేకపోయినది. మీమందును 10 దినములు వాడుసరికి నేను 6 పౌనుల బరువు హెచ్చి ఎంతో ఆరోగ్యముగా నుంటిని." యస్. రామచంద్ర, హైదరాబాదు (దక్కన్) "ఎన్నిమందులు సేవించినను నయముకాని శుక్లనష్టము మీ మహాశక్తిదాత వలన పూర్తిగా నివారణయైనది." నటోర్ రాజు కార్యదర్శి శ్రీ ప్రమోదరావుగారు:- "ఈమందు వాడినందున నాతానికలో 14 పౌనులు హెచ్చెను. రక్తపుష్టి కలిగినది." డౌలతుండి డా॥ అభినాష్‌చంద్ర చక్రవర్తిగారు: "మహాశక్తిదాత మందు చాలనీరసస్థితియందున్నట్టియు, పలుమారు మూర్ఛవచ్చుచున్నట్టియు ఒక యువతికి వాడితిని. ఆమె కుసుమవ్యాధివలన బాధపడుచుండెను కడుపునొప్పి విపరీతముగానుండెను. విరోచనములనుచుండెను. ఆకలిమందగించెను. మీ మందువాడిన తర్వాత ఆమె బాధలన్నీ నివారణయైనవి.

ఈమాదిరి ఉత్తరములు మాకార్యాలయమున, లెక్కలేనన్నికలవు. 40 దినములు ఈమందు సేవించవలసినదని మేము శిఫార్సు చేయుచున్నాము.

అది తయారుచేయు విధము:— 20 తు. స్వచ్ఛమైన ఉక్కుపొడి, 1 తు. స్వచ్ఛమైన తెల్లనాళి, $1\frac{1}{2}$ మాష ఎత్తుభీమసేని కర్పూరము కల్పినూరి ఘృతకుమారి రసంలో కల్పి 5 శేర్ల పిడకలతో పుటము వెయ్యవలెను. దానిని ఒక తులం పూర్ణతాళవర్కి, $1\frac{1}{2}$ మాష భీమసేని కర్పూరముతో కల్పి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకతులం పట్టిచేసిన పాదరసము $1\frac{1}{2}$ మాష భీమసేని కర్పూరముచేర్చి దానిని 5 శేర్ల పిడకలతో పుటము వెయ్యవలెను. నాల్గవసారి ఒక తు॥ స్వచ్ఛమైన గంధకామ్లసారం $1\frac{1}{2}$ మాష భీమసేని కర్పూరముచేర్చి పుటము వేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసిసార్లు పుటము వేయవలెను. అనగా మందును మొత్తము 16 సార్లు పుటము పెట్టవలెను. ఈ రీతిగా తయారుచేసిన దానికి సమతూకములో ఎండబెట్టిన "ఇంద్రబాణు" చేర్చి, దీనియంతయు ఇనుపపెనముమీద కాల్చవలెను. "ఇంద్రబాణు" మసిని తీసివేయవలెను. మందును మెత్తగానూరి దీనినొకకుండలోపెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గుమాసములుంచిన నెనుక తీయవలెను. అప్పుడు మందు ఉపయోగమునకు సిద్ధముగా నుండును. మందు బాగా ఎర్రగానుండును. ఉదయం, సాయంత్రం నాల్గు చావలములు ఔషధము రోగమునకు తగిన రీతిగా సేవింపవలెను. ఈ మందు పెక్కువ్యాధులను నివారణచేసి ఆరోగ్యమైన, దృఢమైన అంగసౌష్ఠవము చేకూర్చుటకు తోడ్పడును. ఆడవారు, మగవారు, పిన్నలు, పెద్దలు, అన్ని ఋతువులలోను దీనిని సేవింపవచ్చును. ఇతర వివరములు తెలియగోరువారు రు 0-1-3 పోస్టు బిళ్లలు పంపుడు. ఈఔషధమును మీరు స్వయముగా తయారుచేసికొనజాలనిచో దిసువఅడ్రసుసువ్రాసి తెప్పించుకొనవచ్చును. 80 మోతాదులు (40 రోజులకు) రు 5-12-0 (ప్యాకింగు పోస్టేజీచెర్చి). విదేశములనుండి తెప్పించుకొనువారు ఆర్డరుతోపాటు 10 షిల్లింగులు మనియార్డరుద్వారాగాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

The Manager,
Shyam Chakra Karyalaya (Regd).
No. 407, Cawnpore (U. P.)

Branches: H O. Shahjahanpore,
1. Sirki Mohal, Cawnpore
2. Khari Baoli Delhi
3. Dashaswa medh Road, Benares.

పైనగరములలోనివారు ఆయా బ్రాంచిలందు మందును కొనవచ్చును.

జాబులు యింగ్లీషులో వ్రాయుము.

హిందూకోడ్

(88)

స్త్రీల హక్కులరక్షణ

స్మృతిబద్ధమగు శాసనమును తయారు చేయవలెను

రాపుకమిటీ సిఫార్సులు

క్రొత్తఢిల్లీ, జూలై 26:—

"హిందూస్త్రీల ఆస్తిహక్కులను గురించిన న్యాయ శాసన లోపములను తొలగించుటకై ఒక్కటే ఉత్తమమైన సాధనోపాయము కలదు. హిందూ ధర్మశాస్త్రమును ఒక కట్టుదిట్టమైన శాసనరూపకముగ వ్రాయవలెను తత్వరలో తయారు చేయవలెను. అంతేగాని వేర్వేరు చిల్లర విషయములకు వేర్వేరుచిల్లర శాసనములు తయారు చేయుట మంచిది కాదు. హిందూధర్మశాసనములను తయారు చేయుటలో వంశపారంపర్యపు హక్కులను మన్నించుగుణ శాసనమవలెను అని హిందూ ధర్మశాస్త్ర విచారణ సంఘము వారు బి. యన్. రావుగారి అధ్యక్షతను తయారుచేసిన నివేదికలో వ్రాసిరి. ఈ నివేదిక నేడు ప్రకటింపబడెను.

1937 హిందూ స్త్రీల ఆస్తి హక్కుల చట్టమును పరిశీలించుటకు ఈ సంవత్సరము జనవరిమాసములో రావుసంఘము నియమింపబడెను. వీరు ముఖ్యముగ అయిదువిషయములను కూలంకషముగ చర్చించి సిఫార్సుచేయవలసి యుండెను. చట్టనిర్మాణములో గల లోపములు సూచించుట, వితంతువుకు సంక్రమించు హక్కును స్పష్టీకరించుట, కుమార్తెకు గలుగవస్తువును వివరించుట, కె. సంతానంగారి హిందూ వారసత్వధర్మశాస్త్ర సవరణబిల్లును డా॥ జి. వి. దేశ్‌ముఖ్ గారి గృహభరణబిల్లును పరిశీలించి సలహానిచ్చుట.

పైకమిటీవారు ఒకప్రశ్నావళిని తయారుచేసి మూడుభాగములుగ పంపియుండిరి. హైకోర్టు న్యాయమూర్తులు, ప్రఖ్యాత న్యాయవాదులు, ప్రధానపౌరులు, కేంద్ర శాసనసభాసభ్యులు, హైకోర్టు బార్ లైబ్రరీలు, మతసంస్థల అధిపతులు, స్త్రీలసంఘములు, సంఘసంస్కరణసంస్థలు, పండితుల సంఘములవారలు కోరినమీదట ప్రశ్నావళికి సమాధానములనంపిరి. వాటిని పురస్కరించుకొని కమిటీవారు తమసిఫార్సుల చేసిరి.

ఉన్నచట్టములందలిలోపములు

1937-38 సం॥ల చట్టములందలి లోపములను విచారించి కమిటీవారు వివరించియుండిరి. హిందూ ధర్మశాస్త్రములో ప్రాతిపదికమైనమార్పులు చేయుటకు ఇట్టిప్రభిన్న సంస్కరణములందు ఇట్టిలోటులు గన్పట్టక తప్పదు. అట్టియెడ ఇటులవేర్వేరుగ ఈసంస్కరణల చేయక హిందూధర్మశాస్త్రమునంతను ఒక పది పరిశీలించి స్మృతిబద్ధముగ నిర్వచించుట ఉత్తమము. హిందూధర్మశాస్త్రమంతటిమాటట్లున్నను ఈచట్టములకు సంబంధించినంతవరకైనను ఇట్టిచర్యకు గడంగుట అవసరము.

ధర్మశాస్త్రమందలి అన్ని భాగములను ఒకేదఫా ఎత్తుకొనమని మేము కోరుటలేదు. ముఖ్యముగ ముందు వారసత్వధర్మశాస్త్రము; (హిందూస్త్రీల హక్కులతోసహా) వివాహధర్మసూత్రములు; అటులనే ప్రధానమైనవి సంస్కరించవలెను. ఇటులఒక్కొక్కటి స్మృతిబద్ధముగ నిర్మింపబడినపుడు ఇట్టివాటి నన్నిటిని కలపి సమస్వయ చట్టముగ గూర్చవచ్చును. ఒకేసారి అంతటిని సంపుటీకరణ మొనర్చుటకన్నను, ప్రభిన్నమార్గ మవలంబించుటకన్నను ఈ మధ్యమార్గము సాధ్యమార్గమని మా తలంపు.

ఒక విపులమైన వారసత్వ శాసనము నిర్మింపబడువరకు ఇప్పుడున్నవాటిమాటఏమి! అంతవరకు ఈ చట్టములు రద్దుచేయవలెనని ప్రశ్నావళికి వచ్చిన సమాధానములు గమనార్హములుగావని వర్జింపబడెను. వీటికి మూలాధారము 2500 సం॥ క్రితపు సూత్రములు. వాటిని బట్టి కొన్నిహక్కు లేర్పడినవి. ప్రధాన వ్యవహారములు జరుగుచున్నవి.

సవరణ వివాదము

ఆస్పదముగా వచ్చును

ఇట్టి పరిస్థితులలో రెండు చట్టములను సవరించుట కిప్పుడు పూనుకొనుట వివేకమనునా? ఎంతవరకు లాయఖీ అగునని కమిటీవారు చర్చించిరి.

"వివాదాస్పదమగు శాసనములకిది అదను గాదు. చట్టమునందు అసందర్భములు క్లిష్ట విషయములు ఉన్నచో సందర్భము లేర్పడినపుడు న్యాయస్థానములు వాటిని పరిష్కరించును. గాక! అప్పుడు ఒక దెబ్బపై రెండవ దెబ్బపడు నప్పటికి తట్టుకొనుటకు వ్యవధి యుండును.

వేర్వేరుగఉన్న ఒకటి రెండు చట్టములందు ఏవో లోపములున్నవని ఇట్టిమన తీవ్ర విమర్శకు గురియగు సవరణలుచేయుట వివేకవంతముగాదు. తీరికగ సాధ్యమైనంతత్వరలో వారసత్వ ధర్మశాస్త్రమును స్మృతిబద్ధముగ వర్ణించువరకు ఈచట్టముల నిలిపియుంచుట యోగ్యము. అప్పుడు సాధ్యమైనంత ఏకీభావము కుదుర్చుటకు యత్నింపవచ్చును.

దేవోద్ధారకుని శిలావిగ్రహము

(88)

బెజవాడలో కాళేశ్వరరావు పార్కులో ప్రతిష్టంపవలెను

ప్రజామండలివారి తీర్మానము

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, జూలై 26:—

నిన్న సాయంకాలము గాంధి పార్కునందు బెజవాడ మునిసిపల్ కౌన్సిలరు కోటనాగభూషణంగుప్తాగారి అధ్యక్షతను ప్రజామండలివారు బహిరంగసభ జరిపిరి.

బెజవాడలో నూతనముగా నిర్మింపబడిన కాళేశ్వరరావు మార్కట్టువద్ద కీ॥ శే॥ కాళీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి శిలాగ్రహమును ప్రతిష్టించవలెననియు, దానికి అందరు విరివిగా చందాల నివ్వవలెననియు తీర్మానించిరి.

ఆ సభలో పి.వి. రాఘవరావుపంతుగారు, జిల్లా వెంకటరమణయ్యగారు, పి. వి నాగభూషణంగారు, పి. కె. వి. పున్నయ్యగారు నాగేశ్వరరావు జీవితమును గురించి విపులముగా వుపన్యసించిరి.

అధ్యక్షులు మాట్లాడుచు దేశ నాయకుల శిలాగ్రహము లాహోరులో లాలా లజపతిరాయిగారిది ఒక్కరిదే గలదనియు, రెండవది ఇదిగా బెజవాడలో వుండవలెననిరి. మన దేశములో వున్న శిలా విగ్రహములన్నియు అధికారులవి గాని నాయకులవి కావు కనుక మన నాయకుని విగ్రహం ప్రతిష్టంపవలెనని అధ్యక్షులు చెప్పిరి.

బరంపురం ఎలెక్ట్రిసిటిఛార్జి తగ్గింపబడుట

బరంపురం, జూలై 23:—

బరంపురం ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ వారు కరంటుఛార్జీ యూనిట్ 1 కి 0 0-6 తగ్గించినట్లును, ఈ తగ్గింపు ఛార్జీ జూలై 1 వ తేదీనుండి అనులలోనికి వచ్చునట్లును, ప్రతినెలా బిల్లులు 15 వ తేదీ సరికి చెల్లించేవారికి మాత్రమే యీ తగ్గింపు రేటువర్తించునని యీ ప్రకటించుచున్నారు.

(స్వ. వి.)

1937-38 సం॥ శాసనములలో కుమార్తెకు గలగల నష్టములను తరుపరి సంఘము వారు విచారించిరి. ఈసందర్భమున వంగదేశ విషయమును పరిశీలించి కోడలి కిచ్చిన అధికారమువల్ల అంత కుమార్తెకు వెంటనే వచ్చుముప్పు లేదనియు వారసత్వ విషయములతో దీనిని విచారింపవచ్చుననియు కమిటీ వారభిప్రాయపడిరి.

కోడల్లే వారసురాండ్రైనపుడు కుమార్తెలకు సమాన హక్కుల నిమ్మని ప్రశ్నావళికి సమాధానము నిచ్చినవారిలో అధికసంఖ్యాకులు అభిప్రాయము నిచ్చియుండిరి. వీటితో వ్యతిరేక అభిప్రాయమును తెలుపుచూ పైవిషయములను స్పష్టీకరించగా ముసాయిదాలో ఒకక్లాజు చేర్చవలసగోరిరి.

(చిత్తుసవరణ బిల్లు)

అఖిల చంద్రదత్త, డా॥ దేశముఖుగారి బిల్లుల పరిశీలించి స్మృతి బద్ధముగ చట్టము లేర్పడు వరకు వాటి నట్లుంచవచ్చునని కమిటీవారభిప్రాయపడిరి.

స్మృతి బద్ధముగ వ్రాయువరకు 1937, 38 సం॥ల చట్టముల రద్దుచేయు ప్రశ్న యేరావదనియు, వాటిని సవరింపవచ్చును లేదా అట్లనే యుంచవచ్చును.

సవరణ ప్రస్తుతము మంచిదిగాదు. తప్పని పరియనుచో ముసాయిదా అనుబంధములో వ్రాసియుంచబడినది.

చట్టములు సవరింపబడినవనూ, అట్లేయుంచబడినవనూ చట్టములపురస్కరించుకొనిగావించుకొనిన ఏర్పాటులకు భంగము లేకుండగను, భూసంబంధమైన విషయములకు కేంద్ర శాసనముతో రాష్ట్రశాసనములు అడ్డురాకుండ ఇందుల కనుగుణముగ రాష్ట్రములందు శాసనములు సవరించునటుల చూడవలెను.

రాష్ట్రములలో బిల్లు ఎట్లుండవలెనో ముసాయిదా అనుబంధములో చేర్చబడినది.

అంగీకృత పరిష్కారము

చివరకు కమిటీవారిట్లు తెలుపుచున్నారు:—

క్రమక్రమముగ పూర్తిగ హిందూ ధర్మశాస్త్రమును తయారుచేయవలెనని గట్టిగ సిఫార్సు చేయుచున్నాము. సాధ్యమైనంత త్వరకు వివాదవిషయములపదలి అంగీకృత పరిష్కారములు సన్వేషించదగును. ఇట్లనిసంస్కరణము చల్లబరుపనక్కరలేదు. బలవంతముగగాక చక్కగ నచ్చజెప్పుటవల్లనే నిజమైన సంస్కరణము లేగలవు. పురాతన సంప్రదాయానుసరక్తులు సంస్కర్తలు ఒండొరుల సుగుణములను గుర్తింపగలిగినచో సాధ్యమైనంతవరకు విచారములేక పరిష్కారములు జరుగగలవు.

1937, 1938 సవరణ చట్టము భూసంబంధము విషయములకు మాత్రము గాని ఫెడరల్ కోర్టువారిచ్చినతీర్పు నివేదికకు అనుబంధముగ చేర్చబడినది.

తమాషా! ఖులాసా!

(3- వ పేజీ తరువాయి)

కందంలో మొదటి నాలుగక్షరాలు అయినతర్వాత పచ్చేటట్లుగా వ్రాస్తే అయిదో అక్షరం "హ" కారం అవుతుంది.

క॥ "అసురుడు హిట్లరు జగతికి"
మసికాదే వానిబలము-మాసములోనన్"

ఇందులో చూడండి. అయికో అక్షరం "హ"కారం మిగిలిన రెండు పాదాలూ పూర్తి చేసి కవులందరూ శపిస్తేచాలదూ! కాని, యీ కాలపు కొత్తకవులలో ఉపాసనాబలం, నియమనిష్ఠాగరిష్ఠత్వం తక్కువకావడం చేతను, యతి గణప్రాస నియమలక్షణాలు నిర్లక్ష్యం చెయ్యడంచేతను, పాత ప్రబంధకవులు వ్రాసినదంతా బూతుళ్ళంగారమని మాషించి గురుతిరస్కారం చెయ్యడంచేతను, శ్రీనాథకవి సార్వభౌముని విధినాబకం పీఠములలో అమ్మకూడదని నిషేధించి, అర్ధవిపస్త్రీసీసు సినెమా తెరసానుల చుంబనాలింగనాదిశృంగారలీలా ప్రకటన చిత్రములను మాత్రము పీఠములలో విధినిరామంలేకుండా బాహాటంగా మోటారుతరతాలమీద ఒక చెంపగనుపింప ఊరేగింపులు, కరపత్రములు మున్నగు వాని ద్వారా ప్రచారము చేయుచున్నారు.

ఈ విషయమై గత రాత్రి రామచంద్రరావుపేట యందు శ్రీ సోమంచి లింగయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడెను.

నేటి సాయంకాలము శ్రీమతులు చుండూరిరత్నమ్మ, జవ్వాజిరాజారత్నమ్మ శ్రీ నాళం కృష్ణరావుగారి సతీమణి మున్నగు సోదరీమణులు మ్యూనిసిపలు కమీషనరుగారిని కలసికొని ఈబలులను ఆపుచేయించవలసినదని కోరిరి. రేపు యెల్లుండి బలులు జరుగుప్రదేశమున పికెటింగు వగయిరా జరుపదలచినట్లు గూడ దెలియుచున్నది.

సాహిత్యము—మనము—వికాసపద్ధతి

(3 వ పేజీ తరువాయి)

నిర్మాణింపబడుట అవశ్యకము. అట్లేపిల్లల సాహిత్యమవసరము కాని పడుచు-పరాయి నిశ్వస్తా సాహిత్యములు బయలుదేరుట క్షేమముకాదు. ఇది సంఘసాహిత్యము - చతుష్పష్టికళలకు సంబంధించిన సమర్థరచన గల సాహిత్యము-పురుషార్థములకు విరివిగా సంబంధించినవిషయములగల సాహిత్యము-భౌతికశాస్త్రములకు సంబంధించిన సాహిత్యము-పాశ్చాత్య విద్యలను నిరూపించు సాహిత్యము - సైకాలజీ సాహిత్యము— సోషలిజం సాహిత్యము — ధార్మిక సాహిత్యమును లోకమునకు అవసరము. అల్పసంఖ్యాకులయిన ధార్మిక సాహిత్యకాంక్షుల భావాలకు లోక మవకాశమును ఇవ్వవలయును. స్వాతంత్ర్యము కావలసిన ఈదినములలో పరిమితులకు వాక్స్వాతంత్ర్యమిచ్చుట అపేక్షితము. ఈ విప్లవములవలనుంచి సాహిత్యవ్యాసంగము రాగలదు. పాఠశాలలన్నియు యోగ్యసాహితీజ్ఞోచిత సమర్పణములనట్లు ప్రయత్నింపవలయును. లక్షణాత్మక సాహిత్యమును తెలిసికొని లక్ష్య సాహిత్యమును నిర్మాణింపవలసియున్నది. వేయుపడగలవంటి సాహితీగ్రంథములు వేయుకావలయును. పరిమత్తులు అలంకారగ్రంథములను అనువదింపచేయవలయును. భాషకుల అల్పతృప్తి హితులుకారాదు. మంచివ్యాసంగమొనర్చి సాహిత్యనిర్మాణశక్తిని ప్రదర్శించవలయును. విశ్వవిద్యాలయములు పరిమత్తులు పూనికపట్టవలయును.

ఊరూర నోరూరు బోధలు అవసరము. ప్రతి పాఠశాలయందును వారంవారము ఉపన్యాసములు కావలయును. సాహితీ గోష్ఠులలో గ్రామగ్రామమందును సాహిత్య రక్షాప్రయత్నము లుండవలయును. భావకభాషాసమితి అవశ్యకము. పండితే విమర్శకులుముందుకు రావలయును. ముందుగా విషయములు సూచించి వ్యాసముల రచింపచేసి ప్రచురించుట ఆవశ్యకము.

విజ్ఞానము లేనిదే ఆనందము కలుగదు. కలిగినను ఔచిత్యముండదు. విజ్ఞానమునకు వికాసపద్ధతి అవసరము. ఇదిఅంతయు ఉపాసన. ఇంగ్లీషు హిందీలు తెలుగునకు ఉపకరించునట్లు అభ్యసింపరాదు. తెలుగునకు తెలుగొందునట్లుగా ప్రయత్నించి మంచిముంచి ఆదర్శసాహిత్యమును సంపాదింపవలయును.

(ఏలూరునందు జరిగిన సాహిత్యసభల సందర్భమున చేయబడిన ఉపన్యాస సారాంశము.)

"వి" కారవిజయమంత్రం. ఇంగ్లాండుదీవిలో దీవించి దిగ్విజయానికి ప్రయోగించిన విన్‌స్టను విజయాస్త్రం - చర్చిల్ శత్రుచ్ఛేదక మంత్రం.

దీనికంటె తేట-తెమగేది తెలియంగ
విశ్వజాభిరామ-విన్స్టనాఖ్య"

ఏలూరులోగ్రామదేవతల జాతరలు

జంతుబలిని ఆపుటకై ప్రముఖుల ప్రయత్నములు

పికెటింగు జరుపుటకై స్త్రీల యేర్పాటులు

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, జూలై 25:—

ఏలూరులో వివిధ ప్రాంతములలో నిలుపబడిన గ్రామ దేవతల జాతరల సందర్భమున ఈ నెల 27 వ తేదిన వేల కొలది జంతువులు బలి ఇవ్వబడును. జంతు వధ నివారించుటకై ఏలూరు జంతు బలి నివారణ సంఘమువారు గత నాల్గయిదు రోజుల నుండియూ, ఊరేగింపులు, కరపత్రములు మున్నగు వాని ద్వారా ప్రచారము చేయుచున్నారు.

ఈ విషయమై గత రాత్రి రామచంద్రరావుపేట యందు శ్రీ సోమంచి లింగయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడెను.

నేటి సాయంకాలము శ్రీమతులు చుండూరిరత్నమ్మ, జవ్వాజిరాజారత్నమ్మ శ్రీ నాళం కృష్ణరావుగారి సతీమణి మున్నగు సోదరీమణులు మ్యూనిసిపలు కమీషనరుగారిని కలసికొని ఈబలులను ఆపుచేయించవలసినదని కోరిరి. రేపు యెల్లుండి బలులు జరుగుప్రదేశమున పికెటింగు వగయిరా జరుపదలచినట్లు గూడ దెలియుచున్నది.

'రాట్నము వేదలపాలిటి పెన్నిధి'

'ఖాదీజగత్తు'లో గాంధీమహాత్ముని వ్యాసము

రెండులక్షల హిందూముస్లింల కిది జీవనసాధకముగ నున్నది

వార్ధా, జులయి 27:—

"ఈ రక్తసిక్తమగు సంగ్రామమును గాంచిన యంత్రవాదముచే ప్రపంచమునకు వినాశము చేకూరగలదనియు, చేతి పరిశ్రమ లేక ప్రపంచమును ఉద్ధరించగలవనియు తెలియగలదు. రాట్నచక్రము రెండులక్షల హిందువులకు ముస్లీంలకు కూడుమ గుడ్డను యిచ్చుచున్నది. ఖద్దరుధారులకిది చిహ్నము. వారి ద్వారా భారతదేశచిహ్నమగుచున్నది." అని "ఖాదీజగత్తు" అను అ. భా. చ. సంఘము వారు ప్రచురించుచున్న మాసపత్రికలో మహాత్ముడు వ్రాయుచున్నాడు. ఈపత్రిక వెలువడుట కిదియే ప్రథమము. అందు ఆయన యిట్లు తెలుపుచున్నాడు. "రాట్నచక్రము వికంతువుల చేతిపనిముట్టుమాత్రమే కాదు. అది స్వాతంత్ర్యమునకు, ఆర్థిక శ్రేయమునకు, మతసామరస్యమునకు ప్రబలచిహ్నము. అఖిలభారతము ఖద్దరుమయమై దారిద్ర్యమును తుదముట్టించుటయే ఈసంఘమువారి తాత్పర్యము. ఇందు లక్షత్యాగశీలురు, పరిశ్రమకుశలులు, అన్ని పనివారలు అవసరము. ఇందుకు నిర్మాణమైయున్న శక్తులను మేల్కొల్పవలెను.

ఈ మాసపత్రికయందు వివిధభారత శరకౌశాఖలు ప్రచురించిన పత్రికలు సంపుటీకరింపబడినవి. హిందూస్థానీభాషలో వ్రాయుచూ మహాత్ముడు అ. భా. చ. సంఘము వారి అధ్వర్యమున నిత్యము 1,67,996 హిందువులు 56,245 ముస్లిములు మొత్తం 2,24,421 దినవారాండ్రు పనిచేయుచున్నారని వ్రాయుచున్నాడు. పైవారికి తోడు 20,643 ఏకులు దేనేవారు, చూది భానుచేసేవారు, అద్దకములు వేసెడివారు, నేతవాండ్రు, చాకలివాండ్రుఖీ అందరికి పనిగలుగుచున్నవి. ప్రపంచమంతటి మీద ఆట్లుంచినను భారతదేశమంతటిలోనైనను ఇంతమందికి జీవనము నుగూర్చే సర్వసంస్థ కానరావు. స్వచ్ఛందసేవ చేయువారిచే అతిభీదలైన వారికి ఆధారము 'జూపుచున్నది. గాని మహాత్ముడు తన మనోరథము ఫలించలేదనియు, కోటాన కోట్లకు నిరుద్యోగులకు. ఆధమము సాలులో నాలుగు మాసము లైననూ జీవనోపాధి లభింప జేసినవాడే. తనకు సంతృప్తి చేకూరుననియు, ఇందుకు ఈ పరిశ్రమయందు కుశలులైన పనివారలు అవసరమనియు ఆయన తెలుపుచున్నాడు. భారతదేశ మంతటియందును చరకా ఉద్యమము ప్రజాసమ్మతమైనచో ప్రపంచమంతటి యందు మాత్రము ఏల వ్యాపింపరాదని పృచ్ఛచేయుచున్నారు. చేతి పరిశ్రమలు, రాట్నచక్రములన్నను తప్ప సంగ్రామ భరమును ప్రశంచుటకు వేరే ముక్తిలేదని ఆయన అభిప్రాయపడుచున్నాడు.

ఖద్దరు భాగ్యము

"మార్కెట్టు కేట్లమాట ఎట్లున్నను, వడకువారికి కూలిహెచ్చించ సాహసించితిమి. ఇందువల్ల ఖద్దరు ధరలు హెచ్చినవి. ఖద్దరు ధారులు ఐచ్ఛికముగా ఈధరల కెల్లించుచున్నారు. హెచ్చువేతనము లివ్వబడును. ఖద్దరు ధర న్యాయసమ్మతముగ నుండవలెను. లాభములు హెచ్చుగ వచ్చిన ధరలు మరల తగ్గింపబడును. ఖద్దరు భాగ్యము మార్కెటు పరిస్థితులపై గాక మన పరిశుద్ధ వర్తనముపైనే ఆధారపడియున్నవి. అప్పుడే హెచ్చుమంది వడకువారు పనివారలు వచ్చుటయు, ఖద్దరుధారుల సంఖ్య పెరుగుటయు, మనకు కోరినధనము లభించుటయు సంభవించగలదు

(అ. ప్రె.)

అయ్యగారి సుబ్బరావుగారి అరెస్టు

అమలాపురం, జూలై 26:—

శ్రీ అయ్యగారి సుబ్బరావుగారు, కొత్తపేటతాలూకా కాంగ్రెసుసంఘాధ్యక్షులును, ఏజెంటును, నిన్నను సత్యాగ్రహమొనరించినందున ర

జపాను ప్రతీకారచర్య

ఆంధ్రపత్రిక

1941 సం. జూలై 27 తేది ఆదివారము

అమెరికా నౌకాదళ సంచలనము

బ్రిటను అమెరికాల చర్యవల్ల జపాను ఆర్థిక వినాశము

యుద్ధావసరమగు వస్తువులలో నూటికి 86 వ వంతు ఇక లభించదు

వర్తకము నాశనమగును; పరిశ్రమలు మూలపడును

జపానుతో చేసికొన్న వర్తకపు టొడంబడికలను బ్రిటను, బ్రిటిషుసామ్రాజ్యదేశములు రద్దుపరుచుకొన్నవి

జపాను ఆందోళనమంత్రులు చక్రవర్తిని సందర్శించుట

లండను, జూలై 26:—

జపానుయుద్ధకృషికి విఘాతము

జపాను తన యుద్ధావసరములకుగాను బయటనుండి తెప్పించుకొనుచున్న సరకులలో నూటికి 86 వ వంతు బ్రిటను బ్రిటిషుసామ్రాజ్యము డచ్ ఈస్టిండీసు అమెరికా సంయుక్తరాష్ట్రములదగ్గరనుండి పొందుచున్నది. ఈ దేశములలోనున్న జపాను ఆస్తులు స్తంభింపజేయుటమూలముగా ఈవంకు జపాను కిక లభించకుండబోవును. జపానుయుద్ధకృషి యుద్ధపాటవము ఇందువల్ల క్షీణించును. ఈసరకులు జపానుకు చేరకుండ అడ్డుకొట్టుటయే ఆస్తుల స్తంభించు ఉత్తరువులయొక్క ముఖ్యోద్దేశ్యము.

వాణిజ్యనాశనము

జపాను తన ఎగుమతులవల్ల సంపాదించుకొను డబ్బుమేరకేగాని అంతకన్న ఎక్కువగా పైదేశములనుండి సరకులను దిగుమతి చేసికొనుటకు వీలుండదు.

దక్షిణఅమెరికాలోని లాటిను రాజ్యములతో జపానువర్తకము సాగించుచుండుట అమెరికాసంయుక్తరాష్ట్రముల డాలర్లమూలముగానేకనుక, అమెరికాసంయుక్తరాష్ట్రముల డాలర్లు జపానుకు లభించకుండుటకు ఆప్రభుత్వము జపాను ఆస్తులను స్తంభింపజేయుచు నిన్నచేసిన ఉత్తరువు తోడ్పడుచున్నది గనుకను దక్షిణఅమెరికా లాటినురాజ్యములతో జపాను చేయుచున్న వర్తకముగూడ సన్నగిలిపోవును. బ్రిటనుతోను బ్రిటిషుసామ్రాజ్యముతోను అమెరికా సంయుక్తరాష్ట్రములతోను జపాను వర్తకము నాశనమునని వేరుగా చెప్పనక్కరలేదు. వర్తకమే జపానుకు జీవనాధారము.

వర్తకపు టొడంబడికల రద్దు

బ్రిటెను ఇండియాలు జపానుతో చేసికొన్న వర్తకపు టొడంబడికలను రద్దుచేసికొనుచున్నట్లు బ్రిటిషు రాయబారియగు క్రెయిగుగారు జపానుప్రభుత్వమున కెరిగించిరి.

పరిశ్రమలు మూలబడును

అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి పోవు ముడిసరకులే జపాను పరిశ్రమలకు ఆధారము. ఇక అవి జపానుకు పంపబడవు గనుక జపానుపరిశ్రమలు మూలబడును.

దక్షిణాఫ్రికాప్రభుత్వపు టుత్తరువు

ప్రిటోరియా, జూలై 26:—

దక్షిణాఫ్రికాలో జపానుకుగల ఆస్తులను స్తంభింపజేయుచు దక్షిణాఫ్రికాప్రభుత్వము ఉత్తరువు ప్రకటించినది. బ్రిటిషుసామ్రాజ్యదేశము లిట్టిఉత్తరువు చేయునని బ్రిటిషు ప్రభుత్వము నిన్న చేసినప్రకటనలో గలదు. దక్షిణాఫ్రికాప్రభుత్వపు టుత్తరువు వెంటనే అమలుకు వచ్చును.

బ్రిటిషుఉత్తరువుయొక్క విశేషము

లండను, జూలై 26:—

బ్రిటిషుప్రభుత్వము బ్రిటనులో అమలుపరచిన ఇట్టిఉత్తరువు జపానుకు సంబంధించిన ఆస్తులకే వర్తించుచున్నదిగాని చైనా ఆక్రమితభాగమునకు సంబంధించిన ఆస్తులకు గాదు. చైనా జాతీయప్రభుత్వము బ్రిటనుకోరలేదు గనుక చైనా ఆక్రమితభాగమునకు సంబంధించిన ఆస్తులకు తన ఉత్తరువును వర్తింపజేయలేదు.

అమెరికా సం॥ రా॥ ఉత్తరువుకు భిన్నఅర్థము

వాషింగ్టను, జులయి 26:—

అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము చేసిన ఉత్తరువుయొక్క స్వయరూపములో చైనీయ జపానీయ ఆస్తులు స్తంభింపజేయబడినట్లుకలదు. చైనీయఆస్తులనగా జపాను ఆక్రమించిన చైనాభాగముయొక్క ప్రభుత్వము ప్రజలు అమెరికా సంయుక్తరాష్ట్రములలో కలిగియున్న ఆస్తులని కొందరు ప్రభుత్వాధికారులు లర్థము చెప్పిరి. యావత్తు చైనాకు (అనగా చైనా జాతీయప్రభుత్వముయొక్క పరిపాలనక్రింద నున్న దక్షిణచైనాకుగూడ) సంబంధించిన ఆస్తు లని కొందరు అర్థము చెప్పుచున్నారు. రెండవయర్థమే నిజమైనను ఫరవాలేదు. దక్షిణచైనా అమెరికా సంయుక్తరాష్ట్రములకు మిత్రదేశము. చైనీస్సు పొంది ఆస్తులను వాడుకొనుటకు ఉత్తరువు ప్రకారము నిషేధము లేదు. జపానును జపాను ఆక్రమితచైనాయును ఇట్టి చైనీస్సు అడిగినను అమెరికాసంయుక్తరాష్ట్రప్రభుత్వము నిరాకరించును. కాని దక్షిణచైనా అడిగినచో అడిగిన మేరకు చైనీస్సు వెంటనే ఇచ్చుచుండును.

బ్రిటిషు మలయా ఉత్తరువు

సింగపూరు, జూలై 26:—

జపాను ఆక్రమిత చైనాలఆస్తులను స్తంభింపజేయుచు బ్రిటిషు మలయాప్రభుత్వము ఉత్తరువు వెలువరచినది.

ఇండియా రిజర్వుబ్యాంకు ఉత్తర్వు

బొంబాయి, జులయి 26:—

ఇండియా ప్రభుత్వము చేసినఉత్తరువు ననుసరించి రిజర్వుబ్యాంకిట్లు ప్రకటించెను:-

"జపాను కొరియా ఫార్మోసాకరపు టోలలోను, జపానుకు మాండేటరీ అధికారము గల దీవులలోను జపాను ఆక్రమిత చైనాభాగములలోను ఉన్న వ్యక్తులకును కంపెనీలకును సంబంధించిన ఆస్తులు ఈదేశపు బ్యాంకులలోనున్న సందర్భములలోను అచ్చటివారి యాజమాన్యమున ఇండియాలో వ్యవహారము చేయుచున్న కంపెనీల ఆస్తులు ఈ బ్యాంకులలో నున్న సందర్భములలోగాని ఈ బ్యాంకులు ఆ ఆస్తులను స్తంభింపజేయవలెను అనగా నిలువచేసి యుంచవలెను. అడిగితే ఇచ్చివేయకూడదు. 1941 జూలై 26 వ తేదీకి ముందు ఈబ్యాంకులలో నుంచిన మొత్తములను ఇచ్చివేయవచ్చును. పైన తెలిపిన ప్రదేశములవారు ఇండియాలో నున్నవారికి చెక్కులనూలంగాను హుండీలమూలముగాను చెల్లించవలసిన డబ్బును బ్యాంకులు చెల్లించవచ్చును. కాని ఆచెక్కులును హుండీలును ఇండియాలో నున్నవారికి 1941 జూలై 26 వ తేదీకి ముందుగా చేరియుండవలెను. లేకున్న, బ్యాంకులు చెల్లించరాదు.

పైన తెలిపిన ప్రదేశములవారికి ఇండియానుండి వ్యక్తులు డబ్బు పంపరాదు. కొన్ని సరకులకు క్రయముగా వారికి పంపుమొత్తములు స్తంభింపజేయబడిన ఆస్తులకు చేర్పబడును. కాని వారి కందజేయబడదు.

ఇండియాలోనున్న పైప్రదేశముల ప్రజలు కంపెనీలు జీవితావసరములకును, తమ ఉద్యోగులకు వెలజీతము లిచ్చుటకును కావలసిన డబ్బు తీసికొనుటకు బ్యాంకు లడ్డు చెప్పగూడదు.

ఇండియాలోనున్న జపానీయబ్యాంకులు 1941 జూలై 26 ముందు కుదుర్చుకొనబడిన కాంట్రాక్టులకు సంబంధించిన డబ్బు చెల్లించవచ్చును. ఇండియాలో జపానీయులుగాక ఇతరులు తమఖాతాలోనున్నచో, అయితేగులతగ్గట్టున ఈజపానీయ బ్యాంకులు వ్యవహారము జరుపవలెను."

జపాను ఆందోళన

టోకియో, జూలై 26:—

బ్రిటెనును బ్రిటిషుసామ్రాజ్యదేశములును కలసి తన ఆస్తులను స్తంభింపజేసినందుకు జపానుకు చాలా ఆందోళనగా నున్నది. జపాను ఆర్థికమంత్రి ఓగూరాగారును విదేశాంగమంత్రి టాయోడాగారును చక్రవర్తిని సందర్శించిరి.

జపానుమారకపు బ్యాంకుల అధికారులు పైకి ఏమియు చెప్పుటలేదుగాని లోపల చాలా దిగులుపడుచున్నారు. జపానుదేశపు పట్టుప్రత్తిబట్టలు యెగుమతి చేయుటకైనను బ్రిటెను అమెరికాలు ఆటంకములు కల్పింపకున్న బాగుండునని వీరనుకొనుచున్నారు. జపానుకు ఈ దేశములతో వర్తకము చెడుటవల్ల తా నాక్రమించిన చైనాభాగముతో మాత్రము ఇక వర్తకము సాగించుచుండవలెను.

జపాను నాణ్యముల మారకపు నిబంధనలు బలకరముగా నున్నవనియు జపాను ప్రతీకారచర్య పైకొనగలదనియు జపాను ప్రభుత్వ వార్తాసంఘము హెచ్చరించుచున్నది గాని, ప్రపంచములో జపానువర్తకము క్షీణించిపోవునని ఒప్పుకొనుచున్నది.

జపాను మార్కెటులో వాటాలధరలు పడిపోయినవి.

బ్రిటెనుఅమెరికా సంయుక్తరాష్ట్రముల చర్య జపాను ప్రభుత్వమును ఆశ్చర్య సముద్రములో ముంచలేదని జపాను ప్రముఖులు కోపపూరితులై పలుకుచున్నారు.

జపాను ప్రభుత్వప్రతిష్ఠకు గొప్పదెబ్బ

లండను, జూలై 26:—

జపాను - ఇండోచైనా ఒడంబడికయొక్క షరతులను ప్రకటించి జపానుప్రభుత్వము తనదేశములో ప్రఖ్యాతిని ఆర్జించుటకు ముందుగానే బ్రిటెను అమెరికా సంయుక్తరాష్ట్రములుజపానుఆస్తులను స్తంభింపజేయుచు ఆర్థికపు ఆంక్షను ప్రయోగించెను. జపాను ప్రభుత్వముయొక్క ప్రతిష్ఠకు ఇందువల్ల చాలాహాని కలుగును.

ఇంకొక విషయముగూడ గమనించదగియున్నది. సోమవారమునాడే జపాను ఇండో - చైనాలకు ఒడంబడిక కుదిరినను ఆ ఒడంబడికషరతులను ఇంతవరకింకను జపాను ప్రభుత్వము ప్రకటించుటకు సాహసించలేదు

జపానులో ముగ్గురు రాయబారుల సమావేశం

టోకియో, జూలై 26:—

జపానులోని బ్రిటిషు రాయబారి యగు క్రెయిగ్‌గారును, అమెరికా సంయుక్తరాష్ట్రముల రాయబారియగు జోసెఫ్ గ్రూగారును ఆస్ట్రేలియను రాయబారి యగు సర్ జాన్ బ్రాడ్‌గారును సమావేశమై పరిస్థితులను గురించి చర్చించిరి.

అమెరికాసం॥ రా॥ములవైఖరిమార్పు

సింగపూరు, జూలై 26:—

అమెరికా సంయుక్తరాష్ట్రము లింతవరకు మాటలు దాటి చేతులుప్రారంభించలేదు. ఇప్పు డట్లు చేసినందుకు, జపానుప్రతిఘటించుటకు నిశ్చయించిన చైనా బ్రిటను డచ్ ఈస్టిండీసులకు చాలా సంతోషముగానున్నది. అమెరికా సంయుక్తరాష్ట్రములు సర్వతీసికొనుటకు చాలా ఆలస్యమగునే మోయని ఈదేశములు భయపడినవి. జపానుగూడ ఇట్లే తలచెను. అమెరికా సంయుక్తరాష్ట్రములు చెప్పినట్లు చేసినప్పుడు చూచుకొనవచ్చునను ధైర్యముచేతనే ఇండో-చైనాపై విజృంభణము చూపెను. జపానుకు ఇప్పుడు విస్మయమును కలిగినది.

చైనా అమెరికా సంయుక్తరాష్ట్రములు బ్రిటను డచ్ ఈస్టిండీసులు కలసి జపానును ప్రతిఘటించునని ఈపాటికి జపానుప్రభుత్వమునకు ప్రజలకును నమ్మకము కలిగియుండును. ఇకపైనను వివేకముతో ప్రవర్తించినచో జపాను తనకు కలుగకష్టములకు ఒరులను నిందించవలసినపని లేదు.

ఫిలిప్పైనులో జపానువారి విస్మయము

మనిలా, జూలై 26:—

అమెరికా సంయుక్తరాష్ట్రములకు దూరప్రాంతములోనున్న ప్రదేశమగు ఫిలిప్పైనులలోని జపానుబ్యాంకులకు విస్మయము కలిగినది. అమెరికా సంయుక్తరాష్ట్రప్రభుత్వము చేసిన ఉత్తరువు ఫిలిప్పైనులలోగూడ అమలు జరుపుచున్నారు. బ్యాంకులవద్ద నుమిగూడిన జపానువారు విస్మయులై తిరిగిపోవలసి వచ్చెను.

ఫిలిప్పైనులలో యుద్ధ సన్నాహములు విమానదాడిరక్షణ ప్రయత్నములు చురుకుగా సాగుచున్నవి.

పాంఘేలో జపానువారి దిగులు

పాంఘే, జూలై 26:—

బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రముల చర్య పాంఘేలోని జపానువారికి విస్మయము కలిగినది. ఇంకత్వరగా ఆదేశములు కార్యరంగమునకు దిగునని వారనుకొనలేదు. అమెరికా సంయుక్తరాష్ట్రములతో జపాను వర్తకము పూర్తిగా పడిపోవునని వీరభయము.

జపానుప్రతికూలుర ఆనందము

పాంఘేలోని జపాను-ప్రతికూలురు అపరిమితానంద మనుభవించుచున్నారు. పాంఘే వర్తకము పడిపోవుటవల్ల వారికి స్వయముగా నష్టము కలుగును కాని వారి కందుకు ఎక్కువ చింతలేదు. జపాను పీచమణగును సంతోషము వారికి ఎక్కువగా నున్నది. పాంఘే పట్టణములో ఆహారపదార్థముల కఱవు ప్రారంభమగును.

అమెరికను పత్రికల సలహా

న్యూయార్కు, జూలై 26:—

జపాను ఇంకను ఇండో-చైనాను ఆక్రమించలేదు గనుక రూజ్వెల్టుగారు ఆస్తులను స్తంభింపజేయు ఉత్తరువును చేయుటతో సృప్తిపడిరి గాని క్రమముగా జపాను దండయాత్రా ప్రయత్నములు ఇండో-చైనాకు పక్కనున్న దేశములకు వ్యాపించు కొలదిని పెట్రోలు ఎగుమతుల సంపూర్ణ నిషేధమును ఇంకను తీవ్రమగు చర్యలను వారు గైకొందురని అమెరికాసంయుక్తరాష్ట్రముల పత్రికలు వ్రాయుచున్నవి.

న్యూయార్కు టైమ్సు పట్లు వ్రాసినది:—

"ప్రపంచములో ఏ చోట యుద్ధము ప్రారంభమైనను ప్రపంచమంతటికి ముప్పేనని ఈ పాటికి సర్వులకు విదితమైనది. అబిసీనియాలో ప్రారంభమైన యుద్ధము ప్రపంచ యుద్ధముగా పరిణమించినది. ఈ యుద్ధము మూలంగా ప్రపంచనాగరికత వినాశమగుటయో పునఃప్రతిష్ఠిత మగుటయో జరుగును. యుద్ధము మధ్యలో ఆపివేయబడదు. యూరోపులో జర్మనీ చేయుచున్న పనినే దూరప్రాన్యములలో జపాను చేయుచున్నది. కాబట్టి జర్మనీవలెనే జపానునుగూడ మనము ప్రతిఘటించవలెను."

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను పత్రిక యిట్లు వ్రాసినది:—

"రూజ్వెల్టు సమ్మర్ వెల్సు ఈ డెసుగాగ్లు సాహసించి త్వరితముగా కార్యాచరణకు గడగిరి. జపానుకు క్రోధముకన్న ఎక్కువగా భయము జనించి యుండును. ఇంతకన్న తీవ్రమగుచర్యలు తీసికొనవలసి యుండును. జపాను జర్మనీ పక్షమునుండి చేయుచున్న సహాయమును అమెరికా సంయుక్తరాష్ట్రములు గ్రహించలేదనిగాని, గ్రహించియు ఏమియు చేతగాక ఊరకున్నదని గాని జపాను తలచుట కిక వీలుండదు."

ఆస్తులను స్తంభింపజేయు ఉత్తరువు తోపాటు కొన్నివస్తువుల ఎగుమతిని ప్రత్యక్షముగా నిరోధించుచు ఉత్తరువులు గావింపబడునని అమెరికా సంయుక్తరాష్ట్రములలో చాలామంది అనుకొనుచున్నారు.

జపానువర్తకానకు నష్టము

జపానుయొక్క మొత్తం దిగుమతులలో నూటికి 34.4 వ వంతు అమెరికాసంయుక్తరాష్ట్రములనుండియును, బ్రిటనునుండియు బ్రిటిషు సామ్రాజ్యదేశములనుండి నూటికి 20.2 వ వంతును వచ్చుచున్నవి. జపాను ఆస్తులను స్తంభింపజేయు ఉత్తరువులవల్ల ఈ దిగుమతులు చాలావరకు నిలిచిపోవును.

1938 లో జపాను ఎగుమతులలో నూటికి 15.8 వ వంతు అమెరికాసంయుక్తరాష్ట్రములకును, నూటికి 19.9 వ వంతు బ్రిటనుకును బ్రిటిషుసామ్రాజ్యదేశములకును పోయెను. ఈఎగుమతు లీదేశముల కవసరమైనవి కావు. జపానుకు ముఖ్యముగా అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి పోవు వస్తువులు జపానుకు అత్యావసరమైనవి.

వర్తకపు టొడంబడికల రద్దు

టోకియో, జూలై 26:—

1911 నుండి అమలులో నున్న బ్రిటను జపానువర్తకపు టొడంబడికను, 1934 నుండి అమలులోనున్న, ఇండియా-జపాను వర్తకపు ఒడంబడికను, 1937 నుండి అమలులో నున్న బర్మా-జపాను వర్తకపు ఒడంబడికను బ్రిటను రద్దుచేసికొనునని జపానులోని బ్రిటిషురాయబారియగు క్రెయిగ్‌గారు జపానుప్రభుత్వమునకు తెలియజేసిరి. మొదటి ఒడంబడికరద్దుకు 12 నెలలును, రెండవ మూడవ ఒడంబడికల రద్దుకు 6 నెలలును ముందుగా తెలియజేయవలెనను షరతులు ఆ ఒడంబడికలలో నున్నవి. ఆషరతులు పాటింపబడును. అనగా ఇప్పటికి 12 నెలలకు 6 నెలలకు ఆ ఒడంబడిక లంతమొందును.

జపానుసేనలు ఇండో-చైనాలో మంగళవారంనాడు దిగును

టోకియోలో విషీలో అధికారప్రకటనలు వెలువడినవి

ఫ్రాన్సు సర్వాధికారమును జపాను గౌరవించునట

జపాను చర్య గురించి మరికొన్ని బ్రిటిషు వ్యాఖ్యలు

సింగపూరు, జూలై 26:—

జపానుసేనలు ఇండో-చైనాలో జూలై 29 న దిగునని తెలియుచున్నది.

సుమిటాసేనాని సైగన్ చేరెను

సైగన్, జూలై 26:—

ఇండో-చైనాలో జపాను అధికారవర్గ నాయకుడు సుమిటాసేనాని ఇవాళ (శనివారం) మధ్యాహ్నం విమానంలో సైగన్ వచ్చినాడు. మూడు సైనిక, నౌకాబాంబర్లు వచ్చినవి. ఆ నేక జపానీయసైనికశకటములు హోనాయిరుండి వచ్చినవి.

ఇండో-చైనాలో జపానుకు సైనిక, నౌకాబలకార్యములను ఇచ్చిన ఒడంబడికను జపానీయులు అమలు జరుపుటలో ఇది ముందటి మెట్టు. జపానీయ యుద్ధనావలు, పైనికరవాణానావలు ఆదివారం, సోమవారం లేదా మంగళవారంనాడు చేరునని అనుకొనుచున్నారు. సైగన్‌విమానశేవును జూలై 28 నాటికి ఖాళీచేసెదమని ఫ్రెంచి అధికారులు తెలిపిరి. తీరమున అరమైలుపొడుగు వరకు నున్న గిడ్డంగులు జపానీయులకొరకు ఖాళీచేయబడుచున్నవి.

జపాను ప్రీమికాన్సులు సమావేశము

టోకియో, జూలై 26:—

పరిస్థితులను చర్చించడానికి ప్రీమికాన్సులు సోమవారం నాటికి సమావేశపరచబడినది. ఇండో-చైనా వ్యవహారములు, ద్రవ్యస్తంభనగాక, సైన్యసమీకరణ శాసనమునకు అనుబంధముగా చక్రవర్తిగారు జారీచేయనున్న నాలుగు ధర్మనాలనుకూడా ప్రీమికాన్సులు వారు చర్చిస్తారని రాజకీయబృందములు అనుకొంటున్నారు.

ఇండో - చైనా గురించి అధికారప్రకటనలు

టోకియో, జూలై 26:—

ఇవాళ (శనివారం) ఉదయం ఇక్కడ, విషీలో ఒకచేపర్యాయము ఇండో-చైనా గురించిన అధికారప్రకటనలు ప్రచురింపబడినవి. విషీప్రకటన జపానుప్రభుత్వప్రకటనను ఉల్లేఖించుచున్నది. జపాను ప్రకటన సారాంశ మిది:—

ఫ్రెంచి ఇండోచైనా రాజ్యస్వత్వమును, ఆ రాజ్యంలోనిఅన్ని భాగములపైఫ్రాన్సుకున్న సర్వాధికారమును జపాను గౌరవించును. ఈ ప్రాతిపదికమునకు లోబడి, ఇండోచైనాను సమష్టిగా రక్షించుటకు ఫ్రాన్సు, జపాను కలిసి పనిచేయుటకు ఆచరణీయమైనపద్ధతుల నేర్పాటుచేసుకొనుటకు ఒడంబడికలు పరిశీలింపబడుచున్నవి. ఈ విధంగా, ఇండో-చైనా లంకెగా జపాను ఫ్రాన్సు దేశములకు మరింత సన్నిహితసంబంధము ఏర్పడుచున్నది తూర్పుఆసియా విశాలభాగముయొక్క సంపదను స్థిరపరచడానికి ఇది గొప్పసహాయంగా నుండును. ఫ్రెంచి ఇండో చైనా గురించి ఇప్పుడు ఫ్రాన్సుకు, జపానుకు ఉన్న ఒడంబడికలను అక్షరాలా జపాను అమలు జరుపుననిన్నీ, ఫ్రెంచి ఇండో-చైనా రాజ్యస్వత్వమును, సర్వాధికారమును జపాను గౌరవించుననిన్నీ వేరే చెప్పనక్కరలేదు. జపానుకు ఫ్రాన్సుకుగల స్నేహసంబంధాలను పెంపొందించడానికి జపాను ఇంకా ఎక్కువగా కృషిచేయును. తద్వారా ఉభయదేశముల సమష్టిసంపదను అభివృద్ధిపరచును."

టైమ్సు పత్రికలో వ్యాఖ్య

లండను నుండి తంతి వచ్చినది:—

టైమ్సు పత్రిక రాజ్యతంత్రవిశేషజ్ఞుడు జూలై 24 న ఇట్లు వ్రాసెను:—

జపాను కోర్కెలకు విషీవారు లొంగిపోయేటట్లున్నది. ఒప్పందముద్వారా నే జపానుకు నౌకా, విమానస్థావరములు చెందగలవని అంటున్నారు. కాని జపాను కోర్కెలచాటున స్పష్టంగా బలప్రయోగపు బెదిరింపు ఉన్నది. అఖరు నిమిషాన బలియగుచున్న దేశం లొంగిపోయిన దన్న మాత్రాన అది దురాక్రమణ కాకపోదనే సంగతి బ్రిటిషు అమెరికను ప్రభుత్వములు చిరకాలం కిందనే స్పష్టపరిచారు.

జూలై 20 నాటికే విషమస్థితి తెచ్చిపెట్టవలెనని జపానీయులు మొదట సంకల్పించిరి. కాని, మంత్రివర్గ నిర్మాణము ఆద్యంతములు పూర్తిచేయుటకు కోనాయి రాజకుమారునికి నాలుగు దినములు పట్టినవి. అందువల్ల సన్నాహములు ఆలస్యమైనవి.

మూడు కారణములు

ఇండోచైనాలోబ్రిటిషువారుగాని, చైనావారుగాని తీసుకొనబోవు చర్య జరగకుండజేయుటకే తాము "ఒడంబడిక" చేసుకొనుచున్నామని జపాను, విషీవారు (జర్మనీ దూరంలో ఉన్నది) కూడ సాపచెప్పినారు. ఇది అబద్ధము. బ్రిటను జరిగిన సంగతులను మాత్రమే గమనించును. మూడు ముఖ్యకారణములకుగాను జపాను ఇండో-చైనాలో స్థావరములు కోరుచున్నది (1) చైనా ప్రాణమార్గమైన బర్మారస్తాలోనికి ప్రవేశించుట (2) ఫిలిప్పయిన్సు, ఉత్తర ఫార్మోసా, సింగపూరుకు తనబలములను మరింతదగ్గరగా చేర్చుట; (3) ఇండో-చైనా పంటలు, లోహసంపదను అధీనం చేసుకొనుట.

బ్రాడ్లెట్ వ్యాఖ్య

లండనునుండి ఈ క్రిందితంతి వచ్చినది:—

న్యూస్ క్రానికల్ పత్రికలో బెర్నార్డ్ బ్రాడ్లెట్ జూలై 24 న ఇట్లు వ్రాసెను:—

ఇండో-చైనానుండి తమకు బియ్యము, ఇతర ఆహారపదార్థముల సరఫరా తప్పకుండా ఆగిపోగలదు గాబట్టి బహిరంగంగా యుద్ధం లేకుండ తప్పించుకోవాలని జపానీయులు ఇంకా ఆరుర్దాపడుతున్నారు. ఆప్రాంతమున బ్రిటిషువారు, అమెరికనులు పెద్దబలములను కేంద్రీకరించునట్లు చేయడానికి జపానీయులు తమకు సాధ్యమైనదంతా చేస్తారు. సింగపూరు పై దాడితీయడానికి ఇంకా సులభంగాబట్టి, వారు తమ సలుపబడిని పక్కనున్న తొయిలాండుపై వ్యాపింపజేయ యత్నిస్తారు.

ఇందుకు బ్రిటిషు ప్రతిక్రియ చురుకుగా ఆకస్మికంగా జరగనన్నా, ఈ వ్యవహారము జరుగగలదని బ్రిటిషువారు అమెరికనులు పూర్తిగా సిద్ధపడియేయున్నారు. ఆర్థికమైన ప్రతిక్రియకు జపానువలె బాధపడగల గొప్ప రాజ్యము మరేదీలేదు. యుద్ధమే జాతీయ విధానంగా వ్యవహరించు ప్రభుత్వములతో ఏమాత్రం వ్యాపారం పనికిరానన్నట్లయిన జపానీయులు మనలనుగాని, అమెరికావారిని గాని నిందింప వీలులేదు. పైగా, ఆర్థికమైన ఒత్తిడి యుద్ధచర్యలకు కారణమవుతుందని పూర్వానుభవం తెలుపుచున్నది. కాని, పూర్వం జరిపిన ఉపశాంతి ప్రయత్నాలు బాగా పనిచేసినట్లు లండను గాని వాషింగ్టను గాని అనుకొనుటలేదు.

డీగాల్ సేనాని బెరూటు ప్రవేశించుట

సిరియా యుద్ధం పరిసమాప్తి

ప్రజలు అత్యుత్సాహంతో స్వాగతమిచ్చుట

లండను, జూలై 27:—

శుక్రవారంనాడు బెరూటునుండి సిరియాలో మిత్రమండలి సేనలతోనున్న రాయబారు ప్రత్యేకవిలేఖరి పంపిన తంతి ఆలస్యంగా అందినది. అతడు ఇట్లు తెలిపెను:—

ఇవాళ ఉదయం డీగాల్ సేనాని బెరూటులో ప్రవేశించెను. దీనితో సిరియా యుద్ధవ్యవహారములు పరిసమాప్తి అయినవి.

డీగాల్ సేనాని కాట్రూ సేనానితోకలిసి కప్పనేయని మోటారు కారులో లెబనీసు మోటారుసైకిలు పోలీసులు ముందు వెనకల నడచుచుండగ, బెరూటులో ప్రవేశించెను. పట్టణము నందంతటా అమిత ఉత్సాహము నెలకొనెను. ఇండ్లకప్పులమీద స్వతంత్ర ఫ్రెంచిపతాక, లెబనీసు పతాక, బ్రిటిషు పతాక ఎగురుచుండినవి. మేడవసారాలలో ఇంటికప్పులమీద, వీధులకిరుపక్కల సిరియనులు, ఖాకీదుస్తులధరించిన బ్రిటిషువారు, ఆస్ట్రేలియనులు నిలబడియుండిరి.

ప్లేస్ డెస్ కానన్స ద్వారా ఊరేగింపు వెళ్లునప్పుడు ఉత్సాహముఉగ్రమైపోయినది ప్రజలు హర్షధ్వనులు చేయుచు, లీసు అప్లను చీల్చుకొని ఫ్రెంచి నాయకుని మోటారుకారు వెంట పరుగెత్తినారు. పైన బూరేయను (క్రాసు ఫ్రతంత్ర ఫ్రెంచినుర్తు) గల విమానములు ఎగురుచుండినవి.

డీగాల్ సేనానిని కలుసుకొనుటకు కాట్రూసేనాని యుద్ధం దెబ్బలు తిన్న డామూరుకువెళ్లెను.

ఊరేగింపుగా డీగాల్ సేనాని గ్రాండ్ సెరెయితకుచేరెను. అక్కడ సేనల గౌరవమును అందుకొనెను. లామార్సెయిలీ అను ఫ్రెంచి జాతీయ గీతమును, బూరెయను గీతమును బాండువారు వాయించిరి.

మధ్యాహ్నము సైనిక, సిరియను, మత బృందములకు చెందిన లెనీసు ప్రముఖులకు డీగాల్ సేనాని దర్శనమిచ్చి, వారితో మాట్లాడెను. రేపు స్వతంత్రఫ్రెంచి సేనలు, మిలిటరీనాయకుల సన్మానముతో అతని రాక పూర్తి అవుతుంది.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.